


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జనవరి 1 న జాబ్ క్యాలెండర్ అంటూ హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి... జాబ్ లెస్ క్యాలెండర్ ప్రకటించి నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ఉపయోగపడే సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి యువత భవిత ప్రశ్నార్థకంగా మార్చారు. గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా సరఫరా చేస్తూ యువతను సంసారానికి పనికిరాకుండా చేస్తున్నారు. – నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**కోడి కత్తి గాయానికి జగన్ హైదరాబాద్ వెళ్లలేదా సజ్జలా?**
- టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు

5

**మహేంద్రది ముమ్మాటికి ప్రభుత్వహత్యే: జవహర్, మాణిక్యరావు**

6

**కీలక మ్యాచ్‌లో తీరు మారని దక్షిణాఫ్రికా ఫైనల్స్‌లో భారత్‌తో ఆసీస్ ఢీ**

6

# జగన్‌రెడ్డి దగాకోరు సంక్షేమం


- సమాచార హక్కు చట్టం కింద ప్రభుత్వం ఇచ్చిన సమాచారంతో వెల్లడైన వంచన
- గిరిజనులకు మొదటి నాలుగేళ్లలో క్రమంగా తగ్గిన నెలవారి పింఛన్
- సగటున పెరిగిన పింఛన్ నెలకు రూ.93 మాత్రమే
- 30 లక్షల గిరిజనుల్లో పింఛన్ దారులు మూడున్నలక్షలు మాత్రమే
- విద్యాదీవెన లబ్ధిదారులు కేవలం 41 వేలే
- ఫీజు రీయంబర్స్ మెంట్ హామీ రూ.30 -70 వేలు అయితే గిరిజనులకు దక్కింది రూ.18 వేలే
- వసతి దీవెన హామీ రూ.10-20 వేలు అయితే దక్కింది మాత్రం రూ.9 వేలే
- గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేకంగా ఎట్టి పథకాలు లేవు

2



## స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్‌పై తీర్పు రిజర్వ్

**బలమైన వాదనలు వినిపించిన సిద్ధార్ద్ లూద్రా**



- 17ఏ తీర్పుకు బెయిల్‌కు ఎటువంటి సంబంధం లేదు
- చంద్రబాబును కస్టడీలో ఉంచడం వలన ఎటువంటి ప్రయోజనం లేదు

2

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం

**రూ.1650 కోట్లు బకాయిలు తక్షణమే విడుదల చేయాలి**

- కాలేజీలు పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థుల్ని ఇబ్బందులకి గురిచేస్తున్నారు
- విద్యాసంవత్సరం పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు
- కొత్తగా విద్యార్థి, తల్లి జాయింట్ అక్కౌంటు మెలికతో తీవ్ర ఇబ్బందులు
- ముఖ్యమంత్రికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లేఖ



3



## పెద్దపులిని పట్టుకోండి

- పశుసంపదను, ప్రజలను కాపాడండి
- అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్‌కు అచ్చెన్నాయుడు లేఖ

3

## టీడీపీ-జనసేన పొత్తు కొత్త శకానికి నాంది: బాలకృష్ణ



హిందూపురం,చైతన్యరథం: తెదేపా, జనసేన పొత్తు కొత్త శకానికి నాంది అని హిందూపురం ఎమ్మెల్యే, సినీనటుడు బాలకృష్ణ అన్నారు. గురువారం సత్య సాయి జిల్లా హిందూపురంలో జరిగిన తెదేపా-జనసేన సమన్వయ సమావేశం లో ఆయన మాట్లాడుతూ... "రాష్ట్రం మొత్తం ఇన్ని సీట్లు... అన్ని సీట్లు కాదు తెదేపా-జనసేన గెలవాలి. నేను, పవన్ కల్యాణ్ ముక్కుసూటిగా మాట్లాడుతాం.

- మిగతా 3లో..

## వైసీపీ నేతల అవినీతికి అడ్డాగా టీటీడీ

- అ'ధర్మారెడ్డి' నియామకం ముమ్మాటికీ చట్ట మరియు ధర్మవిరుద్ధం
- జగన్ రెడ్డికి తాడేపల్లిలో సజ్జల ఎంతో.. తిరుపతిలో ధర్మారెడ్డి అంత!
- వెంకటేశ్వరస్వామి సొమ్ముని తనకొడుక్కు ధారపోస్తున్న కరుణాకర్‌రెడ్డి
- తిరుపతిలో రోడ్లకు టీటీడీ సొమ్ము వినియోగించడం క్షమించరాని నేరం
- టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి



4

# స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్‌పై తీర్పు రిజర్వ్

అమరావతి, చైతన్యరథం: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై హై కోర్టులో వాదనలు ముగిశాయి. సీఐడీ తరపున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కౌంటర్ వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో బెయిల్‌పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది.

చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలని కోరుతూ సిద్ధార్థ లూథ్రా గురువారం హైకోర్టులో సమర్థవంతంగా తన వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ చేయబడినందని ఈ నేపథ్యంలో చంద్రబాబు రెగ్యులర్ బెయిల్‌ను నిరాకరించడం చట్ట సమ్మతం కాదని ఆయన పేర్కొన్నారు. ఏసిబి కోర్టు వారు సిఐడి రెండవ సారి అడిగిన పోలీస్ కస్టడీని తిరస్కరించినప్పటికి దానిపై సిఐడి ఇంతవరకు అప్పీల్ చేయకపోవడం ఆయనను కస్టడీలో ఉంచవల సిన అవసరంలేదని నిర్ధారిస్తుందని కోర్టుకు తెలియజేశారు. క్వాష్ పిటిషన్ వేసినప్పటికి దానికి సంబంధం లేకుండా బెయిల్ పొందడానికి చంద్రబాబుకు హక్కు ఉందని క్వాష్ మరియు బెయిల్ పిటిషన్ల మధ్య సంబంధంలేదని ఆయన పేర్కొన్నారు. డిజైన్ టెక్ సంస్థకు నిధులను విడుదల చేయడంలో చంద్రబాబు పాత్ర ఏ మాత్రం లేదని ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి విధాన నిర్ణయాలుమాత్రమే తీసుకుంటారని ఆవిషయంలో కూడా అదే జరిగిందని ఆయన కోర్టుకు నివేదించారు. ఒప్పందపత్రం మీద తేదీలు వేయడం మర్చిపోవడానికి ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబుకు సంబంధం ఉందదని, ఆ ఒప్పందంపై సంతకాలు చేసిన వారందరికీ కోర్టులు బెయిల్స్ మంజూరు చేశాయని ఆయన ఎత్తి చూపారు. ఫైళ్లలో ఉన్న విషయాలు 2015 సంవత్సరానికి సంబంధించినవి అని అవి సిఐడి స్వాధీనంలోనే ఉన్నాయని, వాటి ఆధారంగా 2023లో చంద్రబాబు బెయిల్ నిరాకరించడం సమర్థనీయం కాదన్నారు. కేసులో ఉన్న ఇతరులకు ముందస్తు లేదా రెగ్యులర్ బెయిల్స్ ఇప్పటికే ఇచ్చారని,చంద్రబాబునుఅన్యాయంగా ఇప్పటికే 50 రోజులు జైలులో ఉంచారని కోర్టుకు తెలిపారు.

**సిద్ధార్థ లూథ్రా కోర్టు ముందు ఉంచిన ముఖ్య అంశాలు**

సిఐడి వారు నిన్న వేసిన అడిషనల్ కౌంటర్‌లో సీమెన్స్ సంస్థ అంతర్గత నివేదికను పదేపదే ప్రస్తావించారని, అందులో ఉన్న సారాంశం మరియు వాట్సాప్ సందేశాలు అక్టోబర్ 2014–మార్చి 2015 కాలానికి సంబంధించినవి అని, అప్పటికి స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ప్రారంభం కూడాకాలేదని ఎత్తిచూపారు. సీమెన్స్ అంతర్గతనివేదికలో చంద్రబాబు పేరును కానీ, మరే విషయాన్ని కానీ ప్రస్తావించలేదని స్పష్టం చేశారు.

ఫోరెన్సిక్ ఆడిట్ పేరుతో శరత్ అసోసియేట్ సంస్థ నుండి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నివేదిక లోపభూయిష్టమైనదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రాజెక్టు తరపున వచ్చిన సాఫ్ట్‌వేర్ మరియు హార్డ్ వేర్ విలువలను మదింపు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన కాగితా లను మాత్రమే ఆధారంగా చేసుకుని ఈ నివేదిక తయారు చేశారన్నారు. 40శిక్షణా కేంద్రాలలోని సాఫ్ట్ వేర్ మరియు హార్డ్ వేర్ పరికరాల విలువను స్టాక్ రిపోర్టుల ద్వారా తెప్పించుకుని అప్పటి ఎండి డిజైన్ టెక్ సంస్థకు అభినందన పత్రం అందజేశారని పేర్కొన్నారు.

ఫోరెన్సిక్ ఆడిట్ కోసం టెండర్ పిలిచినప్పుడు స్టాక్ వెరిఫికేషన్ చేయాలని ఉందని,కానీ ఆ తరువాత దురుద్దేశ్యపూర్వకంగా దానిని తొలగించారని అందుకున్న ఆస్తుల విలువ లెక్కలోకి తీసుకోకుండా నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపించడం ఆధార రహితమని ఆయన వ్యాఖ్యానించారు.

కేంద్ర ఆర్థిక శాఖ మార్గదర్శకాల ప్రకారం గ్రాంట్ ఇన్ ఎయిడ్ అనేది నగదు రూపేణా లేదా వస్తు రూపేణా కూడా ఉండవచ్చని దానికి సంబంధించిన పత్రాలను కోర్టు ముందు ఉటంకించారు. ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించిన శరత్ అసోసియేట్స్ గానీ, విచారణ జరుపుతున్న సిఐడి సంస్థ కానీ సీమెన్స్ నుండి వచ్చిన సాఫ్ట్‌వేర్ విలువను ఇప్పటికీ నిర్ధారించలేదని, వారికి కావలసిన విధంగా దురుద్దేశ్యాలు ఆపాదిస్తున్నారని ఆయన కోర్టు ముందుంచారు.

ఫోరెన్సిక్ ఆడిట్ తయారుచేసిన సంస్థ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఇచ్చిన పత్రాలను మాత్రం ఆధారంగా చేసుకుని వారి కోరికలకు అనుగుణంగా ఆరోపణలతో కూడిన నివేదికను అందించిందన్నారు. నివేదికలో పొందుపరిచిన సమాచారానికి కానీ, వాటిపై చేసిన వ్యాఖ్యలకు కానీ,తాము బాధ్యులం కామని వాటి యొక్క వాస్తవికతను తాము నిర్ధారించలేమని కూడా ఆసంస్థ వారు స్పష్టంగా పేర్కొన్నారు.రెండు సంవత్సరాల క్రితం ఎఫ్ ఐఆర్ నమోదు చేసిన సిఐడి సంస్థ కూడా ఇప్పటికీ స్టాక్ వెరిఫికేషన్ చేయకుండా ఉండటం వారి ఉద్దేశ్యాలను తెలయజేస్తుందన్నారు.

ఫోరెన్సిక్ ఆడిట్‌లోనే డిజైన్ టెక్ ద్వారా సీమెన్స్ సంస్థకు రూ.92 కోట్లు చెల్లించారని పేర్కొనగా సిఐడి వారుమాత్రం సీమెన్స్ సంస్థ ఈప్రాజెక్టుతో తమకు సంబంధం లేదని చెప్పిందని పేర్కొడం విడ్డూరమన్నారు. నిధులు తీసుకున్న సీమెన్స్‌సంస్థ జవాబుదారీ వహించాలని నొక్కి వక్కాణించారు. ఫోరెన్సిక్ ఆడిట్‌నివేదికను లోపభూయిష్టంగా తయారు చేశారని, శరత్ అసోసియేట్స్ సంస్థపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, అది రాజకీయ ప్రేరేపితమైనది, ఇనిస్టిట్యూట్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్‌ఇండియా(ఐసిఏఐ) వారికి డిజైన్‌టెక్ ఎండి శ్రీ వికాస్ కన్వెల్కర్ ఫిర్యాదుచేయడానికి చంద్రబాబుకు సంబంధం లేదని బాధితులు తమ చట్టబద్ద హక్కులను ఉపయోగించుకోవడాన్ని తప్పు పట్టకూడదని ఆయన చెప్పారు.తాము చేసిన అసత్య ఆరోపణలను మౌనంతో అందరూ అంగీకరించాలని సిఐడి భావించడం హాస్యాస్పదం అన్నారు.

సిఐడి సంస్థవారు స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టుకు సీమెన్స్ సంస్థకు సంబంధమేలేదని పదే పదే చెబుతున్నారని కానీ ఆసంస్థ ప్రస్తుత ఎండి మాథ్యూస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌వారికి ఇచ్చిన వాంగ్మూలంలో తమసంస్థ 90శాతం ప్రాజెక్టు వ్యయాన్ని డిస్కౌంట్లు రూపేణ ఇవ్వడం ఆనవాయితీ అని చెప్పారని, స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ధృవీకరించారని ఆయనకోర్టుకు విన్నవించారు.ఈవాంగ్మూలం వల్ల సిఐడి చేస్తున్న వాదనలో పసలేదని తేలిపోయిందని పత్రికా విలేకరుల సమావేశంపెట్టి సర్వీస్ నిబంధనలకు వ్యతిరేకంగా కొందరు చేస్తున్న దుష్ప్రచారం విలువ లేనిదిఅని తేలిపోయిందని ఆయన కోర్టు ముందుంచారు.

ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక గురించి సిఐడి వారు తమ కౌంటర్‌లో అనేకసార్లు ప్రస్తావిస్తున్నారని,ఆనివేదికవారి ఆధీనంలోనే ఉందని, దానిఆధారంగా చంద్రబాబుకు బెయిల్‌నిరాకరించడం చట్టబద్ధంకాదని ఆయన వాదించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థమరియు ప్రభుత్వం వారు నిర్దేశించిన విధంగా ఆరోపణలుచేస్తూ ఈ నివేదకను తయారుచేశారన్నారు. ఫోరెన్సిక్ ఆడిట్‌లోనే సీమెన్స్ మరియు డిజైన్‌టెక్ సంస్థలవారు తమకు ఏరకమైన సమాచారం అందజేయలేదని అందువల్ల వారి తరపు నుండి గ్రాంట్ రాలేదని తాము భావిస్తున్నామని వారి నుండి సమాచారం వస్తే తమ అభిప్రాయాన్ని మార్చుకుంటామని పేర్కొన్న విషయాన్ని ఆయన కోర్టుకు తెలియచేశారు. ఫోరెన్సిక్ ఆడిట్‌చేసి సంస్థ ఏరకమైన పరిశీలన జరపకుండా ప్రభుత్వానికి కావలసిన నివేదికను అందజేసిందన్నారు.

ప్రాజెక్టు క్రింద సరఫరా చేసిన ఆస్తుల విలువను నిర్ధారించకుండా,లెక్కలోకి తీసుకోకుండా నిధులు పక్కదారి పట్టాయని ఫోరెన్సిక్ నివేదిక సూత్రీకరించడం ఆధారాలు లేని ఆరోపణ అన్నారు. తెలుగుదేశం పార్టీకి నగదురూపంలో వచ్చిన విరాళాల గురించి సిఐడి ప్రస్తావించిందని, చట్ట ప్రకారం ఇవ్వవలసిన సమాచారాన్ని ఇప్పటికేపార్టీ అందజేసిందని, తెలుగుదేశం పార్టీకి చెందిన ఆర్థిక వ్యవహారాల వివరాలను ప్రత్యర్థి పార్టీ అయిన వైసీపీ చేతిలో ఉంచడానికి సిఐడి చేస్తున్న ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు. నగదు విరాళాలపై విచారణ పేరుతో విచారణను సాగదీస్తున్నారని,అంతంలేని విచారణను కొనసాగించడమేవారి ఉద్దేశ్యమనిఆయన సిఐడిని తప్పుపట్టారు. భారత ఎన్నికలసంఘం మరియు ఆదాయపు పన్నుల శాఖల వారికి అన్ని వివరాలు ఇప్పటికే అందజేసిందన్నారు.

కిలారు రాజేష్ ఇప్పటికే సిఐడి ముందు వాంగ్మూలం ఇచ్చారని, అలాగే మిగిలిన వ్యక్తులు కూడా విచారణకు సహకరిస్తున్నారని తెలిపారు. మనోజ్ పార్థసాని మరియు పెండ్యాల శ్రీనివాస్‌ల గురించి ప్రస్తావిస్తూ చంద్రబాబును 08.09.2023న అరెస్ట్ చేయగా వారికి 3రోజుల ముందు అనగా 05.09.2023న నోటీసులు ఇచ్చారని, ఈ సంఘటనలతో చంద్రబాబుకు సంబంధం లేదని స్పష్టం చేశారు.

మధ్యంతర బెయిల్ షరతులను చంద్రబాబు ఉల్లంఘించలేదని హైదరాబాద్‌లో జరిగినది రాజకీయ ర్యాలీ అని చెప్పడం వాస్తవ విరుద్ధమని, దీనిపై తెలంగాణ పోలీసులు రిజిస్టర్ చేసిన కేసు ఎఫ్ఐఆర్ దీనిని స్పష్టం చేస్తుందని ఆయన కోర్టు ముందుంచారు. అదే విధంగా వైసీపీపార్టీ ప్రతిరోజు ఈకేసులపై మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీని అప్రదిష్టపాలు చేస్తున్నదని,దానికి సమాధానంగా తెదేపా ప్రతినిధులు మాట్లాడటం ప్రజాస్వామ్య హక్కు అనిదానిని సాక్ష్యులను బెదిరించడంఅని చిత్రీకరించడం సమ్మతంకాదని పేర్కొన్నారు. సిఐడి సంస్థ వారు, అధికారపార్టీ తెలుగుదేశంపార్టీపై చేస్తున్న ఆరోపణలు ఆపార్టీని అప్రదిష్టపాలు చేయడం కోసమేనని ఆయన నిర్ధారించారు.

ఈ వాస్తవాల నేపథ్యంలో చంద్ర బాబుకు బెయిల్ మంజూరు చేయాలని, ఆయనను కస్టడీలో కొనసాగించడం వల్ల ఏ ప్రయోజనం నెరవేరదని ఆయన కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై ఉండి కాటరాక్ట్ చికిత్సను పొంది విశ్రాంతి తీసుకుంటున్నారని ఆయనకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వవలసిందిగా కోర్టును అభ్యర్థించారు. సిఐడి గొప్పగా చెప్పిన భాస్కర్‌ప్రసాద్ బెయిల్ తిరస్కరణ కేసులో కూడా సుప్రీం కోర్టు ముందస్తు బెయిల్‌ను మంజూరు చేసిందని సిద్ధార్థ లూథ్రా కోర్టుకు నివేదించారు.

# జగన్‌రెడ్డి దగాకోరు సంక్షేమం

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమం అంతా డొల్లతనంతోనే కూడిందని ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశంపార్టీ మొదటి నుంచి ఆరోపిస్తూ వచ్చింది. ఈ ఆరోపణ పూర్తిగా వాస్తవమేనని జగన్ రెడ్డి ప్రభుత్వమే ఇటీవల అధికారికంగా ఇచ్చిన సమాచారంతో స్పష్టమైంది. రాష్ట్ర జనాభాలో ఆరు శాతంగా ఉన్న గిరిజనులు భౌగోళిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులు కారణంగా పలు సమస్యల వలయంలో నివసిస్తుంటారు. వీటిని దృష్టిలో పెట్టుకుని గిరిజనుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలు ఏమైన జగన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందో తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ నాలెడ్జ్ సెంటర్ గిరిజనుల శ్రేయస్సు కోసం అమలౌతున్న పథకాలగురించి సమాచార హక్కు చట్టం కింద సమగ్ర సమాచారం కోరింది. దీనికి ప్రభుత్వం స్పందిస్తూ ఇటీవల ఇచ్చిన సమాధానం నివ్వరపరిచే విధంగా ఉంది. గిరిజనుల బాగుకోసం ప్రత్యేకంగా ఎటువంటి పథకాలు అమలులో లేవని... నలుగురితో పాటే నారాయణ అని స్పష్టంచేస్తూ గిరిజన సంక్షేమ విభాగం తరపున ట్రైకార్ (ట్రైబల్ కార్పొరేషన్) 14 గిరిజన సంక్షేమ పథకాలగురించి సమాచారం ఇచ్చింది.ఈ సమాచారం జగన్‌రెడ్డి హయాంలో అమలౌతున్న గిరిజన సంక్షేమంలోని డొల్లతనాన్ని పూర్తిగా ఎత్తిచూపింది.

**పింఛన్లలో మోసం**

జగన్ రెడ్డి గొప్పగా చెప్పుకునే నవరత్నాల్లో పింఛన్ల పథకం ప్రధానమైంది. పింఛన్లను రూ.2,000 నుంచి రూ.3,000లకు పెంచుతామని హామీ ఇచ్చి మడమ తిప్పిన జగన్‌రెడ్డి...లబ్ధిదారులను వంచనకు గురిచేసిన వైనం ఈ పథకాన్ని గిరిజనులకు అమలు చేసిన విధానంలో స్పష్టమైంది. 30లక్షలకు పైగా ఉన్న గిరిజనులలో సామాజిక పింఛన్లు పొందేవారు కేవలం మూడు లక్షల 60వేల మందే.రాష్ట్ర ఐదుకోట్ల జనాభాలో పింఛన్‌దారులు 13 శాతం ఉండగా... గిరిజనుల్లో ఈ లబ్ధి పొందుతున్నవారు 12శాతానికిలోపే ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన పింఛన్ దారులకు మొదటి నాలుగేళ్లలో (2019–2023) అందించిన సాయం వివరాలు విస్మయం కలిగించే విధంగా ఉన్నాయి.

2019–20లో గిరిజన పింఛన్ దారులకు జగన్ ప్రభుత్వం నెలకు రూ.2,201చెల్లించగా తదుపరి మూడేళ్లలో అందించిన నెలవారి పింఛన్ దీనికంటే తక్కువగా ఉండటం విడ్డూరంగా ఉండి సంక్షేమ విషయంలో జగన్‌రెడ్డి నిత్య అసత్యాలకు అద్దంపట్టింది. 2020 – 2021లో నెలవారి పింఛన్ రూ.1,926కు పడిపోగా తదుపరి రెండు సంవత్సరాల్లో రూ.2,163 మరియు రూ.2,088గా ప్రభుత్వం వెల్లడించింది. అధికారంలోకి వచ్చాక నెలవారి పింఛన్‌ను రూ.3,000కు పెంచుతామని జగన్‌రెడ్డి హామీ ఇవ్వగా... గిరిజనులకు అందిన పింఛన్ మొదటి నాలుగేళ్లలో క్రమంగా తగ్గి పోవడం జగన్‌రెడ్డి వంచనకు సాక్షిభూతంగా నిలిచింది. మొదటి నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సమాచారం మేరకు సగటున పెరిగిన పింఛను నెలకు కేవలం రూ.93 మాత్రమే. దీన్ని బట్టి పింఛన్ల విషయంలోనే గిరిజనులు ఎంత భారీస్థాయిలో నష్టపోయారో తెలుస్తోంది.

**విద్యాదీవెన**

రాష్ట్ర జనభాలో విద్యాదీవెన లబ్ధిదారులు రెండు శాతం ఉండగా గిరిజనుల్లో మాత్రం భాగా తక్కువగా ఉండటం గమనార్హం.పీజి విద్యార్థులకు కూడాగత చంద్రబాబు ప్రభుత్వం ఫీజుచెల్లింపు సాయం అందించగా జగన్‌రెడ్డి దాన్ని రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం అమలౌతున్న ఫీజు రియంబర్స్ మెంట్ పథకం అమలులో విద్యార్థులు బాగా నష్టపోతున్నారు. ఈ విషయం గిరిజనుల విద్యార్థులకు మొదటి నాలుగు సంవత్సరాల్లో అందించిన సాయం గురించి వెల్లడించిన సమాచారం ద్వారా స్పష్ట మైంది.

30 లక్షల గిరిజనుల్లో విద్యాదీవెన లబ్ధిదారులు 41 వేల మంది మాత్రమే. పలు కారణాలుగా లబ్ధిదారుల సంఖ్యను తగ్గించడానికి జగన్ ప్రభుత్వం చేసిన కుట్రలు గిరిజనులను బాగా దెబ్బతీసినట్లు వెల్లడౌ తుంది. ఈ పథకం కింద వార్షిక ఫీజును కనీసంగా రూ.30 వేల నుంచి గరిష్టంగా రూ.70 వేల వరకు చెల్లిస్తామని జగన్ హామీ ఇచ్చారు. అయితే... మొదటి నాలుగేళ్లలో గిరిజనుల విద్యార్థులకు అందిన లబ్ధి జగన్ ఇచ్చిన కనీస హామీ కంటే తక్కువగా రూ.18 వేలు మాత్రమే ఉండటం జగన్‌రెడ్డి మోసపూరిత సంక్షేమానికి మరో సాక్ష్యాత్కారం.ఈ స్వల్పసాయాన్ని కూడారాష్ట్ర ప్రభుత్వం 2020–2021లో విద్యార్థులకు ఇవ్వకుండా ఎగనామం పెట్టడం జగన్‌రెడ్డి డొల్లసంక్షేమాన్ని వెల్లడించింది.

**వసతి దీవెన**

చదివే చదువును బట్టి విద్యార్థులకు వసతి, భోజన సౌకర్యాలు కల్పించడానికి సంవత్సరానికి కనీసంగా రూ.10 వేల నుంచి గరిష్టంగా రూ. 20 వేల వరకు చెల్లిస్తామని జగన్ రెడ్డి ప్రగల్భాలు పలికారు. అయితే... సమాచారం హక్కు చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం అందించిన సమాచారం మేరకు గిరిజన విద్యార్థులు పొందిన సాయం జగన్ కనీస హామీ కంటే తక్కువగా రూ. 9,982 మాత్రమే. ఇదే కాకుండా... వసతి దీవెన సాయాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం 2020–2021లో ఎగ్గొట్టడం గమనార్హం.

**చిత్తశుద్ధి లేని సంక్షేమం... ఇత వివరాలు**

1. కొండ ప్రాంతాలు, రహదారి వసతులు లేని ప్రాంతాల్లో పలు కష్టాలు పడుతూ... అవసరమైనప్పుడు వైద్య చికిత్సకు కూడా నోచుకోక నానా ఇబ్బందులు పడుతున్న గిరిజన ప్రాంతాల్లో సంచార వైద్యశాల సేవల కల్పనకు మొదటి, నాలుగు సంవత్సరాల్లో జగన్ రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. మధ్యలోని రెండు సంవత్సరాల్లో చేసిన మొత్తం ఖర్చు రూ.2 కోట్ల 74 లక్షలు మాత్రమే. ఇదంతోనూ లబ్ధిదారులుగా సంవత్సరానికి 701 చొప్పున రెండేళ్లలో చూపడం చిత్తశుద్ధి లేని జగన్ సంక్షేమానికి అద్దంపడుతుంది.
2. నైపుణ్యాభివృద్ధి పథకంలో మొదటి రెండు సంవత్సరాల్లో 1,432 లబ్ధిదారులపై రూ.6 కోట్ల 27 లక్షలు ఖర్చు చూపిన జగన్ ప్రభుత్వం తదుపరి రెండు సంవత్సరాల్లో చేసిన ఖర్చు శూన్యం.
3. విద్యోన్నతి పథకం కింద 30 లక్షల గిరిజనుల్లో కేవలం 336 లబ్ధిదారులపై చేసిన ఖర్చు రూ.3 కోట్ల 5 లక్షలు మాత్రమే.
4. మరో విచిత్రమేమంటే గిరిజనుల శ్రేయస్సు కోసం మొదటి నాలుగు సంవత్సరాల్లో ఏడు నవరత్నాలతో పాటు మరో ఏడు ఇతర పథకాల కోసం చేసిన బడ్జెట్ ప్రతిపాదనలు రూ.6,519 కోట్లు కాగా... చేసిన ఖర్చు కూడా అంతే మాత్రంగా చూపెట్టడం విడ్డూరంగా ఉంది. బడ్జెట్ అంచనాలకు వాస్తవ ఖర్చు మొత్తాలకు ఎప్పుడూ ఎక్కువ తక్కువలు ఉంటాయి. అలా కాకుండా రెండు ఒకే విధంగా చూపటం గిరిజన సంక్షేమం గురించి జగన్ రెడ్డి ప్రభుత్వ సమాచార విశ్వసనీయతను ప్రశ్నించే విధంగా ఉంది.

గిరిజన సంక్షేమ విషయంలో వెల్లడైన జగన్ రెడ్డి డొల్లతనం ఆయన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల మొత్తం విశ్వసనీయతను ప్రశ్నించే విధంగా ఉంది.

# జగన్‌రెడ్డికి ప్రయివేట్ సైన్యంలా కొందరు పోలీసులు

### గోరంట్ల పీఏ చంద్రశేఖర్‌పై దాడిని ఖండించిన లోకేష్

అమరావతి, చైతన్యరథం: రాష్ట్రంలో కొందరు పోలీసులు జగన్మోహన్ రెడ్డి ప్రైవేటుసైన్యంలా మారిపోయి ప్రతిపక్షాలు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం ఆందోళనకు గురిచేస్తోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. రాజమండ్రి రామాలయం సెంటర్‌లో రోడ్డుపై కూర్చుని ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలియజేస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పిఎ చంద్రశేఖర్‌పై ట్రాఫిక్ కానిస్టేబుల్ కరుణకుమార్ విచక్షణారహితంగా దాడిచేసి తల పగులగొట్టడం దారుణమన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే అధికారపార్టీ తొత్తులుగా మారి చట్టవిరుద్ధంగా ఇలా దాడులకు పాల్పడితే ప్రజలకు దిక్కెవరని ప్రశ్నించారు. తమకు అన్యాయం జరిగినపుడు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశ పౌరులకు కల్పించారన్నారు. అరాచకశక్తుల మాయలోపడి చట్టాన్ని ఉల్లంఘించే పోలీసులు రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. చంద్రశేఖర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని, ఆయనకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని లోకేష్ భరోసా నిచ్చారు.

# ఓటర్ల జాబితాలో అవకతవకలపై సిఎం జగన్ స్పందించాలి:

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



అమరావతి, చైతన్యరథం: ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా అవకతవకలపై సీఎం జగన్ మాట్లాడాలని సీపీఐ రాష్ట్ర కార్య దర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. వైకాపాకు అనుకూలంగా లేని ఓట్లు తొలగించినట్లు ఆరోపణలు వస్తున్నాయని చెప్పారు. ఒకే డోర్ నంబర్‌పై వందల బోగస్ ఓట్లు ఉన్నట్లు తెలుస్తోం దని ఆరోపించారు. మాజీ ఎస్ఈసీ నిమ్మగడ్డ ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్‌చేశారు. బోగస్ ఓట్లు తొలగించి అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని కోరారు.

# సీఎం జగన్ అప్పులు చేస్తున్నా... అబివృద్ధి జరగడం లేదు: పురంధేశ్వరి



గుంటూరు: కేంద్రం పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సాయం చేస్తోందని.. సీఎం జగన్ అప్పులు చేస్తున్నా రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరగడంలేదని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ సందర్భంగా గురువారం ఆమె గుంటూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్జీ రంగా వర్సిటీ లో పనులకు కేంద్రం నిధులు ఇచ్చిందని వర్సిటీ భవనాలకు, పరిశోధనలకు కేంద్రం నిధులు ఇచ్చిందని, అయినా ఎన్జీ రంగా వర్సిటీలో ఆశించిన స్థాయిలో పనులు జరగటం లేదని అన్నారు. ఎయిమ్స్‌కు కనీసం నీటి వసతి కూడా కల్పించలేదని, యడ్లపాడు స్పైస్ పార్కు అభివృద్ధి ఆగిపోయిందని పురందేశ్వరి విమర్శించారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం

అమరావతి, చైతన్యరథం: విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.1650 కోట్లు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి బహి రంగ లేఖ రాశారు. విద్యాసంవత్సరం మొదలై నెల లు గడుస్తున్నా విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లిం చక పోవడంతోవారి భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని, డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలు రూ.1650 కోట్లు పెండింగ్‌లో ఉంచడంతో కాలేజీల యాజమాన్యా లు విద్యార్థులని పరీక్షలు రాయనీయడంలేదని ఆం దోళన వ్యక్తం చేశారు. చదువు పూర్తయిన విద్యార్థు లకు మార్కులలిస్టులు,ఇతర సర్టిఫికెట్లు జారీని నిలి పేశాయని, పైచదువులు, ఉద్యోగ పరీక్షలు, ఇంట ర్వ్యూలకి హాజరయ్యే విద్యార్థులు సర్టిఫికెట్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డిగ్రీ మధ్యలో ఉన్న విద్యార్థులు పరీక్షలకి దూరం అవు తున్నారని, లక్షలాది మంది విద్యార్థుల ఆందోళన లు దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఫీజులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2020-21 బకాయి రూ.600 కోట్లను చెల్లించేది లేదని జగన్‌రెడ్డి సర్కార్ తేల్చేసిందని, 2022-23లో నాలుగో టెర్మ్ ఫీజులు రూ.600కోట్లు చెల్లించాల్సి ఉందని, నాలు గేళ్లుగా పీజీ కోర్సుల ఫీజు బకాయిలు రూ.450 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. టిడిపి ప్రభుత్వ హయాంలో పీజీ కోర్సులకి ఫీజులు చెల్లిం చగా, జగన్‌రెడ్డి చ్చాక నిలిపేశారని చెప్పారు.

విద్యాదీవెన, వసతిదీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న జగన్‌రెడ్డి ఈనాలుగున్నరేళ్లలో ఒక్క ఏడాదీ కూడా సకాలంలో విద్యార్థుల ఫీజురీయిం బర్స్ మెంట్ చేయలేదన్నారు. ఫీజులు చెల్లించాలం టూ కాలేజీల నుంచి తీవ్రమైన ఒత్తిడితో విద్యార్థు లు, వారి తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారని, ఫీజులు కట్టలేదని కొన్ని కాలేజీలు పరీక్షలు నిర్వ హించకుండా విద్యార్థులను ఇబ్బందులకి గురిచేస్తు న్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.

కేంద్రం ఎస్సీ, ఎస్టీల విద్యార్థులకి ఇస్తున్న 60శాతం ఫీజు ఏ లెక్క లోనా చూపకుండా మీరే విద్యాదీవెన ఇస్తున్నట్టు చేస్తున్న ప్రచారం ప్రజల్ని మోసగించడమే అన్నారు. కొత్తగా విద్యాదీవెన డబ్బులను విద్యార్థి, వాళ్ల తల్లి జాయింట్ అక్కౌం టులో వేస్తామంటూ మెలిక పెట్టడం విద్యార్థుల్ని మరింత ఇబ్బందులు గురి చేసే ప్రహసనంగా మారిందన్నారు. విద్యాదీవెన, వసతి దీవెన అంటూ పేర్లుపెట్టి, విపరీతంగా ప్రచారం చేసుకోవడం తప్పించి.. జరిగిన మేలు శూన్యమన్నారు. మొండి వైఖరి, ప్రచారార్భాటాలు మాని అర్జంటుగా ఫీజు రీయింబర్స్మెంట్ పాత బకాయిలు, ప్రస్తుత విద్యా సంవత్సరం ఫీజులు చెల్లించాలని కోరాలని నారా లోకేష్ డిమాండ్ చేశారు.

# టీడీపీ-జనసేన పొత్తు కొత్త శకానికి నాంది: బాలకృష్ణ



(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం అవలంబిస్తోన్న ప్రజా వ్యతిరేక విధా నాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆంధ్రప్రదేశ్‌లో అభి వృద్ధి శూన్యం. రాష్ట్రంలో పరిపాలన మొత్తం నేర స్థులు, హంతకుల చేతుల్లో ఉంది. పరిపాలన ఇష్టా రాజ్యంగా సాగుతోంది. ప్రజాస్వామ్య పరిరక్షణకు అందరూ కలిసిపోరాడాలి.రాష్ట్రంలో ఒక్క హిందూ పురంలో తప్పఎక్కడా అభివృద్ధి జరగడంలేదు. ప్రతిపక్షంలో ఉండే అభివృద్ధి పనులు చేస్తున్నాం. పరిపాలన చేతకాక 3రాజధానులు అంటూ కాల యాపన చేస్తున్నారు"అని బాలకృష్ణ విమర్శించారు.


**హిందూపూరం ప్రభుత్వ ఆసుపత్రి సందర్శరన**

టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ గురువారం హిందూ పూర్ ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రి లో సౌకర్యాలు ఎలా ఉన్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో సరైన సౌకర్యాలు లేవ ని రోగులు బాలకృష్ణకు ఫిర్యాదు చేశారు. దీంతో బాలకృష్ణ ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను నిలదీశా రు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ హిందూపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో అనేక సమస్యలు ఉన్నాయని, వైద్య పరికరాలు లేవని, ఉన్న వాటిని వాడుకోలేదని విమర్శించారు. గతం లో తాను ఇచ్చిన వెంటిలేటర్లు నిరు పయోగంగా ఉన్నాయని, టీడీపీ హయాంలో ఆస్పత్రి శుభ్రంగా ఉండేదని,ఇప్పుడు అలా లేదని బాలకృష్ణ అన్నారు. కనీసం సీలింగ్ కూడా సరిగాలేదని,ఇవాళ ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేస్తామని ప్రైవేటు ఆస్పత్రి యాజ మాన్యాలు అంటున్నాయన్నారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ కింద ఇచ్చిన నిధులను కూడా వేరే స్కీమ్‌లకు డైవర్ట్ చేశారన్నారు. 460 కోట్ల రూపాయలను ఏపీ ప్రభుత్వం వేరే స్కీమ్‌లకు తర లించిందని, దానికి రాష్ట్ర ప్రభుత్వం ఫైన్ కూడా కట్టిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సౌకర్యాల కల్ప నకు శాశ్వత పరిష్కారం ఇంకో 4 నెలల్లో వస్తుం దని ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు.



# పెద్దపులిని పట్టుకోండి

టెక్కలి, చైతన్యరథం: శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం, ఇచ్ఛాపు రం నియోజకవర్గాల్లో తిరుగతూ ప్రజ లను భయభ్రంతులకు గురిచేస్తూ పశు సంపదకు నష్టం కలుగుజేస్తున్న పెద్ద పులిని వెంటనే పట్టుకోవాలని కోరుతూ అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్‌కు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి నియోజకవర్గ శాసనసభ్యుడు కె.అచ్చెన్నాయుడు గురువారం లేఖ రాశారు. టెక్కలి నియోజక వర్గంలోని టెక్కలి మరియు నందిగాం మండలాల్లో, ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పెద్దపులి తరుచుగా సంచరిస్తూ ప్రజలను భయభాంత్రులకు గురిచేస్తుందని, తక్షణం పెద్దపులిని పట్టుకొని ప్రజల ప్రాణాలకు, పశు సంపదకు రక్షణ కల్పించాలని కోరారు. అటవీశాఖ అధి కారులు, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రస్తుతానికి ప్రాణనష్టం లేకుండా చూస్తున్నారని అన్నారు. కానీ వ్యవసాయ పనులు జరు గుతున్న ప్రస్తుత తరుణంలో పెద్ద పులి సంచారంతో ప్రజలు భయపడుతున్నారని, వెంటనే నిపుణులను పిలిపించి జాగ్రత్తగా పెద్ద పులిని పట్టుకోవాలని అచ్చెన్నాయుడు కోరారు.







చైతన్యరథం

# కోట్లు కొల్లగొడుతున్న ఎమ్మెల్యే కాపు

## ప్రశ్నిస్తున్నందుకు తిరిగి నాపై తప్పుడు ఆరోపణలు • టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు

అనంతపురం, చైతన్యరథం: రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తప్పుడు మార్గాల్లో కోట్లు కొల్ల గొడుతూ,తిరిగి తనపై అభాండాలు వేస్తున్నాడని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివా సులు ధ్వజమెత్తారు.గురువారం మధ్యాహ్నం ఆయన రాయదుర్గం తన నివాసంలో వీడియో ప్రకటన విడు దల చేశారు. నాలుగేళ్లలో ఎమ్మెల్యే "కాపు" సహజ వన రులను కొల్లగొట్టి, యధేచ్చగా అక్రమ ఇసుకను కర్ణాట కకు తరలించడంతో పాటు కర్ణాటక నుండి నకిలీ మద్యాన్ని రాయదుర్గంలో ఏరులై పారిస్తున్నాడన్నారు. నేమకల్లులో 'కాపు' తన కుటుంబసభ్యులపై అక్రమంగా లైసెన్సులు తీస్కొని, పెద్ద ఎత్తున క్వారీలు నడుపుతున్నా డన్నారు. రాయదుర్గం చుట్టూ ప్రక్కల ఎవరు లే - అవుట్ వేసుకొన్నా "కాపు" కుటుంబానికి కప్పం కట్టా ల్సిందేనన్నారు. కప్పం కట్టని రియల్ ఎస్టేట్ వ్యాపా రస్తుల నుండిప్లాట్లు రాయించుకుంటు న్నారని ఆరోపిం చారు. ప్రశాంతమైన రాయదుర్గంలో విచ్చలవిడిగా దందాలు, అక్రమాలు చేస్తున్న కాపు చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడన్నారు. బుధవారం ఆర్.ఆండ్.బి అతిధి గృహంలో "కాపు"విసిరిన సవాల్‌ను తాను స్వీకరించి, అక్రమ లే-అవుట్లపై సమగ్ర విచారణ చేయించాలని జిల్లా కలెక్టరుకు గురువారం మెయిల్ ద్వారా లేఖ పంపానన్నారు. లేఖ ప్రతిని ఎమ్మెల్యే"కాపు"నకు కూడా రిజిస్టర్ పోస్టు ద్వారా పంపుతున్నానని చెప్పారు. అధి కారంలో ఉండి లే-అవుట్లలో జరుగుతున్న అక్రమాల గురించి నువ్వెందుకు కలెక్టరుకు ఫిర్యాదు చేయడం లేదని ఎమ్మెల్యే 'కాపు'ను కాలవ సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యే,విప్ హెూదాలో అతను ఫిర్యాదు చేస్తే అధికా ర యంత్రాంగం ఇంకా వేగంగా కదులుతుందన్నారు. నిత్యం దొంగ 'సాక్షి'లో తనపై తప్పుడు కథనాలు రాయిస్తూ "కాపు" పైశాచిక ఆనందం పొందుతున్నా డని కాలవ ఎద్దేవా చేశారు.

దశాబ్ద కాలంగా నేమకల్లు క్వారీలోనూ, కంకర మిషన్ల ద్వారా కోట్లాది రూపాయలు దోచుకున్నది ఎవరో ప్రజలకు తెలుసు అన్నారు. తాను



మంత్రిగా ఉన్న సమయంలోనే అక్రమ క్వారీలు, క్రషర్లు మూత పడ్డాయని గుర్తుచేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదే శాలను లెక్క చేయకుండా ఇష్టాను సారంగా బ్లాస్టిం గులు జరిపింది నువ్వు కాదా అని కాపును ప్రశ్నించారు. నేమకల్లు క్వారీలో అక్రమాల గురించి ఎంక్వైరీ చేయడానికి వచ్చిన మైనింగ్ అధికారులను వాళ్ల విధులను నిర్వర్తించకుండా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఫోన్ చేయించి ఆపించుకున్న కాపు నీతులు చెప్పడమే మిటని నిలదీశారు. ప్రతిపక్ష నాయకుడి గా అధికారపార్టీ ఎమ్మెల్యే చేస్తున్న అవినీతి, అక్రమాలను ప్రశ్నించాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. తాను సహేతుకంగా, సాక్షాధారాలతోనే ఆరోపణలు చేస్తానని తెలిపారు. కేవలం ఒక్క క్వారీలోనే ఎమ్మెల్యే "కాపు" అక్రమంగా నెలకు రూ.1.50 కోట్లు సంపాదిస్తున్నాడన్నారు. తప్పుడు పనులు, దందాలు "కాపు" చేస్తూ, తెలుగుదేశం నాయకులపై అభాండాలు వేస్తే చూస్తూ ఊరుకోనని కాలవ హెచ్చరించారు. అధికారంలో ఉన్న వారికి ప్రతిపక్షాలపై అభాండాలు వేసే అర్హత లేదన్నారు. రాజకీయ మరగుజ్జు "కాపు"నకు చంద్ర బాబు, పవన్ కళ్యాణ్‌లపై విమర్శలు చేసే హక్కు లేదన్నారు. చెత్త ఆరోపణలు,అర్థం లేని మాటలు,పిచ్చి చేష్టలతో విప్ పదవిని "కాపు" దిగజారుస్తున్నడని కాలవ విమ ర్శించారు. ఎమ్మెల్యే కూడా జిల్లా కలెక్టర్ కు అక్రమ లే - అవుట్లపై లేఖ రాసి తన చిత్త శుద్దిని నిరూపించుకోవాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

# వైసీపీ నేతల అవినీతికి అడ్డాగా టీటీడీ

- అ'ధర్మారెడ్డి' నియామకం ముమ్మాటికీ చట్ట మరియు ధర్మవిరుద్ధం
- జగన్ రెడ్డికి తాడేపల్లిలో సజ్జల ఎంతో.. తిరుపతిలో ధర్మారెడ్డి అంత!
- వెంకటేశ్వరస్వామి సొమ్ముని తనకొడుక్కు ధారపోస్తున్న కరుణాకర్ రెడ్డి
- తిరుపతిలో రోడ్లకు టీటీడీ సొమ్ము వినియోగించడం క్షమించరాని నేరం
- టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి

అమరావతి, చైతన్యరథం: పరమ పవిత్రమైన తిరు మల క్షేత్రాన్ని జగన్మోహన్‌రెడ్డి, ధర్మారెడ్డి కలిసి తమ వ్యాపార దోపిడీ కేంద్రంగా మార్చారని, తాడేపల్లిలో జగన్‌కు సజ్జల ఎలాగో తిరుపతిలో ధర్మారెడ్డి అలాగని టీడీపీ అధికార ప్రతినిధిని ఆనం వెంకట రమణారెడ్డి ఆరోపించారు.

ఈవో ధర్మారెడ్డిని ఇటీవలే ఎఫ్.ఏ.సీ (ఫుల్ అడిషనల్ ఛార్జ్) ధర్మారెడ్డిగా సిఎం జగన్‌రెడ్డి మార్చాడని,ఢిల్లీలో ఇండియన్ డిఫెన్స్ సర్వీసెస్‌లో పని చేస్తున్న ధర్మారెడ్డిని, జగన్‌రెడ్డి ఏరికోరి రాష్ట్రానికి తీసు కొచ్చాడని, అసలు అతనికి టీటీడీ అధికారిగా పనిచేసే అర్హత ఉందా అని ఆయన ప్రశ్నించారు.భూమాన కరు ణాకర్‌రెడ్డి టీటీడీ ఛైర్మన్ అయిన తర్వాత దేవస్థానం డబ్బుల్ని తన కొడుకు అభినయ్‌రెడ్డి ఎన్నికల ప్రచారా నానికి వాడుతున్నారని తెలిపారు. టీటీడీ ఉద్యోగులకు కేటాయించిన స్థలం చుట్టూ అభినయ్‌రెడ్డికి 5.45 ఎక రాల స్థలం ఎలా వచ్చిందో కరుణాకర్‌రెడ్డి చెప్పాలని ఆనం డిమాండ్ చేశారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ "గతం లో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక,ధర్మా రెడ్డిని తీసుకొచ్చి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు లో నియమించాడు. అది మొదలు రాజశేఖర్‌రెడ్డి బతి కున్నంతవరకు అతను అక్కడే కొనసాగాడు. రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సంవత్సరానికి ధర్మారెడ్డి తిరిగి డిఫెన్స్ సర్వీసులకు వెళ్లిపోయాడు. ఇదే ధర్మారెడ్డి తిరిగి జగన్ ముఖ్యమంత్రి కాగానే రాష్ట్రంపై వాలిపోయాడు. ఢిల్లీలో ఉన్న ధర్మారెడ్డిని డిప్యుటేషన్ పై ఏపీకి పంపాలని జగన్ మోదీకి లేఖరాశాడు. దానికి సమాధానంగా మోదీ ఏపీ లో చాలామంది ఐ.ఏ.ఎస్ అధికారులు ఉంటే.. ధర్మా రెడ్డే ఎందుకని ప్రశ్నించాడు. దానికి జగన్ రెడ్డి అతను మా మనిషి.. మాకు కావాల్సిన మనిషి అని చెప్పి ధర్మారెడ్డిని తీసుకొచ్చి తిరుమల తిరుపతి దేవస్థానం విభాగంలో పెట్టాడు.

**జగన్‌రెడ్డికి తాడేపల్లిలో సజ్జల ఎంతో.. తిరుపతిలో ధర్మారెడ్డి అంత!**

ప్రపంచ ప్రఖ్యాత అధ్యాత్మిక క్షేత్రమైన తిరుమలలో ధర్మారెడ్డిని నియమించడం ఎంత వరకు సబబో ముఖ్య మంత్రి చెప్పాలి. ఐఏఎస్ అధికారులు పనిచేయాల్సిన స్థానంలో డిఫెన్స్‌లో పనిచేసే ధర్మారెడ్డిని నియమించ డంపై సాటి సివిల్ సర్వీస్ అధికారులు స్పందించరా? జగన్ సేవలో తరించే ఆయన తిరుపతి గుమాస్తాగా ధర్మారెడ్డి పనిచేస్తున్నారు. తాడేపల్లిలో సజ్జల రామ కృష్ణారెడ్డి ఎంతో... తిరుమలలో ధర్మారెడ్డి అంత.

ఢిల్లీకి చెందిన దీన్ దయాళ్ తల్వార్ 14సెక్షన్ల కింద ధర్మారెడ్డిపై పెట్టిన కేసుల గురించి.. న్యాయ స్థానం ధర్మారెడ్డికి నోటీసులు ఇచ్చిన విషయం జగన్ రెడ్డికి తెలుసా.. లేదా? అన్నీ తెలిసి అనర్హుడిని ఎలా టీటీడీలో కొనసాగనిస్తారు?

ధర్మారెడ్డిపై ఢిల్లీకి చెందిన దీన్ దయాళ్ తల్వార్ ఒక కేసు పెట్టారు. ధర్మారెడ్డి తనను మోసగించాడని, లంచం అడిగాడని కేసు పెట్టారు. దానిలో భాగంగా ధర్మారెడ్డిపై తల్వార్ 14సెక్షన్ల కింద కేసుపెట్టడం జరి గింది. దానిపై విచారించిన న్యాయస్థానం.. ధర్మారెడ్డి తప్పుచేశాడు అనడానికి ఆధారాలున్నాయని, అతనికి తక్షణమే నోటీసులు పంపాలని ఆదేశించింది. ఈ కేసు విచారణ జనవరిలో జరగనుంది. తనపై నమోదైన క్రిమినల్ కేసు గురించి తిరుమల తిరుపతి దేవస్థానం ఎఫ్.ఏ.సీగా ఉన్న ధర్మారెడ్డి ఏపీ ప్రభుత్వానికి చెప్పా డా? తాను ఢిల్లీలో ఉన్నప్పుడు లంచాలు తీసుకున్నా నని, డబ్బులకోసం కొందర్ని వేధించా నని జగన్‌రెడ్డికి చెప్పాడా? ధర్మారెడ్డిపై నమోదైన క్రిమినల్ కేసుల గురించి తెలిసీ జగన్‌రెడ్డి అతనిని వదిలేశాడా? ధర్మా రెడ్డిపై నమోదైన కేసుల విచారణ తేలేవరకు.. తీర్పు వచ్చేవరకు అతన్ని టీటీడీ నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తున్నాం.

ఢిల్లీలో ఉండే ధర్మారెడ్డికి తిరుమల తిరుపతి దేవ స్థానంలో ఏం పని? ఐ.ఏ.ఎస్ అధికారులు ఉండాల్సిన



స్థానంలో ధర్మారెడ్డి ఎలా కొనసాగుతాడు? ఏపీలోని ఐ.ఏ.ఎస్ అధికారులు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా పనిచేయడానికి పనికిరారా అని ముఖ్యమంత్రి ని ప్రశ్నిస్తున్నాం. ఉదయం లేస్తే ధర్మారెడ్డి చేసే పని ఒక్కటే.. ప్రత్యేకవిమానంలో పూజారుల్ని ఎక్కించుకొని ఢిల్లీకి వెళ్లడం.. అక్కడ ఆ శీర్వచనాల పేరుతో పెద్దపెద్ద వాళ్లను కలిసి వారిద్వారా తనకు కావాల్సిన పనులు.. ఇతర వ్యవహారాలు చక్కబెట్టుకోవడం.

ధర్మారెడ్డిని ఈవోగా నియమిస్తే న్యాయస్థానాల్లో తమకు మొట్టికాయలు పడతాయని జగన్.. సజ్జలకు తెలుసు

ధర్మారెడ్డి టీటీడీలో కొనసాగవచ్చని గతంలో ఏపీ హైకోర్టు జడ్జి జస్టిస్ కృష్ణమోహన్ తీర్పు ఇచ్చినప్పటికీ జగన్‌రెడ్డి.. అతన్ని నేటికీ ఎందుకు పూర్తిస్థాయి ఈవో గా నియమించలేదు? ఫుల్ అడిషనల్ ఛార్జ్.. హాఫ్ అడిషనల్ ఛార్జ్ అంటూ అర్థం పర్థం లేని పదవిలో ఎందుకు కొనసాగనిస్తున్నారు. ధర్మారెడ్డిని ఈవోని చేస్తే న్యాయస్థానాల్లో తమకు, తమ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగులుతుందని జగన్‌రెడ్డికి.. సజ్జలకు బాగా తెలుసు.

తుడా సొమ్ముతో చేయాల్సిన అభివృద్ధి పనులకు టీటీడీ సొమ్ము వినియోగిస్తారా? తన కొడుకు రాజ కీయ భవిష్యత్‌కోసం కరుణాకర్‌రెడ్డి, వెంకటేశ్వరస్వామి సొమ్ముని దుర్వినియోగం చేస్తున్నాడు.

రూ.450కోట్ల వ్యయంతో టీడీపీ ప్రభుత్వంలో తిరు పతిలో గరుడవారధి నిర్మాణం ప్రారంభించారు. అది ఈ ప్రభుత్వం వచ్చాక పూర్తయింది. టీటీడీ ఛైర్మన్ కరు ణాకర్‌రెడ్డి స్వామివారి సొమ్మును తన కుమారుడు అభి నవ్‌రెడ్డి ఎన్నికల కోసం ఖర్చుపెడుతున్నాడు. తిరుపతి కార్పొరేషన్(తుడా) వేయాల్సిన రోడ్లను వెంకటేశ్వర స్వామి సొమ్ముతో వేసే అధికారం భూమనకు ఎవరిచ్చా రు? అభినవ్‌రెడ్డి రాజకీయ జీవితం కోసం రూ.150 కోట్లతో తిరుపతిలో ఇంటర్నల్ రోడ్లు వేస్తారా? ఈ విధంగా కరుణాకర్‌రెడ్డి ఇప్పటి వరకు స్వామివారికి సంబంధించిన ఎంత సొమ్ముని ఇలా దారిమళ్లించాడో చెప్పాలి. స్వామివారి సొమ్మును తమ సొంత పనులకు వినియోగించడమే తప్పయితే.. ఆ పనుల్లో మరల కరు ణాకర్‌రెడ్డి 10శాతం కమీషన్లు తీసుకుంటున్నాడు. అం దుకే తిరుపతిలో అందరూ ఆయన్ని 10శాతం కమీషన్ల కరుణాకర్‌రెడ్డి అంటున్నారు.

టీటీడీ ఉద్యోగులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలనుకున్న ప్రాంతంలో భూమన అభినయ్‌రెడ్డికి భూమి ఎలా వచ్చింది?

టీటీడీ ఉద్యోగులకు వడమాలపేట ప్రాంతంలో ఇళ్లస్థలాలు ఇవ్వాలని టీటీడీ విభాగం భావించింది. ఆ నిర్ణయం మంచిదే కానీ.. అదే ప్రాంతంలో ఉద్యోగులు ...ఇతర సిబ్బందికి ఇచ్చే ఇళ్లస్థలాల మధ్యలో భూమన అభినయ్‌రెడ్డికి 5ఎకరాల భూమి ఎక్కడినుంచి వచ్చిం దో కరుణాకర్‌రెడ్డి చెప్పాలి.(అభినయ్‌రెడ్డి పేరుతో ఉన్న భూమి తాలూకా అడంగల్ కాపీ.. ఇతర వివరాలను వెంకట రమణారెడ్డి విలేకరులకు చూపించారు) కలి యుగదైవం వెంకటేశ్వరస్వామి విషయంలో చేసే ప్రతి తప్పు, వారిపాలిట పెద్ద ముప్పుగా మారి జగన్ రెడ్డి.. ధర్మారెడ్డి..కరుణాకర్‌రెడ్డి.. అభినయ్ రెడ్డిలను కచ్చితం గా శిక్షిస్తుంది. ధర్మారెడ్డి చేసే ప్రతి తప్పుడు పనిని ప్రజ ల్లోపెట్టి.. అతను శాశ్వతంగా రాజమహేంద్రవరం కేంద్రకారాగారంలో ఉండేలా చేస్తాం" అని ఆనం పేర్కొన్నారు.

# కోడి కత్తి గాయానికి జగన్ హైదరాబాద్ వెళ్లలేదా సజ్జలా?

- పద్మవిభూషణ్ గ్రహీత నాగేశ్వర్ రెడ్డిని.. ఏఐజీ ఆసుపత్రిని తప్పుపట్టే స్థాయి..చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత సజ్జలకు లేవు
- చంద్రబాబుకు బెయిల్ రావడం జగన్‌రెడ్డి,సజ్జలకు ఇష్టం లేదు
- టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు

అమరావతి: టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డారు. సైకో పాలనలో సత్యం మరుగున పడటం.. అసత్యం అందలం ఎక్కడం, సజ్జల లాంటి వ్యక్తి అసత్యాలు చెప్పడం పెద్ద విచిత్రమేమీ కాదన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు హైకోర్టు ఆదేశాలు, బెయిల్ నిబంధనలు గౌరవిస్తూ ఆరోగ్య పరిస్థితి దృష్ట్యానే, సంయమనంతో ఉంటున్నారని సకల శాఖల సలహాదారు గ్రహించాలన్నారు. చంద్రబాబుకు బెయిల్ రావడం జగన్ రెడ్డికి.. సజ్జలకు ఇష్టం లేదని వారి మాటలే చెబుతున్నాయన్నారు. పద్మవిభూషణ్ గ్రహీత నాగేశ్వర్ రెడ్డిని.. ఏఐజీ ఆసుపత్రిని తప్పుపట్టే స్థాయి.. చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత సజ్జల రామకృష్ణారెడ్డికి లేవని అశోక్‌బాబు అన్నారు. చంద్రబాబు బెయిల్ విషయంలో హైకోర్టు నిబంధనలు తెలుసుకునే సజ్జల మాట్లాడారా? అని ప్రశ్నించారు. ఎలాంటి ప్రత్యేకత ఉందని జగన్ రెడ్డి తనపై ఉన్న అవినీతికేసుల విచారణకు హాజరుకావడం లేదో సజ్జల చెప్పాలన్నారు. కోడికత్తి గాయానికి ఆంధ్రాలో వైద్యం చేసేవారు లేరని ఆనాడు జగన్ హైదరాబాద్‌కు వెళ్లారా సజ్జలా? అని నిలదీశారు. బాబాయ్ హత్యకేసు నుంచి అవినాశ్ రెడ్డిని.. కోడికత్తి కేసు నుంచి తనను రక్షించుకోవడానికి జగన్ రెడ్డి ఆడుతున్న నాటకాలు ఎన్నాళ్లు కప్పిపుచ్చుతారు సజ్జలా? అంటూ అశోక్‌బాబు వ్యాఖ్యానించారు.

మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. “ చంద్రబాబు ఎట్టిపరిస్థితుల్లో రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం నుంచి బయట కు రాకూడదన్న దుర్మార్గపు ఆలోచనతో జగన్ రెడ్డి.. సజ్జల...వైసీపీప్రభుత్వం చేయాల్సిన కుట్రలన్నీ చేశాయి. బెయిల్ పై విడుదలైన చంద్రబాబుని చూడటం కోసం ప్రజలు వేలసంఖ్యలో రోడ్లపైకి వచ్చినప్పుడు కూడా సజ్జల మతిలేకుండా మాట్లాడాడు. ఏఐజీ ఆసుపత్రి వైద్యులు నిజంగా వైద్యులా..లేక రాజకీయ నాయకులా అని సజ్జల అనే ముందు ఆ ఆసుపత్రి గురించి తెలుసుకోవాలి. పద్మవిభూషణ్ గ్రహీత అయిన డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐజీ ఆసుపత్రి నడుస్తోంది. అలాంటి ఆసుపత్రి యాజమాన్యం ప్రజానాయకుడు చంద్రబాబు ఆరోగ్యానికి సంబంధించి కొన్ని జాగ్రత్తలు చెప్పడం సజ్జలకు తప్పుగా కనిపించిందా? గతంలో జగన్ రెడ్డి కోడికత్తితో విమానాశ్రయంలో భుజంపై గీతలు పెట్టించుకొని, నేరుగా హైదరాబాద్ వెళ్లి, అక్కడ పడుకొని నాటకాలు ఆడాడు. 5, 6 కుట్లుపడిన గాయానికి ఆంధ్రాలో వైద్యం చేసేవారు లేరని ఆనాడు జగన్ హైదరాబాద్ కు వెళ్లాడా సజ్జలా ? అలాచేయడం అందరికీ చేతగాదుగా. కోడికత్తి కేసులో ఏపీ పోలీస్ వ్యవస్థపై తనకు నమ్మకం లేదన్న జగన్ రెడ్డి.. సజ్జలలే, వివేకాహత్యకేసులో సీబీఐ అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి వచ్చినప్పుడు అదే పోలీసుల్ని అడ్డంపెట్టి.. అవినాశ్ తల్లిని మంచమెక్కించి నాటకాలు



ఆడారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు ముద్దాయి కాదని తెలియదా సజ్జలా నీకు? తనపై ఉన్న అవినీతి.. ఇతర కేసులు గురించి తనకు ఎలాంటి సంబంధం లేదని జగన్ రెడ్డి మీడియాముందుకొచ్చి ఎప్పుడైనా చెప్పాడా సజ్జలా? చంద్ర బాబు బెయిల్ పై బయట ఉండటం సజ్జలకు..జగన్ రెడ్డికి నచ్చడంలేదు. అందుకే వైద్యుల సూచనల్ని కూడా వక్రీకరిస్తున్నారు.

సైకో పాలనలో సత్యం మరుగున పడటం.. అసత్యం అందలం ఎక్కడం, సజ్జల లాంటి వ్యక్తి అసత్యాలు చెప్పడం పెద్ద విచిత్రమేమీ కాదు

చంద్రబాబుకి కంటి ఆపరేషన్ చేశారు...దానికి 5 వారాల పాటు మందులు తీసుకోవాలని వైద్యులు చెప్పారు. అలానే ఆయన హార్ట్ ఎన్ లార్జ్ అయ్యిందని చెప్పారు. వైద్యులు అంతా పరీక్షించి వాస్తవాలు చెబితే..వాటిని తప్పుపట్టడం... ఆసుపత్రులపై నిందలేయడం సజ్జల సంస్కారహీనతకు నిదర్శనం. తనకు.. తన నాయకుడికి జరిగితే ఒకలా.. ఇతరులకు జరిగితే మరోలా మాట్లాడటం నీకే చెల్లిం ది సజ్జల. అబద్ధాలు, అసత్యాల ప్రచారంలో సజ్జలకు గోబెల్స్ కూడా సాటిరాడు. చంద్రబాబు బెయిల్ అంశం చాలా చిన్నది. కానీ వివేకానందరెడ్డి హత్యకేసులో జగన్.. వైసీపీనేతలు.. సాక్షిమీడియా ఎంత గందరగోళం చేశాయో.. ప్రజల్ని ఎలా తప్పుదారి పట్టించారో మర్చిపోయావా సజ్జలా? సైకోపాలనలో సత్యం మరుగున పడటం.. అసత్యం అందలం ఎక్కడం అనేది పెద్ద విచిత్రమేం కాదు. చంద్రబాబు నాయుడు బెయిల్ విషయంలో హైకోర్టు నిబంధనలు తెలుసుకున్నాక.. వాస్తవా లు తెలుసుకున్నాకే సజ్జల మాట్లాడాలి. జగన్ ముఖ్యమంత్రి అయితే ఎందుకు కోర్టుల్లో విచారణకు హాజరు కావడంలేదో సజ్జల చెప్పాలి. ఎలాంటి ప్రత్యేకహోదా ఉందని న్యాయస్థానాల్ని తప్పుదోవ పట్టిస్తున్నారో చెప్పండి. వివేకానందరెడ్డి హత్యకేసు విచారణలో సీబీఐని ఇబ్బందిపెట్టి.. అవినాశ్ రెడ్డిని కాపాడటానికి జగన్ రెడ్డి చేసిన విన్యాసాలపై మాట్లాడు సజ్జలా! చంద్రబాబు గురించి మాట్లాడే స్థాయి నీకు లేదని తెలుసుకో సజ్జలా. అసత్యాలు.. అర్ధసత్యాలతో నిందలు వేయడం.. అభాండాలు మోపడం వంటి దిక్కుమాలిన పనులు సజ్జల మానుకుంటే మంచిది.” అని అశోక్ బాబు హితవు పలికారు.



# సిపిఐ 30 గంటల సామూహిక నిరసన దీక్ష

## టీడీపీ నేతలకు ఆహ్వానం

అమరావతి,చైతన్యరథం: రాష్ట్రంలో కరువు సహాయ చర్యలు చేపట్టాలని, కృష్ణా జలాల పున:పంపిణీ పేరుతో రాష్ట్ర హక్కులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఈనెల 20, 21 తేదీల్లో 30 గంటల పాటు సామూహిక నిరసన దీక్షకు పిలుపునిచ్చింది. విజయవాడలోని ధర్నా చౌక వద్ద ఈ దీక్షలను చేపట్టనున్నారు. ఈ దీక్షల్లో పాల్గొని సంఘీభావం తెలపాల్సిందిగా టీడీపీ నేతలను సీపీఐ నేతలు ఆహ్వానించారు. గురువారం టీడీపీ జాతీయ కార్యాలయానికి వచ్చిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నేతృత్వంలోని ఆ పార్టీ బృందం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, ఎమ్మెల్సీ అశోక్ బాబుతో భేటి అయ్యారు. సామూహిక నిరసన దీక్ష ఎందుకు చేస్తున్నారో టీడీపీ నేతలకు వివరించారు.

# పేదల ఇళ్ల నిర్మాణ పథకంలో రూ.35,141 కోట్ల తేడా లెక్కలు!

- 17 నెలల వ్యవధిలో రూ.వేల కోట్ల లెక్కలు మారిపోయాయి
- భూ సేకరణ పేరుతో వేల కోట్ల అవినీతి
- రాష్ట్రమంతటా వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులకే లబ్ధి
- జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

అమరావతి, చైతన్యరథం: రోజుకో వైసీపీ అవినీతి బట్టబయలులో భాగంగా జనసేనపార్టీ కేంద్ర కార్యాలయంలో జన సేనపార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనో హర్ గురువారం జగనన్న ఇళ్ల నిర్మాణంలో అవినీతిపై విలేకర్ల సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ‘జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభు త్వం సేకరించిన ప్రభుత్వ భూమి 28,554 ఎకరాలు... ప్రైవేటు భూమి 25,374 ఎక రాలు, ల్యాండ్ పూలింగ్ (విశాఖపట్నం లోనే) ద్వారా 4,455 ఎకరాలను తీసుకు న్నారు. కేవలం భూసేకరణ కోసం ప్రభు త్వం వెచ్చించిన సొమ్ము అక్షరాలా రూ. 56,102 కోట్లు. దీనిలో మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పన ఊసులేదు. కేవలం భూ సేకరణ కోసమో రాష్ట్ర ప్రభుత్వం ఇంత మొత్తం వెచ్చించిందని ప్రభుత్వమే ఈ లెక్క లను బయటపెట్టింది. మరి ఈ లెక్కలు 17నెలల్లో ఎందుకు అన్నిసార్లు మారా యి..? శాసనసభలో ప్రకటించిన లెక్కల కు, మంత్రులు చెప్పిన లెక్కలకు, ముఖ్య మంత్రి వినిపించే మరో లెక్కలకు తేడా ఎందుకొచ్చింది..? ఏకంగా నీతి ఆయోగ్ కు పంపిన లెక్కల్లో కూడా తేడా ఎందుకు కనిపిస్తోంది..? కేవలం 17 నెలల్లోనే రూ.35,141 కోట్ల మేర తేడా చూపించ డం వెనుక అసలు మతలబు ఏమిటి..? దీన్ని అవినీతి అనక ఏమని పిలుస్తారు..? మీరు చెప్పే లెక్కల్లో మీకే పొంతన లేకపోతే స్కాండల్ అనక ఇంకేమని అంటారు’ అని ప్రశ్నించారు. ఆయన ఇంకా మాట్లాడుతూ “2021, జూన్ 10న నీతి ఆయోగ్‌కి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక అందించింది. దానిలో 30,76,000 ఇళ్ల పట్టాలు ఇచ్చామని, 28,30,000 గృహాలు కట్టిస్తున్నాం అని, దీని కోసం 68,381 ఎకరాలు భూసేకరణ చేశాం అని చెప్పారు. మార్చి 17, 2022న శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 30,76,000మందికి ఇంటి పట్టాలు ఇచ్చా మని,71,811ఎకరాలు అని



ముఖ్యమంత్రి సభా సాక్షిగా చెప్పారు. రూ.25వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. అంటే నీతి ఆయోగ్‌కి ప్రభుత్వం చెప్పిన లెక్కకు, ముఖ్యమంత్రి శాసనసభలో ప్రకటించిన అంకెలకు సుమారు 3 వేల ఎకరాల తేడా వచ్చింది. ఈ భూసేకరణ నిమిత్తం రూ.25వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు సీఎం తెలియజేశారు. డిసెం బరు 20, 2022న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగనన్న ఇళ్ల నిర్మాణంపై స్పందిస్తూ ఇళ్ల కోసం ఏకంగా 75,670 ఎకరాలు సేకరిం చామని మరో లెక్క బయటపెట్టింది. అంటే ఇది శాసనసభలో ముఖ్యమంత్రి చెప్పిన లెక్క కంటే అధికం.అదే రోజు శాసనసభ లో గృహ నిర్మాణశాఖ మంత్రి ఇళ్లనిర్మాణం నిమిత్తం ప్రభుత్వం రూ.20,961 కోట్లను ఖర్చు చేసినట్లు, దీనిలో భూసేకరణ కోసం రూ.9,517 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిన ట్లు చెప్పారు. అక్టోబరు 12, 2023న ముఖ్యమంత్రి తన అలవాటుగా ఉన్న బటన్ నొక్కి 5 లక్షల ఇళ్లు గృహప్రవేశాలు జరిగిపోయాయని చెప్పారు. అదే రోజున ముఖ్యమంత్రి జగన న్న ఇళ్లలో భూసేకరణ కోసం రూ.56,102 కోట్లను ప్రభుత్వం ఖర్చుచేసినట్లు వివరించారు.అంటే మొత్తం గా 17 నెలల్లో ప్రభుత్వం, ప్రభుత్వ పెద్దలు చెప్పిన లెక్కలు ప్రకారం జగనన్న పేదలం దరికీ ఇళ్లు పథకంలో రూ.35,141 కోట్లు తేడా వచ్చింది. ఇంతటి తేడా లెక్కలను శాసనసభలో, ప్రజలకు బాహాటంగా చెబు తుంటే ఈ పథకంలో స్కాండల్‌జరగలేదని ఎలా చెప్పగలరు? అవినీతి లేదని ఎలా సమాధానం చెబుతారు..? మీరు చెప్పే లెక్కలే మీ అవినీతిని బయట పెడుతున్నా యి. దీనికి బాధ్యులు ఎవరనేది ప్రభుత్వమే సమాధానం చెప్పాలి” అని నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు.

చైతన్యరథం

## దళితుడు బొంతు మహేంద్రది ఆత్మాహత్య కాదు

# హోంమంత్రి చేయించిన హత్య

### మాజీ మంత్రి కేఎస్ జవహర్

అమరావతి, చైతన్యరథం: దళితుడు బొంత మహేంద్రది ఆత్మాహత్య కాదు.. హోంమంత్రి చేయించిన హత్య అని మాజీ మంత్రి కేఎస్ జవహర్ విమర్శించారు. గురువారం మాజీ మంత్రి కేఎస్ జవహర్ విలేఖరులకు విడుదల చేసిన వీడియోలో ఆయన మాట్లాడుతూ... జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు అధికమయ్యాయి. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలంలోని దుమ్మేరు గ్రామంలో బొంత మహేంద్ర అనే దళితుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ కేసులో హోంమంత్రి తానేటి వనితను ఏ1 ముద్దాయిగా చేర్చాల్సిన అవసరం ఉంది. హోం మంత్రి ఎవరెవరికి ఫోన్‌లు చేశారో.. ఎవరు ఒత్తిడి తెస్తే అతనిని అరెస్ట్‌చేసి వేధించారు అనే నిజాలు సమాజానికి తెలియాల్సిన అవసరం ఉంది. అందుకని హోం మంత్రిని సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసి విచారించాలి. నియోజకవర్గంలో హోంమంత్రి అరాచాకాలు అధికమయ్యాయి. దళిత యువకులు ఇబ్బందులు పెడుతున్నారు.గతంలో దళిత యువకుడు చిన్నాను ఎలా ఇబ్బంది పెట్టారో అందరూ చూసారు. చిన్నా ఉదంతం మొదలుకొని ఇప్పుడు మహేంద్ర ఆత్మహత్య వరకు పూర్తిగా హోంమంత్రి కనుసన్నల్లోనే జరిగాయి. హోంమంత్రి ప్రధాన అనుచరులు వలనే ఆత్మహత్య, దాడులు జరిగాయి. దళితుడు బొంత మహేంద్రది ఆత్మాహత్య కాదు హోంమంత్రి చేయించిన హత్య. హోంమంత్రి నుంచి పోలీస్ ఉన్నతాధికారులు, ఎస్ఐ భూషణం అందరూ కలిసి పన్నాగం పన్నితే అందులో ఎస్ఐను బలిచేసారు. హోంమంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేసి ఈ కేసు యొక్క దర్యాప్తుకు సహకరించాలని డిమాండ్ చేస్తున్నాం. దాంతో పాటు ఆమె స్వచ్ఛందంగా అందరి కాల్ డేటాలను బయట పెట్టి ప్రజలకు నిజాల్ని తెలియచెప్పాలి. బొంతు మహేంద్ర కుటుంబాన్ని అదుకొని వారికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించాలి. దళిత డ్రైవర్‌ను డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీపై కఠిన చర్యలు తీసుకొని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. వేధింపులకు గురిచేస్తేనే ఆత్మాభిమానం గల మహేంద్ర మృతి చెందడం బాధాకరం. ఆ కుటుంబం ధుఖ:సమయంలో ఉంది.కనీసం ఆ కుటుంబాన్ని ఓదార్చడానికి కూడా వైసీపీనాయకులు వెళ్లలేదు. పోలీసు పికెట్ ఏర్పాటు చేసి 41నోటీసులు ఇచ్చి ఇక్కడి నుంచి ఎక్కడికి కదలకుండా హౌస్ అరెస్టులు చేయడం



చూస్తుంటే ఈ రాష్ట్రం అప్రకటిత అత్యవసర పరిస్థితి నడుస్తోందనిపిస్తోంది. ప్రజాస్వామ్య వాదులందరూ దీన్ని ముక్త కంఠంతో ఖండించాలని మాజీ మంత్రి కే ఎస్ జవహర్ పిలుపునిచ్చారు.

# బొంతు మహేందర్ మరణం ముమ్మాటికీ ప్రభుత్వహత్యే

- **నైతిక బాధ్యత వహిస్తూ హోంమంత్రి తక్షణమే రాజీనామా చేయాలి**
- **టిడిపి అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు**

అమరావతి, చైతన్యరథం: రాష్ట్రంలో దళితులపై జగన్‌రెడ్డి మారణహోమానికి ఎక్కడా బ్రేక్ పడటం లేదని, తమ ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న సంఘటనలపై వైసీపీలోని దళిత ఎమ్మెల్యేలు, మంత్రులు నోరుతెరవలేని దుస్థితిలో ఉన్నారని, ఒక్కరోజు కూడా ఒక్క బాధితుడికి కూడావారు అండగా నిలవలేకపోయారని, స్వయంగా హోం మంత్రే దళితులపక్షాన మాట్లాడలేని అథమస్థితికి దిగజారిపోయిందని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు తెలిపారు. హోంమంత్రి సొంత నియోజకవర్గం కోవ్వూరు మండలంలోని దోమ్మేరులో దళితయువకుడి ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని అన్నారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ హోంమంత్రి తానేటి వనిత తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ...

మహేందర్ మరణానికి పరోక్షంగా హోంమంత్రే కారణం. తక్షణమే తానేటి వనిత తన పదవికి రాజీనామా చేయాలి

హోంమంత్రి తానేటివనిత సొంత నియోజకవర్గం కొవ్వూరులోని దొమ్మేట గ్రామంలో అత్యంత దారుణమైన ఘటన జరిగింది. వైసీపీలోని రెండువర్గాల మధ్య ఫ్లెక్సీల ఏర్పాటులో తలెత్తిన వివాదంలో దళిత యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. బొంతు మహేందర్ అనే వైసీపీ కార్యకర్తపై అదే పార్టీనేత కేసు పెట్టాడని, అతన్ని విచారణపేరుతో స్టేషన్‌కు తీసుకెళ్లిన పోలీసులు దారుణంగా హింసించారు. దళితబిడ్డ.. వైసీపీ కార్యకర్త మహేందర్ని పోలీసులు చిత్రహింసలకు గురిచేయడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మహేందర్ మరణానికి పరోక్షంగా హోంమంత్రే కారణం. జరిగిన ఘటనకు నైతిక బాధ్యతవహిస్తూ, ఆమె తక్షణమే తనపదవికి రాజీనామా చేయాలి. నిన్న దొమ్మేటలో జరిగిన ఘటనే కాదు... జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటినుంచీ రాష్ట్రంలో దళితులే లక్ష్యంగా జరిగిన మారణహోమం మాటల్లోచెప్పలేనిది. జరిగిన దారుణాలపై ప్రధానప్రతిపక్షమైన టీడీపీ,ఇతర పార్టీలు,ప్రజాసంఘాలు, దళితసంఘాలు స్పందిస్తే.. ప్రభుత్వంలోని దళితమంత్రులు పదవీ కాంక్షతో నోళ్లేసుకొని ప్రశ్నించినవారిపై పడిపోతారు. జరిగిన.. జరుగుతున్న దారుణాలపై మాట్లాడకుండా.. ప్రశ్నించేవారిని బూతులు తిడుతూ.. జగన్‌రెడ్డి దృష్టిలో పడేందుకు నానాపాట్లు పడుతుంటారు.

చంద్రబాబు అనని మాటల్ని అన్నట్టు దళితుల్ని నమ్మించడం తప్ప.. దళితజాతిపై జగన్‌రెడ్డి సాగిస్తున్న మారణహోమంపై దళితమంత్రులు నోరెత్తలేరు

కంచికచర్లలో ఇటీవలే దళితయువకుడిపై జగన్ సామాజికవర్గానికిచెందిన హరీశ్‌రెడ్డి మూత్రంపోశాడు.



డాక్టర్ సుధాకర్ ఉదంతం నుంచి దళిత బిడ్డ సుబ్రహ్మణ్యాన్ని చంపిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు వ్యవహారం వరకుజరిగిన దారుణాలపై వైసీపీలోని దళితనేతలు,దళితమంత్రులు మాట్లాడరు.. మాటవరసకైనా నోరెత్తే ధైర్యంవారికి లేదు.వారికి తెలిసిందల్లా...చంద్రబాబు అనని మాటల్ని అన్నట్టు..సాక్షి మీడియాలో చేసే విషప్రచారాన్ని దళితుల మనస్సుల్లోకి చొప్పించి ప్రయత్నం చేయడమే.చంద్రబాబు దళితుల్ని అలా అన్నాడు.. ఇలా అన్నాడు.. వారిని అవమానించాడు అనేదళిత మంత్రులు నేడు మహేందర్ మరణంపై ఏం సమాధానం చెబుతారు? అతని మరణానికి కారకుడైన పోలీసుల్ని, సొంతపార్టీ నేతల్ని ఏంచేస్తారు? మహేందర్ మృతితో తలెత్తిన అల్లర్లను కట్టడి చేసేందుకు వచ్చిన అడిషనల్ ఎస్పీ జీ.వెంకటేశ్వర్లుపై,స్వయంగా హోం మంత్రి సమక్షంలోనే దాడిచేసిన వైసీపీ నేతలపై జగన్‌రెడ్డి ఏం చర్యలు తీసుకుంటాడో చెప్పాలి.హోం మంత్రిపై.. ఇతర వైసీపీనేతలపై 307సెక్షన్లు పెట్టే ధైర్యం పోలీస్ శాఖకుఉందా? అంగళ్లుఘటనలో చంద్రబాబుపై తప్పుడు కేసులుపెట్టినంత తేలికకాదు... హోం మంత్రి, వైసీపీ నేతలపై కేసులుపెట్టడమంటే. ఎందుకంటే పోలీసులు నిజాయితీగా,నిర్భయంగా పనిచేసే స్థితిలో లేరు.

పోలీసులకు ధైర్యముంటే తక్షణమే హోంమంత్రిపై హత్యాయత్నం కేసుపెట్టి, ఆమెను అరెస్ట్ చేయాలి

పోలీసులకు నిజంగా ధైర్యముంటే.. వారు నిజంగా చట్టప్రకారం పనిచేసేవారే అయితే, దొమ్మేరు ఘటనలో తక్షణమే హోంమంత్రిపై హత్యాయత్నం.. క్రిమినల్ కేసులుపెట్టి,అదుపులోకి తీసుకోవాలి.చేష్టలుడిగిన పోలీస్‌శాఖ..వైసీపీ కార్యకర్తల్లా పనిచేస్తూ..వైసీపీ నేతలకు.. ప్రభుత్వపెద్దలకు కాపలాకాస్తోంది. దొమ్మేరు ఘటనపై ప్రశ్నించిన టీడీపీనేతల్ని..మహేందర్‌కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్న టీడీపీ నేతలు..మాజీ మంత్రుల్ని మాత్రం పోలీసులు సిగ్గులేకుండా అడ్డుకుంటున్నారు. గృహనిర్బంధాల్లో ఉంచివారికున్న హక్కుల్ని, స్వేచ్ఛను హరిస్తున్నారు. దళితజాతి నాశనమే లక్ష్యంగా అధికారమదంతో వ్యవహరిస్తున్న జగన్‌రెడ్డిని, అతని ప్రభుత్వాన్ని దళితులు బొందపెట్టాల్సిన సమయం వచ్చింది. సామాజిక సాధికార బస్సుయాత్ర అంటూ దళితుల ముందుకొచ్చే వైసీపీ నేతలు... మంత్రుల్ని దళితజాతి తరమితరిమి కొట్టాలి."అని మాణిక్యరావు పిలుపునిచ్చారు.

# కీలక మ్యాచ్‌లో తీరు మారని దక్షిణాఫ్రికా

## ఫైనల్స్‌లో భారత్‌తో ఆసీస్ ఢీ

కోల్‌కతా: వరల్డ్‌కప్ కీలక మ్యాచ్‌ల్లో చేతులేత్తేస్తున్న దక్షిణాఫ్రికా జట్టు ఈసారి కూడా అలాగే చేసింది. గురువారం కోలక్‌తా ఈడెన్ గార్డెన్స్‌లో ఆస్ట్రేలియాతో రసవత్తరంగా సాగిన సెమీస్ మ్యాచ్‌లో మూడు వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. 213 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 47.2 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి చేధించగల్గింది. దీంతో ఆదివారం నాడు జరిగే ఫైనల్లో భారత్‌తో ఆస్ట్రేలియా తలపడనుంది. ఆస్ట్రేలియా బౌలర్లు రాణించి దక్షిణాఫ్రికాను 212 పరుగులకే కట్టడి చేసారు. అయితే ఆస్ట్రేలియా బ్యాటర్లు ప్రారంభంలో దూకుడుగానే ఆడారు. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, డేవిడ్ వార్నర్‌లు మంచి శుభారంభాన్ని ఇచ్చారు. మొదటి వికెట్‌కు ఆరు ఓవర్లకే 60 పరుగులు జోడించాడు. ఆ తర్వాత వెంటవెంటనే వార్నర్, మిచ్చెల్ మార్ఫ్ వికెట్లను కోల్పొయారు. ఆ తర్వాత స్టీవ్‌స్మిత్ 30 పరుగులు, లబుషింగే 18 పరుగులు, జోష్ ఇంగ్లీష్ 28 పరుగులు, మిచ్చెల్ స్టార్క్ 16 పరుగులు, పాట్ కమిన్స్ పద్దెని పరుగులు జోడించడంతో కొంచెం కష్టపడి ఆసీస్ నెగ్గింది.




మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 212 పరుగులకే ఆలౌట్ అయ్యింది. లీగ్ మ్యాచ్‌ల్లో చెలరేగి ఆడిన దక్షిణాఫ్రికా టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ ఆసీస్‌తో జరిగిన సెమీస్ మ్యాచ్‌లో ఘోరంగా విఫలమయ్యారు. మొదటి ఓవర్‌లోనే కెప్టెన్ బావుమా డకౌట్ అయ్యాడు. మిచ్చెల్ స్టార్క్ బౌలింగ్‌లో జోష్ ఇంగ్లీష్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఒక్క పరుగుకే ఒక వికెట్ పోయింది. ఆ తర్వాత మరో ఓపెనర్ డికాక్ జట్టు స్కోర్ 8 పరుగుల వద్ద కేవలం మూడు పరుగులు మాత్రమే చేసి ఔట్ అయ్యాడు. ఆ తర్వాత డుస్సెన్ కూడా కేవలం ఆరు పరుగులు మాత్రమే చేసి హజల్‌ఉడ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ తర్వాత మార్క్రమ్ కూడా ఎక్కువ సేపు క్రీజ్‌లో నిలవలేదు. పది పరుగులు మాత్రమే చేసి వెనుదిరిగాడు. దీంతో 27 పరుగులకే దక్షిణాఫ్రికా కీలకమైన నాలుగు వికెట్లను కోల్పొయింది.

ఈ దశలో హెన్రీచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్లు దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరూ కలిసి ఊదో వికెట్‌కు వంద పరుగులపైన భాగాసామ్యం అందించారు. క్లాసన్ 48 బంతుల్లో నాలుగు ఫోర్లు, రెండు సిక్స్‌లతో కలిపి 47 పరుగులు చేసి అవుటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన మార్కో జాన్సన్ డకౌట్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన కోయిట్జే సహకారంతో డేవిడ్ మిల్లర్ సెంచరీ పూర్తి చేశాడు. వీరిద్దరూ కలిసి ఏడో వికెట్‌కు 53 పరుగుల భాగాస్వామ్యాన్ని అందించారు. డేవిడ్ మిల్లర్ ఐదు సిక్సులు, ఎనిమిది ఫోర్లతో 101 పరుగులు చేసిన అనంతరం ప్యాట్ కమిన్స్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. ఆ తర్వాత దక్షిణాఫ్రికా బ్యాటర్లు వరుస పెట్టారు. దీంతో 49.4 ఓవర్లలో 212 పరుగులుకు ఆలౌట్ అయ్యింది.

# పత్తిపాడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయం ప్రారంభం



పత్తిపాడు, చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు ఆశీస్సులతో నియోజకవర్గ కోఆర్డినేటర్ మాకినేని పెద్ద రత్తయ్య ఆధ్వర్యంలో గురువారం గుంటూరు జిల్లా పత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ బుర్ల రామాంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా వివిధ నియోజకవర్గ ఇన్చార్జిలు హాజరై కార్యక్రమాన్ని ఆశీర్వదించారు గుంటూరు1 ఇంచార్జ్ నజీర్ అహ్మద్, గుంటూరు 2 ఇంచార్జ్ రవీంద్ర, వేమూరు ఇంచార్జి నక్క ఆనంద్ బాబు, తాడికొండ ఇంచార్జ్ శ్రావణ్ కుమార్, పొన్నూరు ఇంచార్జ్ ధూళిపాళ్ల నరేంద్ర, తెనాలి ఇంచార్జ్ అలపాటి రాజా, సత్తెనపల్లి ఇంచార్జ్ కన్నా లక్ష్మీనారాయణ, పెదకూరపాడు ఇన్చార్జ్ శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్, చిలకలూరిపేట ఇన్చార్జి పత్తిపాటి పుల్లారావు, కేంద్ర పార్టీ ఆఫీస్ నుంచి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ మాల్యాద్రి, మీడియా కోఆర్డినేటర్ ఏఎస్ రావు, రిసెప్షన్ ఇంచార్జ్ ఆశాన్ భాషా, హెచ్ఆర్డి గౌరవ సభ్యులు వసంత సత్యనారాయణ హాజరై కార్యక్రమాన్ని ఆశీర్వదించారు. పత్తిపాడు నియోజకవర్గ జనసేన కోఆర్డినేటర్ కొర్రపాటి నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు





జనసేన పార్టీ నుంచి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పత్తిపాడు నియోజకవర్గం నుంచి మండల పార్టీ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జులు గ్రామ పార్టీ అధ్యక్షులు ఇతర ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు వేల సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్రస్థాయి పార్లమెంట్ స్థాయి ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం: కురుగొండ్ల



వెంకటగిరి చైతన్యరథం: వచ్చే ఎన్నికలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం అని వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ఇంచార్జి కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. సైదాపురం మండలములోని RYG గ్రామ పంచాయతీ నందు బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాని రామకృష్ణ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, 2024లో చంద్రబాబు నాయుడు అధికారంలో చేయబోయే అభివృద్ధి సంక్షేమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్టా మోహన్ కృష్ణా రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జీలు కొండూరు సుబ్రమణ్యం రాజు, పెమ్మసాని దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రాజు, ఉపాధ్యక్షులు నలమారు వెంకటేశ్వర్లు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్ బాబు, మండల యువత అధ్యక్షులు కిరణ్, మండల కమిటీ నాయకులు రమణయ్య, ఐటీడీపీ కో-ఆర్డినేటర్ వెంకటరమణ, లింగణపాలెం సర్పంచ్ నరసారాజు, మండల నాయకులు, యూనిట్ ఇంచార్జీ తోటా శ్రీనివాసులు రెడ్డి, గ్రామ పంచాయతీ నాయకులు వెంకటేశ్వర్లు రాజు, శివరామరాజు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యగమనిక**

తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది పేర్కొన్న ఫోన్‌నెంబర్‌కు వాట్సయాప్, లేదా ఈ-మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఫోన్ నెంబర్

+91 9618727040, ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

## వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: వేగుళ్ళ



కపిలేశ్వరపురం చైతన్యరథం: వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వేగుళ్ళ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. కపిలేశ్వరపురం మండలం కేంద్రంలో 3వ రోజు "బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే జనసేన, టిడిపి శ్రేణులతో కలసి క్లస్టర్ 10లో యూనిట్ 37 లో ఇంటింటికీ పర్యటించారు. మినీ మానిఫెస్టో లో ఉన్న పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను, అరాచకాలను, అన్యాయాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకించాలన్నారు. ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంను సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలందరూ దగాపడ్డారని ఎద్దేవా చేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అబద్దాలు, అభూత కల్పనలతో అధికారంలోకి వచ్చారన్నారు. వైసీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రం పూర్తిగా గాడితప్పి తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. పేదలకు, ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మినీ మ్యానిఫెస్టో చేయూతనిస్తుందన్నారు. తెలుగుదేశంపార్టీ చేపట్టే కార్యక్రమాలన్నీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. యువత ముఖ్యంగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండి వైసీపీ అరాచకాలను సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చెయ్యాలన్నారు. అలాగే సోషల్ మీడియా ద్వారా టిడిపి, జనసేన ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్ళాలి అన్నారు. అనంతరం కపిలేశ్వరపురం గ్రామంలో ఉన్న శ్రీ దుర్గా పీఠం ను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సంధర్భంగా శ్రీ దుర్గా పీఠాధిపతి భాస్కర స్వామిజీ ఎమ్మెల్యే ను దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం స్వామీజీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యి తీరుతారని, ఖచ్చితంగా చంద్రబాబు ఆధ్వర్యంలోనే వచ్చే పుష్కరాలు జరుగుతాయని స్వామిజీ భవిష్యత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

- వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల చైతన్యరథం: టీడీపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల నియోజకవర్గములోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే - నా బాట, భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా నేడు బాపట్ల పట్టణం లోని 4వ వార్డ్ రైలుపేట పొట్టి శ్రీరాములు పార్క్ వద్ద నుండి నాయకులతో కలసి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురుంచి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమ సాధ్యమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్ధిగా పోటీ చేస్తున్న నేను. మీ ఆశీస్సులు కోరుతూ ఇలా మీ ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. బాపట్ల పట్టణంలో పారిశుధ్యం లేక మురుగునీటి కాలువలు అస్తవ్యస్తంగా తయారయ్యి దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైలు పేటలో ఎక్కడ చూసినా, ఏ రహదారిలో చూసిన చెత్త పేరు కొని పోయిందని, ఈ ప్రభుత్వంలో చెత్త పై పన్నులు కట్టించు కుంటున్నారు కానీ చెత్తను మాత్రం తొలగించటం లేదన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు అమలు కావడం లేదు: బోండా



విజయవాడ చైతన్యరథం: కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలు రాష్ట్రంలో అమలు కావడంలేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమా మహేశ్వరరావు అన్నారు. ఎన్నికల ముసాయిదాలో అవకతవకలపై గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్‌కు బోండా ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎక్స్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరావు పాల్గొని సెంట్రల్ నియోజకవర్గంలో ఉన్న 2 లక్షల 71672 ఓట్లు పై చర్చించడం జరిగినది ప్రధానంగా నేటికి ఎన్ని తపాలు ప్రభుత్వం తరపున బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటి ఇంటికి వెళ్లి సర్వేలు నిర్వహించిన ఇప్పటికి సుమారుగా 15 వేల పైబడి చనిపోయినటువంటి వారి ఓట్లు ఒక్కొక్కరికి రెండు మూడు ఓట్లు గుర్తించినటువంటి ఓట్లు ఉన్నాయి అంటే బి ఎల్ ఓలా పని విధానం వారిపైన అజమాయిషి నిర్వహించే AEROల పని విధానము వారి అందరిపై పర్యవేక్షణ చేయవలసిన విధానం వాస్తవముగా అర్థమవుతుందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ బి ఎల్ ఏ ల ద్వారా ఇప్పటికీ సెంట్రల్ నియోజకవర్గంలో ఉన్న 257 బూతులకు సంబంధించి వచ్చిన సమాచారం మేరకు దొంగ ఓట్ల లిస్టులను ఒక మనిషికి రెండు మూడు ఓట్లు ఉన్నటువంటి లిస్టులను పోలింగ్ కేంద్రాలు స్థానిక ప్రాంతంలో కాకుండా ఓటర్స్ కి దూరముగా ఉన్న పోలింగ్ కేంద్రాల వివరాలను ఓటర్ లిస్టులతో పాటు ఫొన్స్‌లో కూడా పూర్తిచేసి అన్ని సాక్ష్యాధారాలతో సెంట్రల్ నియోజకవర్గ ఎన్నికల అధికారి అయిన కమిషనర్‌కి అందజేశారు.

దీనితోపాటు అధికార వైసీపీ పార్టీకి సంబంధించిన 62వ డివిజన్ కార్పొరేటర్ అలంపూర్ విజయలక్ష్మి 47వ బూత్‌లో 84వ బూతులో రెండు ఓట్లు ఉండటమే కాకుండా ఆయా డోర్ నెంబర్లపై గుర్తించినటువంటి దొంగ ఓట్లు పదుల సంఖ్యలో ఉండటం వాటిని గుర్తించి బోండాకి అందజేయడంతో కమిషనర్‌తో పాటు అక్కడ ఉన్నటువంటి అధికారులు అందరూ సమాధానము చెప్పలేక అయోమయానికి గురయ్యారు.

18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క పౌరుడి కి రాజ్యాంగం కల్పించినటువంటి హక్కు ప్రకారం ప్రతి ఒక్కరికి నూతన ఓటర్‌గా అవకాశం ఇవ్వాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ నాయకులకు రెండు ఓట్లు ఇస్తారా?.. అని ప్రశ్నించారు. వై నాట్ 175 అని జగన్ ఇందుకే చెప్తున్నారన్నారు. ఇదొక ఆర్గనైజింగ్ స్కాం అని, ఇప్పటికే అనేక మార్లు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేశామని, చర్యలు మాత్రం శూన్యమని బోండా ఉమామహేశ్వరావు అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, దెందుకూరి మురళీ కృష్ణంరాజు, కరణం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

### బూడిద అక్రమ రవాణా చేస్తూ కోట్లు కొల్లగొడుతున్నా..

# మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌పై మండిపడ్డ దేవినేని ఉమ




మైలవరం చైతన్యరథం: బూడిద అక్రమ రవాణాతో మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారని తెలుగుదేశం సీనియర్ నేత దేవినేని ఉమ మండిపడ్డారు. బూడిద అక్రమ రవాణాపై నిరసన తెలిపేందుకు బయల్దేరిన తెలుగుదేశం సీనియర్ నేత దేవినేని ఉమను.. పోలీసులు ఆయన నివాసం వద్దే అడ్డుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలోని నివాసం వద్ద నిలువరించడంతో ఉమ.. అక్కడే రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నంలో బూడిద అక్రమ రవాణాపై నిరసన వ్యక్తం చేసేందుకు.. బూడిద చెరువు వద్దకు జనసేన నాయకులతో కలిసి వెళ్లేందుకు.. దేవినేని ఉమ సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ముందస్తుగానే ఉమ ఇంటి వద్దకు చేరుకున్న పోలీసులు.. ఆయన్ని వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, తెలుగుదేశం, జనసేన శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఉమ.. నిరసన తెలపకుండా అడ్డుకునే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే వసంతకృష్ణ ప్రసాద్, మంత్రి జోగి రమేష్‌ల బూడిద దోపిడీని ఎండగడతామన్న భయంతోనే నిరసనలను అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "బూడిద అక్రమ రవాణాను ఆపాలి.. ప్రజారోగ్యాన్ని కాపాడాలి" అంటూ నినాదాలు చేస్తూ.. కార్యకర్తలతో కలిసి.. తన నివాసం నుంచి ర్యాలీగా ఉమ బయల్దేరారు.

# వైసీపీ పాలనలో అవినీతి, అక్రమ కేసులే అధికం

**- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ**



ఆళ్లగడ్డ చైతన్యరథం: వైసీపీ పాలనలో అవినీతి రౌడీయిజం అక్రమ కేసులతోనే నాలుగున్నర ఏళ్ల గడిచిందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం టిడిపి ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అహోబిలం గ్రామంలో గడప గడపలో ప్రజలతో మమేకమై ప్రజల కష్టనష్టాలను తెలుసుకొని వారికి భరోసా కల్పించారు.

రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జెండా గెలుపుకు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో కృషి చేస్తే నియోజకవర్గ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని సర్వనాశనం చేయడంతో పాటు అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వైసీపీని గద్దించడమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్నారు. ప్రజలకు సేవ చేయాలని ఆలోచన వారికి ఏమాత్రం లేదన్నారు. టిడిపి మళ్లీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అహోబిలం టీడీపీ నాయకులు పగడాల గంగాధర్, ఎంవిప్రసాద్, వీరభద్రుడు, నరేష్ బాలాచారి సుధాకర్ రెడ్డి, వేలంగి రాజీ, రామంజి ,బద్రి రమణ రాంబాబు, భోదనం పాములేటి, చిన్న ఆంజనేయులు, ధనుంజయ్, సురేష్, నరేష్ టిడిపి కార్యకర్తలు భూమా అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపటం ఖాయం..

**- టీడీపీ-జనసేన శ్రేణులు సమన్వయంతో ముందుకు వెళ్లాలి**

**- ఉమ్మడి అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తా**

**- మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు**

పల్నాడు (చైతన్యరథం): దుర్మార్గం వైసీపీ ప్రభుత్వాన్ని తుది ముట్టించేంతవరకు టీడీపీ జనసేన శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. తెలుగుదేశం జనసేన ఆత్మీయ సమావేశం వినుకొండ పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో గల వై కన్వర్షన్ హాల్లో నిర్వహించగా జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలను మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్తుకు టీడీపీ జనసేన కలిసి పనిచేస్తుందన్నారు. ఉమ్మడి అభ్యర్థుల విజయం దిశగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసే అరాచక వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. పల్నాడు జిల్లాలో ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకు తాను కృషి చేస్తానని జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. వైసిపి నాయకులు ఓటమి భయంతో టీడీపీ, జనసేన సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారని, కార్యకర్తలు జాగ్రత్తలు పాటించి ఓట్ల తొలగింపుపై దిష్టి సారించాలని కోరారు. వినుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు సమన్వయంతో కృషి చేయాలని, అందుకు అన్ని విధాల తన సహాయ సహకారాలు ఉంటాయని వెల్లడించండి. కష్టపడి పనిచేసిన జనసేన, టిడిపి కార్యకర్తలను గుర్తించి సమచిత స్థానం కల్పిస్తామని అన్నారు. జనసేన



పల్నాడు జిల్లా కార్యదర్శి శంకర్రావు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకు జనసైనికులు పనిచేస్తారని తెలిపారు. చిన్న చిన్న పొరపాట్లను సరిదిద్దుకొని సమన్వయంతో అందరం కలిసిమెలిసి పనిచేసే, వచ్చే ఎన్నికల్లో అరాచక వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు కృషి చేస్తామన్నారు. సమన్వయ కమిటీ కన్వీనర్ నాగశ్రీ మాట్లాడుతూ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులతో జనసేన సైనికులు సమన్వయం చేసుకొని ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో DLDA చైర్మన్ లగడపాటి వెంకటరావు ,షమీం ఖాన్, పెమ్మసాని నాగేశ్వరరావు, మాదినేని ఆంజనేయులు, దాసరి కోటేశ్వర రావు, గుంటూరు సాంబశివరావు, పఠాన్ ఆయుబ్ ఖాన్.,తిరుమల శెట్టి బాలయ్య,జరపాల గోవిందు నాయక్,మీసాల మురళి కృష్ణ యాదవ్,బచ్చు అంజి రెడ్డి,గాన్నమనేని వెంకయ్య, రాపర్ల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ దోపిడీ పాలనకు, ఓటు ద్వారా బుద్ధి చెప్పాలి

**- గిద్దలూరు టీడీపీ ఇన్ ఛార్జ్ ముత్తుముల**



గిద్దలూరు (చైతన్యరథం): రాష్ట్రంలో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలను దోచుకోవటమే పనిగా పెట్టుకున్న వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణంలోని 11వ వార్డులో పర్యటించిన అశోక్ రెడ్డి గారు వార్డులో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నిత్యావసర ధరలను, ఇసుక, సిమెంట్, బస్సు చార్జీలు, విద్యుత్ చార్జీలను పెంచి దోపిడీ పాలన కొనసాగిస్తూ తన ఖజానా నింపుకుంటున్నాడని, జగన్ అరాచక పాలనలో ప్రజలంతా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా సైకిల్ గుర్తు పై తమ ఓటు వేసి, వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు.

# యార్లగడ్డ అధ్వర్యంలో టీడీపీ-జనసేన ఆత్మీయ సమావేశం

**రాబోయే కాలంలో టీడీపీ-జనసేన కలిసి చేయబోయే కార్యక్రమాలపై చర్చ**



గన్నవరం (చైతన్యరథం): గన్నవరం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు, జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ చలమలశెట్టి రమేశ్‌బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం-జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం గన్నవరం మండలం దావాజి గూడెం ఎస్‌వీఆర్ కళ్యాణ మండపం నందు నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో రాబోయే కాలంలో టిడిపి-జనసేన కలిసి చేయబోయే కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ -జనసేన పార్టీ నాయకులు, జిల్లా నాయకులు ,నాలుగు మండలాల అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు ,అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మరోసారి సీఎం అయితే రాష్ట్రం బీహార్‌లా మారుతుంది

**అక్కడ జగన్ పోవాలి.. ధర్మవరంలో కేతిరెడ్డి పోవాలి**

**ఇదే లక్ష్యంగా టీడీపీ జనసేన కలిసి పనిచేస్తాయి**

**రెండు పార్టీల సమన్వయ కమిటీ సమావేశంలో పరిటాల శ్రీరామ్**

ధర్మవరం చైతన్యరథం: జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం మరో బీహార్ లాగా మారుతుందని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ, జనసేన నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్‌తో పాటు జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి, రెండు పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు ఉమ్మడిగా చేపట్టబోయే కార్యక్రమాల గురించి రెండు పార్టీల నాయకులు చర్చించుకున్నారు. ఇకనుంచి నియోజకవర్గంలో సమిష్టిగా ముందుకు వెళ్లాలని.. వైసీపీ ఓటమే లక్ష్యంగా పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టోలో పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాల గురించి ఒక నిర్ణయం తీసుకున్నారు. ఇకనుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫోటోతో ఉన్న మేనిఫెస్టో పత్రాలను రెండు పార్టీల నాయకులు ప్రజలకు అందజేసేలా నిర్ణయాలు



తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ చాలా రోజుల క్రితం కొంతమంది వచ్చి జనసేనతో పొత్తు పెట్టుకుంటే ఎలా ఉంటుందని అడిగారని... ప్రస్తుతం రాష్ట్రంలో ఒక దుర్మార్గుడి పాలన సాగుతోందని ఇలాంటి పాలనకు ముగింపు పలకాలంటే కలిసి వచ్చే అందరితో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిపారు ఆ తర్వాత పవన్ కళ్యాణ్ టీడీపీతో కలవడం పొత్తు ఖరారు కావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో జగన్ లాంటి దుర్మార్గునితో యుద్ధం జరుగుతున్నప్పుడు అందరం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మరోసారి ఇలాంటి పాలన వస్తే ఇబ్బందిపడేది ప్రజలేనని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని దీనివలన అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ యుద్ధంలో గెలవాలంటే సామ దాన దండోపాయాలు ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ధర్మవరంలో కూడా ఇలాంటి పాలనని కేతిరెడ్డి సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దౌర్జన్యాలు బెదిరింపులతో ఇక్కడ వ్యాపార వర్గాలు ఇబ్బంది పడుతున్నాయని అన్నారు. కేతిరెడ్డి పాలనకు ఎప్పుడెప్పుడు ముగింపు పలకాలన్న ఆలోచనలతో ప్రజలు ఉన్నారని ఇలాంటి వారికి మనం ధైర్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఇష్టానుసారం మద్యం తాగడం డబ్బు కోసం బెదిరించడం వంటి సంఘటనలకు పాల్పడుతున్నారన్నారు. మరోసారి జగన్ అధికారంలోకి వస్తే బీహార్ తరహాలో డబ్బు కోసం హత్యలు చేసే పరిస్థితి ఉంటుందన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే కేతిరెడ్డి పై చార్జి సీటు వేస్తామని ఈ నాలుగున్నరేళ్లలో ఆయన చేసిన అరాచకాలు దౌర్జన్యాలు గురించి అందులో సాక్షాలతో సహా ప్రచురిస్తామని చెప్పారు. ఈ పోరాటంలో జనసేన టిడిపి రెండు కలిసి వెళ్తాయని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇకనుంచి ధర్మవరంలో కేతిరెడ్డి ఓటమి

## ఏ మొహం పెట్టుకొని

# నేనే రాష్ట్రానికి కావాలంటున్నావు జగన్ రెడ్డి ?

దేశంలో నీయంత నీచమైన, సిగ్గు మాలిన పరిపాలన ఉందా జగన్ రెడ్డి? ఇంకా ఏ మొహం పెట్టుకొని నేనే రాష్ట్రానికి కావాలంటున్నావు జగన్ రెడ్డి? రావాలి -జగన్ అంటూ నినదించిన నోళ్లు నేడు పోవాలి జగన్ అంటూ జనం చేస్తున్న గర్జనలు నీ చెవ్వులకు వినిపించడం లేదా? రాష్ట్రానికి పట్టిన నీ పీడ వదిలించుకొనేందుకు ఎన్నికల కోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు ప్రజలు జగన్ రెడ్డి. మరోసారి నిన్ను భరించడానికి ప్రజలు సిద్ధంగా లేరు. జగన్‌రెడ్డి అనే ఐదు అడుగుల ఐదు అంగుళాల మనిషి గురించి ఎన్నికల ముందు వరకు చాలా మందికి తెలియదు. తండ్రి రాజశేఖరరెడ్డి బాటలోనే పరిపాలిస్తారని భ్రమించారు. ఏళ్ల తరబడి కాలికి బలపం కట్టుకుని ఆ యాత్రా ఈ యాత్రా అంటూ తిరుగుతున్న జగన్ ను జనం చూసి జాలిపడ్డారు. కానీ నీలో వున్న అసలైన అంతర్ముఖుడిని గుర్తిచలేక లేకపోయారు. దీంతో గంపలకొద్దీ ఓట్లు వేసి ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెట్టారు. ఆ తర్వాత తన విశ్వరూపాన్ని ప్రతి సందర్భంలోనూ జగన్‌రెడ్డి ప్రజలకు తెలియ చెపుతూనే ఉన్నారు. అర్థం చేసుకున్నవాళ్లు అవాక్కయ్యారు. అర్థంకాని వాళ్లతో పాటు వ్యక్తిగత ప్రయోజనాలు పొందుతున్న వాళ్లు మాత్రం కొందరు ఇంకా భజన చేస్తున్నారు. వేగంగా పురోగమిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వనాశనం అయిందని దేశవ్యాప్తంగా చెప్పుకొంటున్నారు. తన నావ మునుగు తున్నదని జగన్ రెడ్డి గుండెలు జారిపోతున్నాయి. దిక్కుతోచని స్థితిలో పడిపోయి దిక్కుమాలిన అబద్దాలతో జగనే రాష్ట్రానికి ఎందుకు అంటూ అధికారులతో, ప్రజాధనంతో భజన చేయించుకొంటున్నారు. ఓటమి భయం జగన్‌లో పెరుగుతున్నకొద్దీ అలవాట్కైన అబద్ధాలు చెప్పడం ఆయనలో శ్రుతి మించిపోతోంది. నాకు అధికారం ఇస్తే ఆంధ్రప్రదేశ్ అంతా అలికి ముగ్గులు పెడతానన్నజగన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ అస్తవ్యస్తం అయింది. అప్పులతో దివాళా అంచుకు చేరింది. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్లుగా ఎదో జనాన్ని ఉద్దరించినట్లు జగన్ రెడ్డి పచ్చి అబద్దాలకు తెగబడుతున్నారు.

పల్నాడు జిల్లా మాచర్ల వద్ద వరికపుడిశెల ఎత్తిపోతల పథకం పనులకు సిఎం జగన్ శంకుస్థాపన చేసిన అనంతరం సిఎం జగన్ బహిరంగ సభలో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలతో పాటు మహిళా సాధికారితకు కృషి చేశామని రూ.2 లక్షల 40 వేల కోట్లు అక్క చెల్లెమ్మల ఖాతాల్లో వేశామని, డీబీటీ నాన్‌డీబీటీ ద్వారా రూ.4లక్షల 10వేల కోట్లు అందించామని తన పరిపాలన అద్భుతం అని గొప్పలు చెప్పారు.మంచి జరిగితేనే ఓటేయండని చెప్పే ధైర్యం మాది. అన్ని వర్గాలకు మంచి చేశాం కాబట్టే ధైర్యంగా ఉన్నాం అని డబ్బా కొట్టుకున్నారు. చంద్రబాబుకు ప్రజల సంక్షేమం పట్టదు. చంద్రబాబు పాలనలో మోసాలు, వెన్నుపోటు, అబద్ధాలే. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఒక్కటైనా మంచి కార్యక్రమం చేపట్టలేదంటూ చంద్రబాబుపై విషం కక్కారు. గత తెలుగు దేశం, ఇప్పటి వైసిపి పాలనను బేరీజు వేసుకొని వచ్చే ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని జగన్ కోరారు. కానీ జనం బేరీజు వేసుకొనే రాక్షస పాలనకు గోరీ కట్టడానికి సిద్దంగా వున్నారు జగన్. ఒక్కచాన్సు ఇవ్వండి అని నీ వేడుకోళ్ళకు ఆకర్షితులై ప్రజలు ఒకసారి మోసపోయ్యారు. ఆత్మ ద్రోహానికి, అబద్దాలకు అలవాటు పడిన జగన్ రెడ్డి మళ్లి రాష్ట్రానికి నేనే కావాలంటూ అంటూ వేడు కోళ్లు మొదలు పెట్టారు. ప్రజలు నమ్మి అద్భుతమైన అధికారం ఇస్తే ఏమి మహాద్భుతాలు చేశారని రాష్ట్రానికి మళ్ళి జగన్ కావాలి జగన్ రెడ్డి? అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, రాష్ట్రం కోలు కోలేని విధంగా నాశనం చేసినందుకు మళ్ళీ జగన్ కావాలా? మళ్ళీ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి? చెప్పగలవా జగన్ రెడ్డి?

రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి పెడరెక్కలు విరిసేందుకు రాష్ట్రానికి మళ్ళీజగనే కావాలా? సొంత ఎజెండా, స్వప్రయోజనాల కోసం ప్రజల,రాష్ట్ర ప్రయోజనాలను కేంద్ర పెద్దల పాదాల వద్ద తాకట్టు పెట్టి సాష్టాంగ పడినందుకు మళ్ళిజగనే కావాలన్నా? ప్రత్యేక హోదావస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయని, హోదా తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని,కేంద్రం మెడలు వంచి హోదా తెస్తానని ప్రజలను యువతను మోసం చేసి అధికారంలోకి వచ్చిసీబీఐ కేసులకు భయపడి ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టి మోడీ కాళ్ళు మొక్కినందుకు మళ్ళి జగనే కావాలన్నా? రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి రాజధాని అమరావతిని, పోలవరాన్నిపాడు పెట్టి నందుకు మళ్ళి జగనే కావాలన్నా? దుగరాజపట్నం పోర్టు, పెట్రో కారిడార్, పరిశ్రమలు ఏర్పాటు, విశాఖ-చెన్నై కారిడార్, అంతర్జాతీయ విమానాశ్రయాలు, మెట్రోరైళ్లు సాధించడానికి కృషి చెయ్యకుండా కేంద్రానికి భజన చేసినందుకు మళ్ళి జగన్ కావాలన్నా? అభివృద్ధిలో టాప్-5లో ఉన్నఆంధ్రప్రదేశ్ ఇప్పుడు 15 స్థానానికి చేర్చినందుకు, కడప లో ఉక్కు పరిశ్రమ సాధ్యం కాదని కేంద్రం చెప్పినా మోడీ కాళ్ళ మొక్కేందుకే తపన పడినందుకు జగనే కావాలన్నా?, రాయలసీమను ఎండబెట్టే విధంగా కర్ణాటక ఎగువభద్ర ప్రాజెక్టు నిర్మాణంతో సీమ ఎడారి కాబోతున్నా,విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేసే ప్రయత్నం ఆపకపోయినా, రైల్వే జోన్ ఆతీ గతి లేకపోయినా కేంద్రానికి ఊడిగం చేసేందుకు మళ్ళి జగన్ కావాలన్నా?అన్ని విధాలా రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న కేంద్రాన్ని ప్రశ్నించకుండా రాజీ పడి మోకరిల్లి రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెడుతూ మీ స్వార్థ ప్రయోజనాల కోసం ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్‌ను కేంద్రానికి తాకట్టు పెట్టేందుకు మళ్ళి జగనే కావాలన్నా? మోడీకి మోకరిల్లుతూ వివేకా హత్య కేసులో సోదరుడు అవినాశ్‌రెడ్డిని అరెస్టు చేయకుండా కాపాడుకునేందుకు మళ్ళి జగన్ కావాలన్నా? తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఏపీ ప్రతిష్ట మంట కలుపుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసేందుకు మళ్ళి జగన్ కావాలన్నా? రాష్ట్ర సంపద, గంగవరం, కృష్ణ పట్నం పోర్టులు అదానీ, అంబానీల పరం చేసేందుకు మళ్ళీ జగనే కావాలన్నా?

నాలుగున్నరేళ్ల తన దరిద్రపు పాలనను చూసి జగన్ రెడ్డి మురిసి పోవడం చూస్తుంటే గురివింద తన అందాన్ని చూసి తానె గొప్పగా వర్ణించుకొన్నట్లు వుంది. మరి మీ పరిపాలన అంత అద్భుతం అయితే బటన్ నొక్కుడు బహిరంగసభల్లో జగన్ రెడ్డి నోరు తెరవగానే జనం గోడలు దూకి ఎందుకు పారిపోతున్నారు? ముఖ్యమంత్రి సభలకు తీసుకు వస్తున్న జనం మధ్యలో వెళ్లిపోకుండా పోలీసులను కాపలా పెట్టుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వస్తుంది జగన్ రెడ్డి? మీ సభలకు డ్వాక్రా సంఘాల మహిళలను,పింఛను దారులను బెదిరించి ఎందుకు తీసుకు రావాల్సివస్తుంది? ప్రజలకు మంచి పనులు చేస్తున్న ప్రభుత్వం అని చెప్పుకొంటున్న జగన్మోహన్ రెడ్డి ఆ మంచి పనులు అంటే ఏమిటో ఒక్కటి చెప్పగలరా? ముఖ్యమంత్రిగా జనంలోకి పోవాలంటే కిలోమీటర్లు కొద్దీ బారికేడ్లు నిర్మించుకొని, పరదాలు కట్టుకొని ఎందుకు ప్రజల్లోకి పోవాల్సివస్తుంది జగన్ రెడ్డి? వేలమంది పోలీసులను నియమించుకొని ఎందుకు వెళ్లాల్సి వస్తుంది? మీ పర్యటన వున్నచోట్ల రెండు రోజులు ముందే షాపులు ఎందుకు మూయిస్తున్నారు జగన్ రెడ్డి? ఎవరు చెయ్యని విధంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాం అని చెప్పారు. కానీ గడప లోపలే మీ భోగమంతా అని అర్థం అయింది ప్రజలకు. ఎన్నో కార్యక్రమాలు చేస్తే, పరిపాలన అద్భుతం అయితే గడప, గడపలో ఎందుకు ఛీ కొట్టారు జగన్ రెడ్డి? మీ పరిపాలన అద్భుతం అయితే మీ సాధికారత బస్సు యాత్రలు జనం లేక ఎందుకు వెల, వేల పోతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని పెళ్లగించి మాఫియా పాలన సాగిస్తున్నారు.ప్రజల తలరాతలు మారుస్తానని ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి అధికారం లోకి వచ్చిన జగన్ పరిపాలనపై నాలుగేళ్లు గడిచే సరికి ప్రజల భ్రమలు తొలగిపోయాయి. ప్రజాశ్రేయస్సు పట్టించుకోకుండా అరకొర జనాకర్షక పథకాలతో,ఓటు బ్యాంకు రాజకీయాలతో పబ్బం గడుపు కొంటున్నారు. నాలుగున్నరేళ్లు గాని రంకుశ, పాసిష్ఠ పాలనతో, అరాచకంతో రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్ రెడ్డి ఇంకా నన్నే నమ్మండి, నేనే రాష్ట్రానికి కావాలి అంటూ అధికారులతో జగన్ భజన చేయించుకోవడం సిగ్గుచేటు. పదే పదే చంద్రబాబుది వెన్నుపోటు అంటూ విమర్శిస్తున్న జగన్ రెడ్డి తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచింది మీరు కాదా? సోనియా గాంధీ తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డికి ముఖ్యమంత్రి పదవి ఇస్తే తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొనే వేలకోట్లు ప్రజాధనం దోపిడీ చేసి ముఖ్యమంత్రి పదవి ఇవ్వలేదని పార్టీ పెట్టి కాంగ్రెస్ పార్టీకి, సోనియా గాంధీకి వెన్ను పోటు పొడించింది మీరుకాదా? వెన్నుపోటుపై మాట్లాడే అర్హత వున్నాదా జగన్ రెడ్డి ? చంద్రబాబు పొత్తులు పెట్టుకొని వస్తున్నారని, తానూ మాత్రం ఎవరితో పొత్తులు పెట్టుకొను అన్నారు.కానీ అరాచకుడితో, రాక్షసుడు పొత్తు పెట్టుకోవడానికి ఎవరు ముందుకు వస్తారు జగన్ రెడ్డి?

నన్ను నమ్మండి ఒక్కచాన్సు ఇవ్వండని మీ వేడుకోళ్ళకు ప్రజలు ఒకసారి మోసపొయ్యి ఉండవచ్చు. కానీ అన్ని సార్లు ప్రజలను మోసం చెయ్యడం సాధ్యం కాదని గుర్తించండి. పాలనలో అన్నిరంగాల్లో విఫల మై రాష్ట్రాన్ని అధోగతి పాలుచేసి, అవినీతిని, వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి రాష్ట్రానికి జగనే ఎందుకు అంటూ ప్రచార సమ్మోహనాస్త్రాన్ని ప్రజలపై ప్రయోగించి వారి కళ్ళకు గంతలు కట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సమ స్యలతో సతమతం అవుతుంటే. రైతులను కరువు రక్కసి కబళిస్తుంటే జగన్ మాత్రం అంతా బ్రమ్మాండ మంటూ గొప్పల ప్రకటనలతో పెద్ద ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు.కరువు విలయ తాండవం చేస్తున్నాకరువు కొంచెమే అంటూ జగన్ రెడ్డి భాధ్యాతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. ఇంటి పేరు కస్తూరి, ఇల్లంతా గబ్బిలాల కంపు అన్న చందంగా వుంది జగన్మోహన్ రెడ్డి పరిపాలన ఆయన పాలన ద్వారా రాష్ట్రాన్ని ఎంత గబ్బు పట్టించారో ప్రతి ఒక్కరికి కళ్ళకు కడుతున్నా ఏదో అద్భుతాలు చేసినట్లు సభల్లో డబ్బాకొట్టుకొన్నారు. మాటలు మాత్రం కోటలు దాటాయి తప్ప చేతలు మాత్రం గడప దాటడం లేదు. అడ్డ గోలుగా అబద్దాల చెబుతూ రాష్ట్రప్రజలను దగా చేస్తు న్నారు. అబద్దాన్నే పదే,పదే చెబితే అదే నిజమై పోతుందని గ్లోబెల్స్ నమ్మకం. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని జగన్ లక్ష్యంగా కనిపిస్తుంది. నేనున్నానంటూ అధికారంలోకి వచ్చి అన్నీ విధాలుగా రాష్ట్రాన్ని, ప్రజల్ని అధోగతి పాలుచేసి కూడా ఎంతో ఉద్దరించానని నమ్మించ డానికి నానా తంటాలు పడుతున్నారు. జగన్ పరిపా లన బ్రహ్మాండం అయితే ముఖ్యమంత్రి జగనరెడ్డి సభల కు జన సమీకరణకు అధికారులు,అధికారపార్టీ నాయ కులు ఎందుకు చెమట ఒడుస్తున్నారు?వందలాది ఆర్టీ సీ బస్సులు, ప్రవేటు స్కూళ్లకు సెలవులు ప్రకటించి స్కూలు బస్సులు పంపించి, డ్వాక్రా సంఘాల మహి ళలను, పింఛనుదార్లను బెదిరించి వేలాది మందిని ఎందుకు తరలించాల్సి వస్తుంది? సభలకు వచ్చిన వారు సభ ప్రారంభం కాగానే బారీ కేడ్లు దూకి పారిపోవడం, కొందరు బయటికి వెళ్లకుండా పోలీసులు కాపాలా కాయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆత్మపరిశీలన చేసుకోండి జగన్ రెడ్డి? కావునా ఇంకా ఏ మొహం పెట్టుకొని నేనే రాష్ట్రానికి కావాలంటున్నావు జగన్ రెడ్డి? రావాలి-జగన్ అంటూ నినదించిన నోళ్లు నేడు పోవాలి జగన్ అంటూ జనం చేస్తున్న గర్జనలు వినండి.

# టీడీపీ... జనసేన కలయిక విజయానికి నాంది

**- వైసీపీని అధికార కుర్చీ నుంచి దించేద్దాం**

**- కలిసి పోరాడుదాం... అధికారంలోకి వద్దాం**

**- టీడీపీ జనసేన కార్యకర్తలకు అండగా ఉంటా..**

**- మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు**




ఉదయగిరి (చైతన్యరథం): టీడీపీ... జనసేన కలయిక విజయానికి నాంది అని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు అన్నారు. వింజమూరు మండల కేంద్రంలోని ఎస్వీ కళ్యాణ మండపంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం మాజీ శాసన సభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు అధ్యర్యంలో నిర్వహించారు. అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని కుర్చీ నుంచి దింపేందుకు కలిసి పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీ నేతలు బొల్లినేని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బొల్లినేని, మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామి రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల్ బాబు యాదవ్, పరిశీలకులు వికాస్ హరికృష్ణ, జనసేన నాయకులు నియోజకవర్గ పరిశీలకులు కొట్టే వెంకటేశ్వర్లు, కాశీ రావు జిల్లా కార్యదర్శి రవీంద్రలు మాట్లడుతూ వైసీపీని గద్దె దింపడమే లక్ష్యంగా ఏకతాటిపై సాగుదామని ఉదయగిరి నియోజకవర్గంలో టీడీపీ, జనసేన జెండా ఎగరేద్దామని పిలుపునిచ్చారు. జెండాలు వేరైనా అజెండా ఒక్కటేనని స్పష్టం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేనాని పవన కల్యాణ్ సారథ్యంలో రూపొందించిన 11 అంశాల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ నెల 20 నుంచి ఉమ్మడిగా ప్రజల్లోకి వెళ్లేవిధంగా కార్యాచరణ రూపొందించారు. టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని, వైసీపీ అవినీతిని, ప్రజలకు చేసిన మోసాలను ఎండగడదామని తీర్మానించారు. సోషల్ మీడియా ద్వారా వైసీపీ సృష్టిస్తున్న అపోహలు, మతాలు, పార్టీల మధ్య దురుద్దేశంతో రేకెత్తిస్తున్న విద్వేషాలను తిప్పికొడతామని, అక్రమ కేసులను ఎదుర్కొనేందుకు రెండు పార్టీల తరపున న్యాయవాదులను సమన్వయం చేసుకొని ముందుకు వెళతామన్నారు. తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీల కలయిన విజయానికి నాందన్నారు. జగన్ అరాచక పాలనపై కలిసి పోరాడి వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు. ఒక రాక్షసుడిపై టీడీపీ - జనసేన కలిపి చేస్తున్న యుద్ధమన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం నాశనమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడి 40 ఏళ్ల అనుభవాన్ని, పవన్ కల్యాణ ఆలోచనలను ముందుకు తీసుకువెళతామన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో వచ్చే ఎన్నికల్లో గెలవలేక, ఎలాగైనా నెగ్గాలన్న దుర్బుతితో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ విధంగా చేస్తున్నారని ఆరోపించారు. ఓటర్ల లిస్టు డెటా ఒక ప్రైవేటు కన్సల్టెన్సీకి ఎలా వెళ్లిందని ప్రశ్నించారు. వాలంటీర్ల ద్వారా కాదా ఇదంతా జరిగిందని అనుమానం వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాల్లో తప్పులు జరగకపోతే బిఎల్‌ఓలు కానీ, బిఎల్‌ఎలు కానీ ఇంతా శ్రమించాల్సిన అవసరం లేదన్నారు. ఓటు అనేది ప్రజల హక్కుని, అటువంటి దానిని వైకాపా వారు హరించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇవ్వన్నీ సరి చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తమై ఓటు ఉందో లేదో చూసుకోవాలని కోరారు.

### డంపు యార్డ్ నుండి వెలువడుతున్న

# పొగ నుండి పేద ప్రజలు ప్రాణాలు కాపాడండి..!

- మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోక పోవడం గమనార్హం
- ఆసుపత్రుల నుండి వచ్చే సర్జికల్ వేస్టులను గుట్టు చప్పుడు కాకుండా తీసుకొచ్చి వేస్తున్న వైనం
- 56 వేల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించేందుకు రూ.5.50కోట్లు విడుదల చేశారని చెబుతున్న అధికారులు
- ఆసుపత్రి స్థాయిని బట్టి పెద్ద మొత్తంలోనే వసూలు చేస్తున్నారని వినిపిస్తున్న ఆరోపణలు
- రెక్కాడితే గాని డొక్కాడని హరిజన ప్రజల దీనస్థితి.. పొగతో ప్రాణాలు పోతున్నాయంటూ ఆవేదన
- మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి




**నంద్యాల (చైతన్యరథం):** మున్సిపల్ డంప్ యార్డ్ నుండి వెలుపడే పొగతో పాటు, పక్కనే ఉన్న స్మశాన వాటికలో శవాలను దహనం చేస్తుండడంతో వాటి నుండి వచ్చే పొగతో పివి నగర్ హరిజనవాడ లోని పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని భీమవరం రాస్తా లోని మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్‌ను మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి సందర్శించారు. అనంతరం పీవీ నగర్, హరిజనవాడ ప్రజలను కలిసి డంపింగ్ యార్డ్ నుంచి వెలువడే పొగ అనర్థాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ..గత ఆరు నెలలుగా మున్సిపల్ డంపింగ్ యార్డ్ నుండి వెలువడుతున్న పొగ తో పివి నగర్ ప్రజలు తీవ్ర అనారోగ్య గురువు తున్నారని మున్సిపల్ కమిషనర్, చైర్మన్ మరియు శానిటేషన్ అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడం అందరికీ తెలిసిన విషయమే.. నంద్యాల పట్టణ శివారులోని భీమవరం వెళ్లే దారిలో ఉన్న మున్సిపల్ డంపింగ్ యార్డ్ కు నంద్యాల లోని కొన్ని ఆసుపత్రుల నుంచి సర్జికల్ వేస్ట్ ట్రాక్టర్ల ద్వారా గుట్టు చప్పుడు కాకుండా క్రింది భాగంలో సర్జికల్ వేస్ట్ ను తీసుకొస్తూ, వాటిపై చెత్తా చెదారాన్ని తీసుకొస్తూ, సర్జికల్ వేస్ట్‌ను చెత్తతో కాల్చడం వల్ల వచ్చే పొగతో కొందరు అనారోగ్యాల పాలవుతున్నారు. సర్జికల్ వేస్ట్ అంటే ఆసుపత్రుల్లో నుంచి వచ్చే సూదులు, గ్లౌజ్, మాస్క్,కాటన్, సెలైన్ బాటిల్స్, ఆపరేషన్ చేసి తొలగించిన పదార్థాలు, టాబ్లెట్స్, సిరప్ లు ప్లాస్టిక్ కవర్లలో చుట్టి వస్తున్నాయి. ప్రభుత్వ నిభందనల మేరకు ప్రతి ఆసుపత్రిలో రోజు వచ్చే సర్జికల్ వేస్ట్ ను పోల్యూషన్ బోర్డ్ కు సంభందించిన వాహనం లో సేకరించి ఏ రోజుకు ఆ రోజు సర్జికల్ వేస్ట్ ను కాల్చిపడేయాలనే నిబంధన వుంది. కాని నంద్యాలలో కొన్ని ఆసుపత్రుల నుంచి సర్జికల్ వేస్ట్ ప్రతి రోజూ ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు చేరుతోంది. అయితే ఈ మున్సిపల్ డంపింగ్ యార్డు సుమారు 14 ఎకరాల విస్తీర్ణంలో వుంది. డంపు యార్డ్ పూర్తిగా నిండిపోవడంతో చెత్త ను తొలగించడానికి 56 వేల మెట్రిక్ టన్నులు ను తొలగించేందుకు ప్రభుత్వం దాదాపు 5.50 కోట్లను విడుదల చేసినట్లు అధికారులు చెప్పుకొస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే గడువు ముగిసినట్టు తెలుస్తోంది. ఇంతలో ఏమి అయిందో ఏమో గాని నాటి నుంచి నేటి వరకు చెత్త తరలించే సూచనలు కనిపించలేదు.

లోగుట్టు పెరమాల్లకు ఎరుక అన్న చందంగా డంపింగ్ యార్డులో ఈ తతంగమంతా నడుస్తుంది. కొన్ని ఆసుపత్రుల వద్ద చెత్త పన్నుతో పాటు ఆసుపత్రి స్థాయిని బట్టి ప్రతి నెల 1000, 2000, 3000 ఇంకా పెద్ద,పెద్ద ఆసుపత్రుల వద్ద పెద్ద మొత్తంలో తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బులు తీసుకుంటారు తప్ప బిల్లులు కూడా ఇవ్వరని కొందరు ఆరోపిస్తున్నారు. కొందరు చెత్త పన్ను తో పాటు సర్జికల్ వేస్ట్‌కు అదనంగా చెల్లిస్తామని బహిరంగంగా చెప్పలేమనిచెబుతున్నారు. డంపింగ్ యార్డ్ కు సర్జికల్ వేస్ట్ రావడంలో తప్పు ఆసుపత్రుల యాజమాన్యాలదా..? అధికారులదా..? మరియు సిబ్బందిదా. ? తేల్చాల్సి ఉంది. అదేవిధంగా డంపు యార్డులో వైద్య పదార్థాలకు నిప్పు పెట్టడంతో అందులో నుండి వెలబడే పొగ వల్ల డంప్ యార్డు కు సమీపంగా ఉన్న పివి నగర్ ప్రజలు ఆయాసం ఉబ్బసం శ్వాస కోసం తీవ్ర అనారోగ్య పాలవుతూన్నారు. ప్రధానంగా మున్సిపల్ డంప్యార్డు పొగ సమస్యను ఒకటవ వార్డు కౌన్సిలర్ పిచ్చికె నాగార్జున మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అదేవిధంగా అనేకసార్లు డంప్ యార్డ్ దగ్గర పీవీ నగర్ ప్రజలు డంప్ యార్డ్ ను ఇక్కడి నుండి తొలగించాలని అనేకసార్లు నిరసన తెలియజేశారు. ప్రతిరోజు డంపు యార్డ్ నుండి వెలువడే పొగతో పివి నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపాల్సిన మున్సిపల్ అధికారులు పీవీ నగర్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అంతేకాకుండా డంప్ యార్డ్ నుండి వెలుపడే పొగ పివి నగర్, హరిజనవాడ, బయటిపేట, నీలి వీధి, సంజీవనగర్, గాంధీ చౌక్, జగజ్జనని నగర్, ఆత్మకూరు బస్టాండ్, ఫారుక్ నగర్, తదితర ప్రాంతాలలో ఈ పొగ వ్యాపిస్తున్నది. ముఖ్యంగా పివి నగర్ హరిజనవాడ ప్రాంతాల లో నివసించే ప్రజలు రెక్కాడితే తే గాని డొక్కాడని పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు మున్సిపల్ డంప్ యార్డ్ నుండి వెలుపడే పొగతో పాటు, పక్కనే ఉన్న స్మశాన వాటికలో శవాలను దహనం చేస్తుండడంతో వాటి నుండి వచ్చే పోగతో పివి నగర్ హరిజనవాడ లోని పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకోవాలని,ఈ విషయం గురించి కలెక్టర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేసారు. ఈ డంపు యాడ్ నుండి వచ్చే పొగతో తమ ప్రాణాలు పోతున్నాయని, కాపాడమంటూ ప్రజల అధికారులు వేడుకుంటున్నారు. అలాగే 1 వార్డ్ హరిజన వాడ లో టీడీపీ ప్రభుత్వం లో 80% పూర్తి అయిన వాటర్ ట్యాంక్ వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అయిన ఇంకా పూర్తి చేయకుండా అలానే పెండింగ్ లో ఉంచడం, హరిజన వాడాలో మురుగు దొడ్లకి కనీస వసతులు లేవు, బోరింగ్ పనిచేయడం లేదు అని ప్రజలు బ్రహ్మానంద రెడ్డి కి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీవీనగర్, హరిజనవాడ ప్రజలు, మహిళలు, కౌన్సిలర్స్ నాగార్జున, ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి, ముడియం కొండా రెడ్డి,మారం వినయ్ కుమార్,రాంపల్లె రామి రెడ్డి, పీవీ నగర్ మధు బాబు, మడ్డికేర కైలాష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

---

### తెలుగుదేశం పార్టీలో

## 200 కుటుంబాల భారీ చేరిక

- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో



**నెల్లూరు (చైతన్యరథం):** రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్, చంద్రబాబు నగర్, గాజువాక, వై.ఎస్.ఆర్. నగర్ మరియు శ్రామిక నగర్ కు చెందిన 200 కుటుంబాలు నేడు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఈ కష్టకాలంలో ఎంతోమంది ముందుకు విచ్చేసి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. ఈ కష్టకాలంలో తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడు, నాకు అండగా ఉన్న ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో అండగా ఉంటా ఆయన అన్నారు.

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రజలందరికి మనవి చేస్తున్నా, వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి, నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుల్జార్ బేగం, లత, సమీరా, రుక్మిణి, ఝాన్సీ, వెంకటేష్, రాజు, వసంతమ్మ, జ్యోతి, దుర్గ, మురగ, మస్తానయ్య, సుబహాని, ఫాతిమ తదితరులు పాల్గొన్నారు.

---

### రాష్ట్ర ప్రజల రక్షణ కోసం,

## రాక్షస పాలన అంతమొందించడానికి ఇరుపక్షాలు ఏకమయ్యాయి

- నియోజకవర్గ టీడీపీ, జనసేన ఆత్మీయ సమావేశంలో బండారు సత్యానందరావు, బండారు శ్రీనివాస్



**కొత్తపేట (చైతన్యరథం):** జగన్ రాక్షస పాలన అంతమొందించి రాష్ట్ర ప్రజలను రక్షించడం కోసమే తెలుగుదేశం, జనసేన ఇరుపార్టీలు ఏకమయ్యాయని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ, జనసేనపార్టీ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. **ఈసందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ..** జగన్ పాలనలో ప్రజలు చాలా నష్టపోయారని వారి ఆదుకోవడం కోసం, వైసీపీ నాయకుల అవినీతి, అక్రమాలకు బలైన వారికి అండగా వుంటూ ప్రజల తరుపున తెలుగుదేశం, జనసేన పార్టీలు కలసి పోరాటం చెయ్యాలని పిలుపునిచ్చారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను, ప్రతిపక్ష పార్టీలపై అధికార పార్టీ చేస్తున్న ఆగడాలను చూసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎటువంటి పదవులూ ఆశించకుండా టీడీపీతో కలసి పోటీ చేస్తామని ప్రకటించారని అన్నారు. అదేవిధంగా స్థానికంగా కలసి మెలసి అధికార పార్టీ అవినీతి, ఆగడాలపై పోరాటం చేద్దామని తెలిపారు.

**జనసేన ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ..** మా జనసైనికులు కొంచెం ఆవేశంతో వున్నా అనుభవం కలిగిన తెలుగుదేశంపార్టీ నాయకులు సంయమనం పాటిస్తూ ఏవిధమైన పొరపత్యాలు రాకుండా ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనను అంతమొందించే వరకూ పోరాడదామని పిలుపునిచ్చారు. అలాగే తెలుగుదేశం, జనసేన పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఇరుపక్షాల ఉమ్మడి కార్యాచరణతో కలసిమెలసి పనిచేస్తామని, ఉమ్మడి ప్రభుతాన్ని తెచ్చుకోవడం పనిచేస్తామని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలోవాసిరెడ్డి రాంబాబు, ఆకుల రామకృష్ణ, శోడిశెట్టి చంద్రశేఖర్, తాళ్ల డేవిడ్ లలో పాటు తెలుగుదేశం, జనసేన పార్టీల సమన్వయ కమిటీ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారెంటీ ప్రచార కార్యక్రమం

**ఆదోని (చైతన్యరథం) :** బైచిగేరి గ్రామం నందు– బాబు షూరిటీ –భవిష్యత్తు గ్యారెంటీ,కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్ కి గ్యారెంటీ బాబు షూరిటీ కరపత్రాలను,బాండ్‌లను టిడిపి ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు అందించారు. స్థానికులతో కలసి ప్రజావేదిక సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, రేపు బాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి – సంక్షేమాల గురించి



వారికి వివరించారు.నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తిని మరింత వేగంగా పెంచండి

- ఆడారి కిషోర్ కుమార్ కు అచ్చెన్నాయుడు ప్రోత్సాహం
- సేవ్ డెమోక్రసీ సదస్సులను అన్ని జిల్లాల్లోనూ విస్తారిద్దాం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు పిలుపు




**విజయవాడ (చైతన్యరథం) :** సేవ్ డెమోక్రసీ పేరిట తెలుగు దేశం పార్టీ యువ నేత ఆడారి కిషోర్ కుమార్ కల్గిస్తున్న ఉద్యమ స్ఫూర్తిని మరింత వేగంగా కొనసాగించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు పిలుపు నిచ్చారు. గురువారం టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో నాయకులు, యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆడారి కిషోర్ కుమార్ చేపట్టిన ఉద్యమం ద్వారా ఎందరో నాయకులు, క్యాడర్ స్ఫూర్తి పొందుతున్నారన్నారు. గ్రామ స్థాయి లో యువత మంచి అవగాహన తో ఉన్నారని, వాళ్లందరికి ఒక మార్గ నిర్దేశం అవసరం అన్నారు. ఒక సామాన్య కార్యకర్తగా గల్లీ నుంచి ఢిల్లీ వరకూ ఎంతో సాహసోపేత ఉద్యమాలు చేశారన్నారు. రానున్న కాలం లో టీడీపీ క్యాడర్ మరింత ఉత్సాహంగా పని చేసేందుకు కిషోర్ కు తగిన ప్రాతినిధ్యం కల్పించడం జరుగుతుంది అన్నారు.

**ఆడారి కిషోర్ కుమార్ మాట్లాడుతూ..** గ్రామ స్థాయిలో ప్రజలను చైతన్యం కల్గించేందుకు మిషన్ కర్షక దేవో భవ ప్రాజెక్ట్ ద్వారా రైతులు పడుతున్న కష్టాలను, ఇబ్బందులను తెలియ చేస్తున్నాం అన్నారు. విద్యార్థులకు సమాజం పట్ల భాధ్యత వివరిస్తున్నమన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ సమయంలో విమాన యానం లో నిరసన తెలిపామన్నారు. సేవ్ డెమోక్రసీ పేరిట అన్ని జిల్లా ల్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. అన్ని పార్టీల వారిని, విద్యార్థులను భాగస్వాములను చేస్తున్నా నన్నారు. త్వరలోనే నర్సీపట్నం లో సేవ్ డెమోక్రసీ పేరిట డెమోక్రసీ ఇన్ డేంజర్ రౌండ్ టేబుల్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

ఈ సమావేశం లో తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి, ఆలూరి రాజేష్, తెలుగు యువత రాష్ట్ర అదికార ప్రతినిది బండారు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వైసీపీ ప్రభుత్వం

- టీడీపీ ఇంచార్జి మాదినేని ఉమామహేశ్వర నాయుడు

**కళ్యాణదుర్గం (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ రాష్ట్రంలో ప్రజా స్వామ్యాన్ని పూర్తిగా ఖూనీ చేశారని కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు విమర్శించారు. 16 న అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం పట్టణంలోని టిడిపి క్యాంప్ కార్యాలయంలో టీడీపీ–జనసేన సమన్వయ సమావేశం రెండవసారి నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రజా అవసరాలు పూర్తిగా కనుమరుగైపోయాయని, ప్రజా దోపిడీనే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తూ యథేచ్ఛగా పరిపాలన కొనసా గిస్తున్నారని ఆరోపించారు ఇటువంటి వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలే బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇకనుంచి టిడిపి జనసేన సమన్వయంగా పనిచేస్తూ వైసీపీ ప్రభుత్వం పై వ్యతిరేక పోరాటాలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని పిలుపు నిచ్చా రు. ఈ కార్యక్రమానికి జనసేన జిల్లా అధ్యక్షుడు వరుణ్, కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ రాజేష్, టీడీపీ నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో రాక్షస పాలనను .. అంతమొందించాలంటే తెదేపా, జనసేన కలిసికట్టుగా పని చేయాలి

- ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట (చైతన్యరథం):** రాష్ట్ర టిడిపి, జనసేన నాయకత్వం ఆదేశాల మేరకు జగ్గయ్యపేట పట్టణంలో ఎస్.వి.వి.ఎస్ (కొత్త వెంకటేశ్వర స్వామి) వారి కళ్యాణ మండపం నందు టిడిపి జనసేన సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇరు పార్టీల సమన్వయ కమిటీ సభ్యులతో కలిసి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, రాష్ట్ర అంగన్వాడి సాధికార కమిటీ అధ్యక్షురాలు ఆచంట సునీత , ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బాడీస మురళీకృష్ణ, జిల్లా సమన్వయకర్త ఈమని కిషోర్ పాల్గొన్నారు.

**ఈ సందర్భంగాపెద్దలు రఘురామ్, తాతయ్య మాట్లాడుతూ..**
ఇరు పార్టీల కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి సమన్వయంతో నిర్వహించాలని కోరారు. నాలుగున్నర ఏళ్ల వైకాపా పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని విమర్శించారు.
అధికార పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపినా కేసులు



పెట్టి జైల్లకు పంపిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎన్నికల ప్రణాళికను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని కోరారు. ఇరు పార్టీల కూటమికి 175 అసెంబ్లీ స్థానాల్లో విజయం ఖాయమన్నారు.

**ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, జనసేన నాయకులు మాట్లాడుతూ..**
నియోజకవర్గంలో ఇరు పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తే విజయం తధ్యమన్నారు. ఇరు పార్టీల ప్రధాన నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకోవాలని కోరారు. పవన్ కళ్యాణ్ గారు రాష్ట్రం బాగుండాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీతో పొత్తు ప్రకటించారని ఆ విషయాన్ని అందరూ గుర్తుంచుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొప్పవరంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన నల్లమిల్లి

- బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం



**కొప్పవరం (చైతన్యరథం):** అనపర్తి మండలం కొప్పవరంలో "బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం కొప్పవరం హరిజనపేటలో టీడీపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఇంటింటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ – జనసేన ఉమ్మడిగా రాబోయే ఎన్నికలలో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా మినీ మేనిఫెస్టో ద్వారా ప్రకటించిన "బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ" పథకాల ద్వారా లబ్ధిని వివరిస్తూ, రాబోయే ఎన్నికల తెలుగుదేశం – జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ బాండ్ ను అందచేస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కొప్పవరం గ్రామ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దత్తుడు శ్రీను, తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి వెంకటరామారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సూర్యప్రకాష్,రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీను,గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరామారెడ్డి, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి, కర్రి శ్రీనివాసరెడ్డి,మండల పార్టీ తెలుగు యువత అధ్యక్షులు, బూత్ ఇంచార్జ్ అశోక్ రెడ్డి,భాస్కరరెడ్డి,గ్రామ నాయకులు పాల్గోన్నారు.

# పి.గన్నవరం మండల పరిషత్ ఎన్నికల్లో టీడీపీ - జనసేన పార్టీల విజయం

- అధ్యక్ష , ఉపాధ్యక్ష పదవులు కైవసం



**పి. గన్నవరం (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగుదేశం–జనసేన పార్టీల నేతలు సమన్వయంగా దూసుకుపోతున్నారు. వైసీపీని గద్దె దించడమే లక్ష్యంగా ఉమ్మడి ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో కోనసీమ జిల్లా పి. గన్నవరంలో జరిగిన మండల పరిషత్ ఎన్నికల్లో టీడీపీ–జనసేన పార్టీలు విజయం సాధించి.. అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులను కైవసం చేసుకున్నాయి. కోనసీమ జిల్లా పి.గన్నవరం మండల పరిషత్ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలుర్టీ విజయం సాధించాయి. అధ్యక్ష పదవిని జనసేన, ఉపాధ్యక్ష పదవిని తెలుగుదేశం కైవసం చేసుకున్నాయి. అధికారికంగా పొత్తు ప్రకటించిన తర్వా త జరిగిన తొలి ఎన్నికలు కావటంతో.. పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. రెండు సంవత్సరాల క్రితం జరిగిన పరిషత్తు ఎన్నికలలో ఈ రెండు (టీడీపీ–జనసేన) పార్టీలు పరస్పర అవగాహనతో పోటీ చేశాయి. మొదటి రెండు సంవత్సరాలు మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులను తెలుగుదేశం పార్టీకిర్టీ చెందిన ఎంపీటీసీలు అనుభవించారు.

జెంటిల్మెన్ ఒప్పందం ముగియడంతో వారు..ఆ పదవులకు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా తాజాగా జరిగిన ఎన్నికల్లో జనసేనకు చెందిన గనిశెట్టి నాగలక్ష్మి ఎంపీపీగా గెలుపొందగా.. తెలుగుదేశంకు చెం దిన చెల్లుబోయిన గంగాదేవి మండల పరిషత్ రెండవ ఉపాధ్యక్షురాలుగా విజయం సాధించారు. మండల పరిషత్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు మీడియాతో మాట్లాడుతూ.. తెలుగుదేశం– జనసేన పార్టీలు అధికారికంగా పొత్తు ప్రకటించిన తర్వా త జరిగిన తొలి ఎన్నికలు ఇవి. ఈ ఎన్నికల్లో టీడీపీ– జనసేనలు విజయం సాధించాయి. మండల పరిషత్ అధ్యక్ష పదవిని, ఉపాధ్యక్ష పదవిని కైవసం చేసుకోవటం మాకెంతో ఆనందంగా ఉంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా టీడీపీ–జనసేన పార్టీలుర్టీ తప్పక విజయం సాధిస్తాయి.

మళ్లీ ఈ రాష్ట్రానికి, ప్రజలకు మంచి రోజులు వస్తాయని గనిశెట్టి నాగలక్ష్మి, చెల్లుబోయిన గంగాదేవిలు అన్నారు. గతంలో జరిగిన మండల పరిషత్ ఎన్నికల్లోనూ టీడీపీ–జనసేన పార్టీలు కలిసే పోటీ చేశాయి. అప్పటికీ ఇంకా రాష్ట్ర స్థాయిలో పొత్తులు ఖరారు కాలేదు. అయినప్పటికీ ఈ రెండు పార్టీలు ఇక్కడ పరస్పర అవగాహనతో ముందుకు వెళ్లి, ఘన విజయం సాధించాయి. మొత్తం 22 ఎంపీటీసీ స్థానాలకు గాను.. తెలుగుదేశం పార్టీ ఏడు, జనసేన ఐదు స్థానాలను కైవసం చేసుకున్నాయి. వీటితో పాటు టీడీపీ–జనసేనలు బలపరిచిన బహుజన సమాజ్ పార్టీ ఒక స్థానంలో విజయం సాధించాయి. ఈ నేపథ్యంలో మొదటి, రెండు సంవత్సరాలు మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులను తెలుగుదేశంపార్టీకి చెందిన ఎంపీటీసీలు అనుభవించారు. తాజాగా జెంటిల్మెన్ ఒప్పందం ముగియడంతో వారు పదవులకు రాజీనామా చేశారు. దీంతో మళ్లీ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు తాజాగా ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో టీడీపీ–జనసేన పార్టీలు విజయం సాధించాయి.

# ప్రజల వైద్య రంగాన్ని గాలికి వదిలేసిన జగన్ ప్రభుత్వం

**- వైద్య ఖర్చుల కోసం అప్పులు చేస్తున్న ప్రజలు**
**- కళ్ళజోళ్ళ పంపిణీలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్**



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి రాష్ట్రంలో పేదల ఆరోగ్యాన్ని గాలికి వదిలేశాడని, కానీ మీడియాలో రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని అంతా తానే కాపాడుతున్నానని ప్రచారం మాత్రం చేసుకుంటున్నాడని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని జగన్ మోహన్రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. వైద్య ఖర్చుల కోసం ప్రజలు అప్పులు చేస్తూన్నారని అన్నారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని రాణిగారితోట ఐస్ ఫ్యాక్టరీ దగ్గర కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో గతంలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న 600 మందికి కళ్లజోళ్ళను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ అన్న క్యాంటీన్ను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొని అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం సంక్షేమం, సేవా కార్యక్రమాలు చేయడం లేకుండా ప్రచారానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని జగన్మోహన్రెడ్డి నిర్వీర్యం చేశారన్నారు. వెయ్యి రూపాయాలు దాటితే వైద్య ఖర్చులు అన్ని ప్రభుత్వమే భరిస్తోందని చెప్పిన జగన్ మోహన్రెడ్డి, ఆ పథకం ఎక్కడా అమలు కావడం లేదన్నారు. ప్రజలు వైద్య ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. ఆరోగ్య సురక్ష పేరుతో రోగులందరికి ఒక చోటకు చేర్చి వాలంటీర్లు ఫోటోలు తీసుకుంటున్నారే కాని వైద్య సేవలు అందించడం లేదన్నారు. కేవలం ప్రచారం చేసుకుంటూ ప్రజల ఆరోగ్యాన్ని అంతా తానే కాపాడానని ప్రతికల్లో పెద్ద ప్రకటనలు, హెరీర్డింగ్లు పెట్టి ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. మనం కష్టపడి సంపాదించుకున్న ఆస్తుల పత్రాలపై కూడా జగన్మోహన్రెడ్డి ఫోటోలు ముద్రించుకుని ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ హాయంలో ఉచిత నేత్ర వైద్య శిభిరం నిర్వహించి పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళజోళ్ళను సైతం అందించామని చెప్పారు. జగన్ ప్రభుత్వం సరఫరా చేసిన మద్యాన్ని తాగి రాష్ట్రంలో 5 లక్షల మంది చనిపోయారని కేంద్ర ప్రభుత్వం అధికారిక లెక్కలు చెబుతున్నాయన్నారు. కల్తీ, నిల్వ, పచ్చి సరుకును సరఫరా చేయడంతో మద్యాన్ని తాగిన వారి శరీరంలో అవయవాలు కుళ్ళిపోయి రిపోర్టుల్లో కనిపించడం లేదన్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు హాయంలో ప్రతి ఒక్కరికి నూటికి నూరు శాతం వైద్య సేవలు అందించేలా ఇదే ప్రాంతంలో వైద్య శిబిరం నిర్వహించామన్నారు. కంటి వైద్య శిబిరంతోపాటుగా క్యాన్సర్ వైద్య శిబిరం కూడా నిర్వహించామని, శిబిరానికి హాజరైన వారికి ఒక్క రూపాయి ఖర్చు కూడా లేకుండా చికిత్సలు, మందులు అందచేశామన్నారు. కొన్ని వేల మందికి కళ్ళజోళ్ళు, వందల మందికి ఉచితంగా రూ.30వేలకు పైగా ఖర్చు అయ్యే ఆపరేషన్లను ఉచితంగా చేశామన్నారు. కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ద్వారా నిత్యం వందల మందికి భోజనం పెడుతున్నారన్నారు. జగన్మోహన్రెడ్డి బటన్ నొక్కినా పథకాల లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదన్నారు. ప్రజలు ఇవన్ని గమనిస్తున్నారని, అవకాశం వచ్చినప్పుడు వారు తమ వ్యతిరేఖతను జగన్మోహన్రెడ్డికి చూపించడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రెండు నెలల క్రితం జరిగిన ఉచిత నేత్ర వైద్యశిబిరంలో గుర్తించిన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళను అందిస్తున్నామ్నారు. కరోనా సమయంలోనే కాకుండా అధికారంలో లేనప్పుడు కూడా ప్రజల మధ్యనే తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నియోజకవర్గంలో ఎల్లప్పుడు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ సేవ చేస్తున్నాడని అన్నారు. ప్రభుత్వం సురక్ష పథకం ద్వారా వైద్య సేవలు అందిస్తే తాము నిర్వహించే వైద్య శిబిరాలకు ఇంత మంది రోగులు ఎందుకు వస్తారని చెప్పారు .జగన్మోహన్రెడ్డి దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి అని, కాని తాను పేద వాడినని చెప్పుకుంటాడని అన్నారు. రాష్ట్రంలో ఏనాడు పేదల కొసం తన సొంత నిధులతో ఒక ఉచిత వైద్య శిబిరం కూడా జగన్మోహన్రెడ్డి నిర్వహించలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా గద్దె రామమోహన్ ను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో 17, 18వ డివిజన్ల అధ్యక్షులు రాయిరంగమ్మ, వేముల దుర్గారావు, మొకర ఆదిబాబు, పోలిపల్లి ముని, గోగుల రమేష్, మొకర రమణ, మైలమూరి పీరుబాబు, కొక్కెర తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఈ కలయిక

**- నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మొహమ్మద్ నసీర్**



**గుంటూరు (చైతన్యరథం) :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల ఆదేశానుసారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో టీడీపీ ఇన్చార్జ్ మొహమ్మద్ నసిర్ ఆధ్వర్యంలో టీడీపీ జనసేన పార్టీల సమావేశం నిర్వహించడం జరిగింది . రాబోయే రోజుల్లో ఇరు పార్టీలు కలిసి ప్రజల్లోకి వెళ్లే విధంగా భవిష్యత్ కార్యాచరణను చర్చించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన గుంటూరు తూర్పు సమాన్వయ కమిటీ ఇంచార్జి నేరెళ్ల సురేష్, టీడీపీ రాష్ట్ర నాయకులు దాసరి రాజా మాస్టర్, చిట్టబత్తిన శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్, జాగర్లమూడి శీను, జనసేన నాయకులు మార్కండేయులు, నాగవల్లితో పాటు టీడీపీ – జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎన్నికలకు వెళ్ళబోతున్నారని ప్రజల్లో చైతన్యాన్ని నింపి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి టిడిపి జనసేన పార్టీలు కలిసి పనిచేయబోతున్నాయని .. అలాగే ముఖ్యంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం లో ఈరోజు టిడిపి జనసేన సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై అజెండాలను చర్చించుకోవడం జరిగిందని ఇరు పార్టీల వారు ఉమ్మడిగా వార్డుల్లో ఓటర్ల జాబితా వెరిఫికేషన్ కార్యక్రమాల్లో, నియోజకవర్గంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటంలో, అలాగే స్థానిక ఎమ్మెల్యేల అవినీతి అరాచకాలను ప్రజా క్షేత్రంలో ఎండగడుతూ చార్జీ తయారు చేస్తామని , ఇరు పార్టీల్లోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల విభాగాల్లో ఏ కార్యక్రమాలు జరిగినా కలిసి పాల్గొంటారని ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశాలు నిర్వహించుకుంటారని ప్రభుత్వ వైఫల్యం ఎండగాడుతో ఏ కార్యక్రమం చేసిన ప్రతి ఒక్క టీడీపీ నాయకుడు జనసేన నాయకుడు తప్పనిసరిగా పాల్గొంటారని గుంటూరు తూర్పు లో వైసిపి నాయకులను ఈసారి ఇంటికి పంపుతామని తెలియజేశారు.

**జనసేన నాయకులు నేరెళ్ల సురేష్ మాట్లాడుతూ..** నేడు జనసేన టిడిపి పార్టీలు రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై పోరాటంలో ప్రజాస్వామేరక్షణకు కలిసి పని చేయబోతున్నాయని గుంటూరు తూర్పులో టీడీపీ జనసేన కార్యకర్తలు అందరం ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజా క్షేత్రంలో ప్రజలకు తెలియజేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యర్రగొపు నాగేశ్వం రావు, యాల్లావుల అశోక్, బత్తిన శంకర్, వేములకొండ శ్రీనివాసరావు, శ్రీను నాయక్, గుడిపల్లి వాణి, విజయలక్ష్మి, జమీర్, మహంకాళి నరసింహా రావు , కొనకళ్ళ సత్యం, ఇఏపీ హుస్సేన్,సుజాత, నాగేంద్ర, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ను తొలగించాలి



**- పొగ, దుర్వాసనతో ఉండలేకపోతున్నాం...**
**- ఇంటింటి ప్రచారంలో ఇంటూరి నాగేశ్వరరావుతో స్థానికుల ఆవేదన**

**కందుకూరు (చైతన్యరథం):** డంపింగ్ యార్డ్ వల్ల వచ్చే పొగ, దుర్వాసనతో ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని కందుకూరు పట్టణం 12వ వార్డుకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు గారు ఆనందపురం రోడ్డు, ఎర్రగుంటపాలెం ప్రాంతాల్లో గురువారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను ఆయనతో చెప్పుకున్నారు.
తమ ఇళ్ల పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్ వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని, తీవ్రమైన దుర్వాసన, పొగ వల్ల ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డును ఇక్కడ నుంచి వేరే చోటుకు తరలిస్తామంటూ అధికారులు ఏళ్ల తరబడి చెబుతున్నారే కానీ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. అలాగే ఎర్రగుంటపాలెంలో అనేక చోట్ల విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయలేదని స్థానికులు చెప్పారు. ఇంకా పింఛన్లు సరిగా అందడం లేదని, చికిత్స ఆసుపత్రులకు వెళితే ఆరోగ్యశ్రీ పనిచేయదని చెబుతున్నారని, ఇంకా అనేక సమస్యలను నాగేశ్వరరావు గారి దృష్టికి తెచ్చారు.
నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేయడం లేదని, ప్రజల బాధలు వైసిపి నేతలకు పట్టవని విమర్శించారు. స్థానికుల సమస్యలన్నీ ఓపిగ్గా వింటూ, రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని భరోసా ఇచ్చారు. కందుకూరులో తన గెలుపుకు సహకరించాలని నాగేశ్వరరావు అభ్యర్థించారు. అంతకుముందు స్థానిక రామాలయంలో ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో లోని అంశాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఏ కుటుంబానికి ఎంత మొత్తం లబ్ది చేకూరుతుందో వివరిస్తూ షూరిటీ బాండ్లను అందజేశారు.
ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డ్ అధ్యక్షులు మంగపాటి శ్రీను, స్థానిక నాయకులు కోటపూరి శ్రీను, చెమిడిగుంట రాజశేఖర్, జక్కుల వెంకటరావు, గొట్టిముక్కల గోవర్ధన్, కసుకుర్తి ప్రభుకుమార్, దారా ఆత్రేయ, రెహమాన్, సయ్యద్, నాయబ్, రసూల్, హాజీర్, సిరాజ్ , సలాం, ఆరిఫ్, సాదు మనోజ్, మేడికొండ రమేష్, కోరుకొండ విష్ణు, భాస్కరరావు, జక్కుల శ్రావణ్, కాకుటూరి కుమార్, జక్కుల విజయ్, మాలకొండమ్మ, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, వడ్డేళ్ల రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ మున్నా, షేక్ సలాం, పులి నాగరాజు, జియావుద్దీన్, కరిముల్లా, లింగాబత్తిన మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# కాగిత అధ్యక్షతన ఆత్మీయ సమావేశం

**పెడన (చైతన్యరథం):** నియోజవర్గంలో పెడన ఫంక్షన్ హాల్లో తెలుగుదేశం,జనసేన అత్మీయ సమావేసంలో పెడన నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్ అధ్యక్షతన తో సమావేశం జరిగింది. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా బందర్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ రావు, జనసేన కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షులు బండ్రేడ్డి రామకృష్ణ ,జనసేన సమన్వయ కర్త పంచకర్ల సురేష్ , నియోజక వర్గ టీడీపీ పరిశీలకులు సాదర బోయిన ఏడుకొండలు ,మున్సిపాలిటీ కౌన్సిలర్ పావని, టీడీపీ, జనసేన వివిధ హొదాల్లో గల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# రాష్ట్రానికి జగన్ సైకో.. రాప్తాడుకు ప్రకాష్ రెడ్డి సైకో

- వీరిద్దరిని ఇంటికి పంపాలంటే టిడిపి, జనసేన ఐక్యంగా పనిచేయాలి
- రెండు పార్టీల సమన్వయ కమిటీ సమావేశంలో పరిటాల సునీత, సాకే పవన్కు కుమార్ వ్యాఖ్యలు
- చిన్నచిన్న విభేదాలు ఉంటే కూర్చొని మాట్లాడుకుందాం
- మన మధ్య గొడవలు పెట్టే వారు ఉంటారు.. జాగ్రత్తగా ఉందాం



**రాప్తాడు (చైతన్యరథం):** రాష్ట్రానికి సీఎం జగన్ ఒక సైకోలా పట్టుకుంటే.. రాప్తాడు నియోజకవర్గానికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఒక సైకోలా మారారని మాజీ మంత్రి పరిటాల సునీత, రాప్తాడు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి సాకే పవన్ కుమార్ లు ధ్వజమెత్తారు. వీరిద్దరిని ఇంటికి పంపాలంటే టిడిపి జనసేన ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. రాప్తాడు మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ, జనసేన నియోజకవర్గ స్థాయి సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల సునీతతో పాటు టీడీపీ ముఖ్య నేతలు, జనసేన నియోజకవర్గ ఇన్ ఛార్జి సాకే పవన్ కుమార్, జిల్లా కార్యదర్శి సిద్ధూ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. రెండు పార్టీల నాయకులు కలిసి చేపట్టబోయే అంశాల గురించి చర్చించారు. టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ నిర్ణయాలపై సమాలోచనలు చేశారు. ఈనెల 18నుంచి ఉమ్మడిగా జనంలోకి వెళ్లాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలో పవన్ కళ్యాణ్ స్పందించిన తీరు చాలామందిని ఆలోచింపజేసిందని అన్నారు. వైసిపి పై మొదటి నుంచి పవన్ కళ్యాణ్ పోరాడుతున్నారని చంద్రబాబు అరెస్ట్ తర్వాత టిడిపి జనసేన కలిసి పనిచేస్తుందని ఆయన చెప్పడం హర్షనీయమన్నారు. ఆ తర్వాత వరుసగా రాష్ట్రస్థాయిలో సమన్వయ కమిటీ సమావేశాలను నిర్వహించుకొని ఒక కార్యాచరణ రూపొందించుకున్నారన్నారు. ఇప్పుడు నియోజకవర్గాల్లో కూడా ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఉమ్మడిగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఇకనుంచి నియోజకవర్గంలో ఏ కార్యక్రమం చేపట్టిన రెండు పార్టీలు కలిసి చేసే విధంగా ప్రణాళిక చేసుకుందామని సునీత అన్నారు. రెండు పార్టీలు కలిసినప్పుడు చిన్నచిన్న ఇబ్బందులు ఉంటాయని.. అలాగే అక్కడక్కడ విభేదాలు కూడా రావచ్చని ఇలాంటి వాటిని కలిసి కూర్చొని పరిష్కరించు కుంటే బాగుంటుందన్నారు.

కొంతమంది మన మధ్య విభేదాలు సృష్టించేందుకు కుట్రలు కూడా చేస్తుంటారని ఇలాంటి వాటిపై మనం అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో గతంలో చంద్రబాబు ఫోటో మాత్రమే ఉండేదని ఇప్పుడు ఈ మేనిఫెస్టోలో పవన్ కళ్యాణ్ ఫోటో కూడా ఉంటుందని వీటిని సమిష్టిగా జనంలోకి తీసుకెళ్దామని అన్నారు. రానున్న రోజుల్లో రెండు పార్టీలతో కలిసి మరో మేనిఫెస్టోను కూడా రూపొందించుకుందామన్నారు. వీటితోపాటు నియోజకవర్గ స్థాయిలో మనం చేయాల్సిన కార్యక్ర మాల గురించి ఎప్పటికప్పుడు చర్చించు కుందాం అన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తీరు వలన ఇబ్బంది పడని వారు ఎవరు లేరని సునీత అన్నారు. ఆయన సొంత సామాజిక వర్గానికి చెందిన వారు సొంత డబ్బు ఖర్చుపెట్టి గెలిపిస్తే వారితో కూడా వసూళ్లకు పాల్పడే స్థాయికి దిగజారారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ తో పాటు అన్ని వ్యవహారాల్లోనూ ఎమ్మెల్యే సోదరుల దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు రాప్తాడులో లక్ష ఎకరాలకు నీరు అందిస్తామని చెప్పిన ప్రకాష్ రెడ్డి ఇప్పటివరకు ఒక్క ఎకరాకైనా అదనంగా నీరు అందించారా అని ప్రశ్నించారు. గతంలో తాము శాశ్వత ప్రాతిపదికన నిరందించే విధంగా ప్రణాళికలు చేస్తే వాటిని కాదని కొత్తగా ప్రాజెక్టులు తీసుకొస్తామని చెప్పి ఇప్పటివరకు కనీసం భూసేకరణ కూడా చేయలేదన్నారు. తహసిల్దార్ కార్యాలయాలు పోలీస్ స్టేషన్లలో ఎమ్మెల్యే ఒక మాట ఆయన సోదరులు మరో మాట చెబుతూ రైతులను, ఉద్యోగులను సైతం ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇలాంటి అరాచక పాలనకు ముగింపు పలికేందుకు సమిష్టిగా పని చేద్దామని సునీత పిలుపునిచ్చారు. సమావేశంలో జనసేన నాయకులు సైతం టిడిపితో కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు.

## కలసి పనిచేద్దాం.. వైసీపీని తరిమికొడదాం



**- తెలుగుదేశం- జనసేన పార్టీల శ్రేణులకు ప్రత్తిపాటి పిలుపు**

**చిలకలూరిపేట (చైతన్యరథం):** కలసిపనిచేద్దాం.. వైసీపీని తరిమికొడదామని తెలుగుదేశం – జనసేన పార్టీల శ్రేణులకు మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. ఇరు పార్టీలు కలవాలని.. ఈ అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపాలని, అరాచక పాలనను తరిమికొట్టాలనేదే తెలుగు ప్రజల ఆకాంక్ష అని ఆయన స్పష్టం చేశారు. ఇరుపార్టీలు కలిసి పోటీచేసి వ్యతిరేక ఓటు చీలకుండా నియంత జగన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలని 5కోట్లమంది ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. చిలకలూరిపేట టీడీపీ కార్యాలయంలో గురువారం ప్రత్తిపాటి అధ్యక్షతన తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి ఏ తప్పుచేయని చంద్రబాబును 53 రోజులు జైలులో పెట్టారని.. అలాంటి సమయంలో పవన్ చంద్రబాబును కలిసి పొత్తుపై ప్రకటన చేసి జగన్‌రెడ్డికి నిద్ర లేకుండా చేశారని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ – జనసేన కూటమి విజయం ఇప్పటికే ఖాయమైందని, అది ఎలాంటి ప్రభంజనంతో అన్నది ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తల చేతుల్లోనే ఉందన్నారు. అధికార వైకాపాలో, వారి అధినేత సైకో జగన్ కళ్లల్లో, మాటల్లో, చేతల్లో ఇప్పటికే ఆ ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఈ పొత్తు కుదరకూడదని, చంద్రబాబు – పవన్ కలవకూడదని ఎన్నో కుట్రలు పన్నారని గుర్తు చేశారు. చంద్ర బాబు– పవన్ కలిస్తే వైకాపా శంకరగిరి మాన్యాలు పట్టడం ఖాయమని గ్రహించే ఆఖరిక్షణం వరకు పొత్తు ప్రయత్నాల్ని చెడగొట్టాలని సర్వశక్తులు ఒడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అది సాధ్యం కాకపో వడంతో ఇప్పటికే తెలుగుదేశం– జనసేన మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నాలు చేస్తునే ఉన్నాం᳚న్నారు. వైసీపీ ప్రయత్నాల్ని ఇరు పార్టీల శ్రేణులు ఒమ్ము చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపు బావుటా ఎగరేయాలి. అదే సమయంలో వైసీపీ ప్రచారం చేస్తున్న వదంతులు, తప్పుడు వార్తలు, చిచ్చు రేపే విద్వేష వ్యాఖ్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇరుపార్టీల నాయకులకు ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో మరింత మమేకమై పని చేయడానికి ఇప్పటికే ఏర్పాటు చేసిన ఇరుపార్టీల సమన్వయ కమిటీల సమావేశాల్లో అన్ని విషయాల్లో చర్చిస్తున్నామని, ఆ విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేద న్నారు. తెలుగుదేశం ఇప్పటికే సూపర్ సిక్స్ అని 6 హామీలు ప్రకటించింది. వాటితో పాటు జనసేన ఆలోచనల మేళవింపుగా కూటమి మేనిఫెస్టో రూపుదిద్దుకుంటోందని తెలిపారు.

ఏది ఏమైనా రాష్ట్రంలో ఈ నిరంకుశ, రాక్షస పాలన పోవాలి, ప్రజలు మళ్లీ సుఖ సంతోషాలతో ఉండాలన్నదే ఇప్పుడు అందరి ఉమ్మడి లక్ష్యమని ప్రత్తిపాటి అన్నారు. చంద్రబాబు – పవన్ నాయకత్వంలో నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పరుగులు తీయించే ఆ క్షణం కోసం శ్రమిద్దాం, రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చరిత్రను లిఖిద్దా మని పిలుపునిచ్చారు. చిలకలూరిపేట జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజా రమేష్ మాట్లాడుతూ పవన్ ఆదేశాలు తూచా పాటించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరు అనేది పట్టించు కోబోమని.. పవన్ చెప్పిందే వేదంగా పనిచేస్తామన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టేలా వైకాపా సోషల్ మీడియా పనిచేస్తోందని.. ఎవరు ఆ ఉచ్చులో పడొద్దన్నారు. ఈ కార్యక్రమానికి ముందు గా అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, ఎన్టీఆర్ చిత్రపటాలకు ఇరు పార్టీల నేతలు నివాళులర్పించారు. మండల, గ్రామస్థాయిలో టీడీపీ, జనసేన నాయకులు ఉమ్మడి కార్యాచరణతో కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

## పేదవాడి ఆకలి తీర్చడం ఆనందంగా ఉంది

**- డాక్టర్ కడియాల శివ**



**నరసరావుపేట (చైతన్యరథం):** గత ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్ ఎంతోమంది పేదలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచి ఆకలితీర్చిన అన్న క్యాంటీన్లను జగన్‌రెడ్డి ప్రభుత్వం మూసివేయటం ఎంతో బాధనిపించిందని డాక్టర్ కడియాల లలిత్, కడియాల శివ పేర్కొన్నారు. కరోనా అనంతరం ప్రజల ఇబ్బందులను చూసి ఏదో ఒక సేవ చేయాలనే ఆలోచనలో నుంచి పుట్టిందే ఈ అన్నా క్యాంటీన్ అని... రోజుకు 500 మందికి భోజనం ఏర్పాట్లు చేస్తూ నేటికీ 100 రోజులు పూర్తియిన సందర్భంగా గురువారం కేక్ కట్ చేశారు. పేదలకు ఆకలితీర్చడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ అరవింద్ బాబు, జనసేన పార్టీ ఇంచార్జ్ జిలాని, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు పూదోటి సునీల్, నరసరావుపేట నగర పార్టీ అధ్యక్షుడు కడియాల రమేష్, పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత్త కోటిరెడ్డి పాల్గొన్నారు.

## పామర్రులో ప్రజాస్వామ్య హననం



**- ప్రశ్నించే గొంతుకలను పోలీసులతో నొక్కిస్తున్న అనిల్ కుమార్**

**- ఎన్టీఆర్ ఫ్లెక్సీల తొలగింపును అడ్డుకుంటే కేసులు పెట్టడాన్ని తప్పుబట్టిన వర్ల కుమార్ రాజా**

**పామర్రు (చైతన్యరథం):** ప్రజల కోసం పని చేయాల్సిన పోలీసుల్ని అణిచివేతల కోసం వాడుతూ ఎమ్మెల్యే అనిల్ కుమార్ నియంతలా వ్యవహరిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ పామర్రు ఇంఛార్జి వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. పామర్రులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ఫ్లెక్సీలను తొలగించడాన్ని అడ్డుకుంటే పోలీసులతో దాడులు చేయించి, కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. ప్రజల గొంతు నొక్కుతూ నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ, జనసేన నేతలు మండిపడ్డారు. బస్సు యాత్ర పేరుతో ఊరంతా దుప్పట్లు కప్పి, కాంక్రీట్ వేసి ఫ్లెక్సీ స్టాండులు పెట్టుకుంటే అధికారులకు కనిపించడం లేదా? బస్సు యాత్రల కోసం చెట్లు నరికారు, బస్ షెల్టర్లను సైతం ఫ్లెక్సీలతో కప్పి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేశారు. అంబేద్కర్, గాంధీ విగ్రహాలను కూడా వైసీపీ ఫ్లెక్సీలతో నింపితే పోలీసులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వైసీపీ కండువా కప్పుకున్న కార్యకర్తల్లా అధికారులు వ్యవహరిస్తున్నారు. తప్పుల్ని ప్రశ్నించాల్సిన పోలీసులే తప్పుడు వ్యక్తులకు అండగా నిలవడం దుర్మార్గమని వర్ల కుమార్ రాజా, జనసేన నేత తాడిశెట్టి నరేష్ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జనసేన టీడీపీ కార్యకర్తలు ఉమ్మడి ప్రణాళికతో ముందుకు సాగాలని నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆత్మీయ సమావేశం.**

# మంగళగిరిలో టీడీపీ-జనసేన ఆత్మీయ సమావేశం

- రాబోయే ఎన్నికల్లో వైసీపీని భూస్థాపితం చేయడమే టీడీపీ-జనసేన లక్ష్యం
- 18,19 తేదీల్లో రోడ్ల దుస్థితిపై నియోజకవర్గంలో ఉమ్మడిగా ఆందోళనలు



**మంగళగిరి (చైతన్యరథం):** రాబోయే ఎన్నికల్లో వైసీపీని భూస్థాపితం చేయడమే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలని మంగళగిరి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నందం అబద్దయ్య, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళగిరి మండలం, పెదవడ్లపూడి గ్రామ పరిధిలోని వై గార్డెన్స్ నందు గురువారం టీడీపీ, జనసేన తొలి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. టీడీపీ, జనసేన అధినేతల ఆలోచనలకు అనుగుణంగా రెండు పార్టీల నేతలు, కార్యకర్తలు సమన్వయంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలను ఉమ్మడిగా చేపట్టాలని తీర్మానించారు. సీఎం జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాటిని నెరవేర్చకుండా ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. ప్రభుత్వ అరాచకాలను ప్రజలకు వివరిస్తూ, పలు సమస్యలపై కలసి పనిచేసే విధంగా కార్యాచరణ రూపొందించుకున్నారు. రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగం, కరువు పరిస్థితిపై చర్చించారు.

ప్రతి 15 రోజులకు ఉమ్మడిగా మీడియా సమావేశాలు నిర్వహిం చాలని నిర్ణయించారు. టీడీపీ, జనసేన పార్టీ సాను భూతిపరుల ఓట్ల తొలగింపు, దొంగ ఓట్లను పోలింగ్ బూత్?ల వారీగా క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయించాలని తీర్మానిం చారు. స్థానిక ఎమ్మెల్యే, ఆ పార్టీ ప్రజాప్రతి నిధుల అవినీతిని, ప్రజలకు చేసిన మోసాలను ఎండగడదా మని తీర్మానించారు. 18,19వ తేదీలలో నియోజక వర్గంలోని రోడ్ల దుస్థితిపై ఉమ్మడిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా **నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ..** రానున్న ఎన్నికల్లో వైసీపీని గద్దెదింపడమే టీడీపీ, జనసేన ఉమ్మడి లక్ష్యమన్నారు. వైసీపీ ప్రజావ్యతిరేక విధానాలను ఉమ్మడిగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలు, దౌర్జన్యాలను ఎదుర్కొనేందుకు సమష్టిగా పోరాడుతామన్నారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు జరిగిన అన్యాయం, స్థానిక సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఇసుక, మట్టిని దోచుకు తింటున్నారని ఆరోపించారు.

**నియోజకవర్గ జనసేన ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ..** టీడీపీ, జనసేన అధినేతల ఆలోచనలకు అనుగుణంగా పనిచేయడంతో పాటు కలిసి శ్రమించి ఉమ్మడి అజెండాను ప్రజల్లోకి తీసుకువెళ్ళతామన్నారు. ఒకరికొకరు గౌరవించుకుంటూ ముందుకు సాగుతామన్నారు. ఈనెల 17 నుంచి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం ద్వారా టీడీపీ, జనసేన శ్రేణులు ఇంటింటికి వెళ్ళి ఉమ్మడి మెనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. 18,19వ తేదిల్లో రోడ్ల దుస్థితిపై నిరసనలు చేయనున్నట్లు తెలిపారు. వైసీపీ సైకో పాలనతో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. కల్తీ మద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలు తీస్తున్నారని ఆరోపించారు. జగన్ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. చంద్రబాబు నాయుడును నమ్మి 33 వేల మంది రైతులు రాజధానికి భూములిచ్చారన్నారు.

**రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ...** రాష్ట్రంలో విధ్వంసకరపాలన సాగిస్తూ ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్న సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి టీడీపీ, జనసేన కలయికతో ఓటమి జ్వరం పట్టుకుందన్నారు. ప్రజల సమస్యలపై మాట్లాడితే ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలనకు ప్రజలు త్వరలో జరిగే ఎన్నికల్లో ఓటు ద్వారా చరమగీతం పాడి, టీడీపీ, జనసేన కూటమికి ప్రజలు పట్టం కట్టాలని పిలుపు నిచ్చారు.

**గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ...** రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలనే ఉద్దేశంతోనే జనసేన, టీడీపీ పొత్తు పెట్టుకున్నాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన సాగిస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. మంగళగిరికి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి హానికారం అన్నారు. వైసీపీ నాయకులు ఏపీని గంజాయి రాష్ట్రంగా మార్చేశారని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, అందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నా చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

**టీడీపీ-జనసేన నాయకులు మాట్లాడుతూ...** జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సమన్వయంతో ముందుకు వెళ్ళుతున్నట్లు తెలిపారు. కూటమి విధివిధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైకాపా ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించడమే లక్ష్యమన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించి ప్రతిపక్ష నేతలపై కక్షసాధింపులతోనే కాలక్షేపం చేసిందని విమర్శించారు. ఇప్పటికే టీడీపీ, జనసేన పార్టీలపై ప్రజల్లో మంచి అభిప్రాయం ఉందని, దీన్ని ఓటు రూపంలో మలుచుకునేలా అందరూ సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన సమన్వయకమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మీది, మాది అన్న తేడా లేకుండా
# ఒకే కుటుంబంలా పనిచేద్దాం



- 24/7 అందుబాటులో ఉంటాం... అండగా ఉంటాం...
- టీడీపీ- జనసేనల కలయికను ప్రజలు కోరుకుంటున్నారు
- పవన్ కల్యాణ్ నిబద్ధత, చంద్రబాబు అనుభవం రెండూ ప్రజలకు అవసరం..
- షేక్. అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు

**నెల్లూరు (చైతన్యరథం):** నెల్లూరు నగరంలోని జనసేన జిల్లా పార్టీ కార్యాలయంలో నెల్లూరు నగర నియోజకవర్గ టీడీపీ – జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ, జనసేన పార్టీల జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ, జనసేన పార్టీల నగర అధ్యక్షులు మామిదాల మధు, దుగ్గిసెట్టి సుజయ్ బాబు, తదితర టీడీపీ – జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ... టీడీపీ జనసేన పార్టీల కలయికను ప్రజలే కోరుకుంటున్నారని, కలిసి పనిచేస్తే విజయం తథ్యమని ప్రజలే చెపుతున్నారని తెలిపారు. పవన్ కల్యాణ్ నిబద్ధత, చంద్రబాబు అనుభవం రెండు ప్రజలకు అవసరమని, ఆలోచనల్లో బేధాలు ఉన్నా ఇద్దరం కలిసి ఒకే కుటుంబంలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు గతానికి, ప్రస్తుతానికి సముద్రం అంత తేడా ఉందని, ఒక్కో నియోజకవర్గ ఓటరు జాబితాలో కొన్ని వేల దొంగ ఓట్లు ఉన్నాయని అన్నారు. ఇప్పటికే ఓటరు జాబితాను రెండు సార్లు పరిశీలించామని, టీడీపీ కి బూత్ స్థాయిలో పటిష్టమైన గృహ సారథుల టీమ్ ఉందని మాదీ మీది అన్న తేడా లేకుండా అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కోసం పనిచేస్తూనే అధికార పక్ష నాయకుల అవినీతిని ప్రజలకు తెలపాలని, రాక్షస ప్రభుత్వం నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలని కోరారు..

# భవిష్యత్తు బాగుండాలంటే బాబు రావాలి

- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (చైతన్యరథం):** భవిష్యత్తు బాగుండాలంటే మళ్లీ చంద్రబాబే ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక 3వ డివిజన్లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. డివిజన్లోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు తదితరులు హాజరై టీడీపీ నగర కమిటీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో మాజీ కార్పొరేటర్ బొమ్మనమైన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. టీడీపీ హయాంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. తెలుగుదేశం – జనసేన కూటమి అధికారం చేపట్టిన తరువాత మేనిఫెస్టో ప్రకారం యువతకు ఉపాధి కల్పన, మహిళలకు సిలిండర్లు ఉచితం, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, పిల్లల భవిష్యత్ వంటి అనేక కార్యక్రమాలు అమలు చేసి ప్రజలను కష్టాల నుంచి గట్టెక్కిస్తామన్నారు. నాలుగేళ్ల పాలనలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన జగన్ ప్రభుత్వం



ప్రతిపక్ష నేతలపై కక్షసాధింపులతోనే కాలక్షేపం చేసిందని విమర్శించారు. వైసీపీ విముక్తి ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా నేతలంతా పనిచేయాలన్నారు. ఎలాంటి ఆధారాలు లేకపోయినా స్కిల్ డెవలప్‌మెంటు కేసులో చంద్రబాబును అరెస్ట్ చేయడాన్ని ప్రజలంతా నిరసిస్తున్నారని చెప్పారు. వైసీపీ ఆగడాలకు త్వరలో ఫుల్‌స్టాఫ్ పడుతుందన్నారు. అధికార పార్టీ కక్షసాధింపు చర్యలకు భయపడేదిలేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు అండలూరి చంద్రశేఖర్, అండలూరి సత్యనారాయణ, అహ్మదున్నీషా బేగం, దమరసింగ్ బ్రహ్మాజీ, పెందుర్తి నాగమణి, కోలగంటి రమేష్, గుబ్బల శ్రీను, సునీల్ దత్త్, రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ నాయకులు, నగర కమిటీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ కమిటీల సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా ఒక్క చంద్రబాబుకే ఉంది

- పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**పర్చూరు (చైతన్యరథం):** ఒక్క చాన్స్ అంటూ వచ్చి.. ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన వైసీపీ.. అరాచక పాలన చేస్తోం దని పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో అరాచకం, విధ్వంసం తప్ప అభివృద్ధి లేదని మండి పడ్డారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలంలో చేపట్టినట్టి 'మన పల్లెకుల్లె మన ఏలూరి' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రాష్ట్రంలో జగన్ పాలన అంతమయ్యే రోజులు దగ్గరగ్గ పడ్డాయని ధ్వజమెత్తారు. వైసీపీ చేసిన మోసాలు ప్రజలకు తెలియజేయడానికి.. మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాదయాత్రను ఇడుపులపాడులో టీడీపీ ఎమ్మెల్యే సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆంజనేయస్వామి దేవాలయంలో టీడీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి పాదయాత్ర ప్రారంభించిన నాయకులకు అడుగడుగునా మహిళలు హారతులతో నిరాజనం పలికారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను అందిం చారు. వైసీపీ హయాంలో జరిగిన అరాచకాలను సాంబ శివరావు ప్రజలకు వివరించారు. ఈ పాదయాత్రలో గ్రామస్థులు.. వారి సమస్యలను ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ అత్యంత దయనీయ పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రానికి చంద్ర బాబు సీఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.



# నేడు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో పోలింగ్

**భోపాల్, రాయ్‌పూర్:** మధ్యప్రదేశ్‌లోని 230 అసెంబ్లీ స్థానాలకు.. ఛత్తీస్‌గఢ్‌లో రెండో దశలో 70 నియోజకవర్గాలకు ఈ రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు.

డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. మధ్యప్రదేశ్‌లో అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌ల మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. ఎస్పీ, బీఎస్పీ, ఆప్ లు బరిలో ఉన్నా.. నామమాత్ర పోటీ ఇచ్చే అవకాశం ఉంది. మరి కొన్ని స్థానాల్లో ప్రధాన పార్టీల తిరుగుబాటు అభ్యర్థులు సైతం బరిలో నిలిచారు. ప్రచార పర్వం ముగియడంతో సభలు, సమావేశాలు, ఊరేగింపులు, లౌడ్ స్పీకర్ల ద్వారా ప్రచారం చేయడంపై ఈసీ నిషేధం విధించింది. మధ్యప్రదేశ్‌లోని 230 స్థానాల్లో మొత్తం ఓటర్ల సంఖ్య 5.6 కోట్లు. వీరిలో పురుష ఓటర్ల సంఖ్య 2.88 కోట్లు కాగా, మహిళా ఓటర్ల సంఖ్య 2.72 కోట్లు. రాష్ట్రంలో మొత్తం 22.36 లక్షల మంది యువత తొలిసారి ఓటు వేయనున్నారు.

ఛత్తీస్‌గఢ్ రెండో విడత ఎన్నికల్లో మొత్తం 958 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. రాష్ట్రంలోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాల్లో 20 స్థానాలకు నవంబర్ 7న పోలింగ్ జరిగింది, మిగిలిన 70 స్థానాలకు రేపు రెండో దశ పోలింగ్



జరగనుంది. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 958 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 1.63 లక్షల మంది ఓటర్లు ఓటును వినియోగించుకోనున్నారు. ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీజేపీల మధ్యే ప్రధాన పోరు కొనసాగనుంది.

# నిమిషా ప్రియా అప్పీల్‌ను తిరస్కరించిన యెమెన్ కోర్టు

## – కేరళ నర్సు మరణశిక్ష

**న్యూఢిల్లీ :** కేరళకు చెందిన నర్సు నిమిషా ప్రియాకు యెమెన్‌లో మరణశిక్ష విధించారు. అయితే ఆ కేసును కొట్టివేయాలని పెట్టుకున్న అభ్యర్థనను ఆ దేశ సుప్రీంకోర్టు తిరస్కరించింది. దేశ పౌరుడిని హత్య చేసినందుకు ఆ మలయాళీ నర్సుకు శిక్ష ఖరారైంది. ఈ విషయం గురించి ఢిల్లీ హైకోర్టుకు కేంద్రం విన్నవించింది. నిమిషా ప్రియకు ఇప్పుడు కేవలం యెమెన్ దేశాధ్యక్షుడు మాత్రమే క్షమాభిక్ష పెట్టగలరని కేంద్రం తెలిపింది. యెమెన్‌కు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ప్రియ తల్లి ప్రేమ మేరీ అభ్యర్థన పెట్టుకున్నారు. దీనిపై ప్రభుత్వ అధికారులు వారంలోగా వివరణ ఇవ్వాలని హైకోర్టు తన తీర్పులో ఆదేశించింది.

తలాల్ అబ్దో మహది అనే యెమెన్ జాతీయుడిని నిమిషా ప్రియ హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. తన కుమార్తె రిలీజ్ గురించి మహది కుటుంబంతో మాట్లాడేందుకు తల్లి సిద్ధమైంది. మహది కుటుంబానికి డబ్బులు చెల్లించేందుకు ప్రియా తల్లి రెడీగా ఉంది. కానీ యెమెన్ సుప్రీంకోర్టు మాత్రం ఆ అభ్యర్థనను తిరస్కరించింది. ప్రియా భర్త, ఆమె కూతురు 2014లో ఇండియాకు రిటర్న్ వచ్చారు. కానీ ఉద్యోగం వల్ల ప్రియా వెనక్కి




రాలేకపోయింది. అయితే ఉద్యోగం కోసం మహదితో కలిసి 2015లో క్లినిక్‌ను ఓపెన్ చేసింది. కానీ ఇద్దరి మధ్య కొన్నాళ్లకు గొడవ మొదలైంది. పాస్‌పోర్టును మహది లాగేసుకున్నాడు. దీంతో జూలై 25న మహదిని ప్రియా అనుకోకుండా చంపేసింది. ఈ కేసులో మరో వ్యక్తి కూడా ఉన్నాడు.

# రాజస్థాన్‌లో బీజేపీ మేనిఫెస్టో విడుదల




## - 10వ తరగతి బాలికలకు రూ.10 వేలు

జైపూర్: రాజస్థాన్‌లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతిపక్ష బీజేపీ కీలకమైన మేనిఫెస్టోని ఇవాళ విడుదల చేసింది. బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా పార్టీ నేతలతో కలిసి జైపూర్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మేనిఫెస్టో రిలీజ్ చేశారు. బీజేపీ మహిళా సాధికారత మీద ఎక్కువగా దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో జరిగిన పేపర్ లీక్ కేసులను విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి, రాజస్థాన్ బీజేపీ అధ్యక్షుడు సీపీ జోషి, వసుంధర రాజే, గజేంద్ర సింగ్ షెకావత్, సతీష్ పూనియా తదితర నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్, మహిళా సాధికారత, పేద, బడుగు బలహీనవర్గాలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా మేనిఫెస్టోని రూపొందించినట్లు నడ్డా పేర్కొన్నారు.

**మేనిఫెస్టోలో పథకాలు..**

1. ఐదేళ్లలో 2.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ కంటే గోధుమపై క్వింటాల్‌కు రూ.2 వేల 700 బోనస్.
2. ఆడపిల్లల కోసం లాడో ప్రోత్సాహన్ యోజన. దీని కింద మధ్యప్రదేశ్‌లోని ప్రతి ఆడపిల్ల పేరు మీద రూ.2 లక్షల పొదుపు బాండ్.
3. బాలికలు ఆరో తరగతిలో ఉన్నప్పుడు సంవత్సరానికి రూ.6 వేలు, 9వ తరగతిలో ఏడాదికి రూ. 8 వేలు, 10వ తరగతిలో రూ.10 వేలు, 11వ తరగతిలో రూ.12 వేలు, రూ.14 వేలు, గ్రాడ్యుయేషన్ చేస్తున్న బాలికలకు రూ. 50 వేలు అందిస్తారు. 21 సంవత్సరాల వయస్సు వచ్చినప్పుడు రూ.లక్ష సాయం.
4. ప్రతిభావంతులైన బాలికలకు 12వ తరగతి పూర్తయితే ఉచిత స్కూటీలు.
5. 'లఖపతి దీదీ' పథకం కింద ఆరు లక్షల గ్రామీణ మహిళలకు శిక్షణ, ఆర్థిక సహాయం
6. ఉజ్వల పథకం కింద రూ. 450కే గ్యాస్ సిలిండర్.
7. మాతృ వందన్ యోజన కింద నగదు ప్రోత్సాహకం రూ.8,000 కు పెంపు.
8. విద్యార్థులు విద్యాసామగ్రి కొనుగోలు చేయడానికి రూ.12 వందల ప్రోత్సాహకం.
9. వైద్య రంగాన్ని మెరుగుపరిచేందుకు రూ.40 వేల కోట్లు కేటాయింపు. 15 వేల మంది వైద్యులు, 20 వేల మంది పారామెడికల్ సిబ్బంది నియామకం.
10. ఆరావళి శ్రేణులను రక్షించడానికి గ్రీన్ కారిడార్, ఎడారీకరణను నిరోధించడానికి రూ.50 కోట్లతో థార్ కన్జర్వేషన్ మిషన్ ఏర్పాటు.

**విజన్ లేని మేనిఫెస్టో..: కాంగ్రెస్**

బీజేపీ మేనిఫెస్టోపై కాంగ్రెస్ మండిపడింది. రాష్ట్ర అభివృద్ధిపై విజన్ లేని మేనిఫెస్టోని బీజేపీ రూపొందించిందని ఎద్దేవా చేసింది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి స్వర్నీమ్ చతుర్వేది మాట్లాడుతూ.. బీజేపీ మేనిఫెస్టో పేలవంగా ఉందని, దానికి ఎలాంటి విజన్ లేదని అన్నారు. "బిజేపీ గ్యాస్ సిలిండర్‌లను రూ. 450 కి ఇస్తామంటోంది. ప్రధాని మోదీ గ్యాస్ సిలిండర్ ని రూ.500కి ఇస్తామంటున్నారు. వారికే ఈ విషయంలో క్లారిటీ లేదు. అవే ధరలకు గ్యాస్ సిలిండర్ ని దేశ ప్రజలకు ఎందుకు అందజేయరు? ద్రవ్యోల్బణాన్ని తగ్గిస్తామని 2018లో బీజేపీ హామీ ఇచ్చింది కానీ దానిని ఇప్పటికీ అమలు చేయలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. దేశ ప్రజలకు ఇచ్చిన హామీలకు బీజేపీ విస్మరించింది" అని చతుర్వేది అన్నారు.

# భూమి వైపు దూసుకొస్తున్న చంద్రయాన్-3కి రాకెట్ బాడీ

## - ఉత్తర పసిఫిక్ మహా సముద్రంలో పడుతుందని అంచనా

**బెంగళూరు:** చంద్రయాన్ – 3కి సంబంధించిన రాకెట్ బాడీ ఒకటి ఇప్పుడు భూమి వైపు దూసుకొస్తోంది. స్పేస్ క్రాఫ్ట్ ని తీసుకెళ్లిన ఎల్‌వీఎం3ఎం4 రాకెట్ విడి భాగం ఒకటి నియంత్రణ కోల్పోయినట్లు తెలుస్తోంది. దీంతో అది భూమిపైకి దూసుకు వస్తున్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. అది బుధవారం మధ్యాహ్నం 2.24 గంటలకు భూ కక్ష్యలోకి ప్రవేశించినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ వెల్లడించింది. ఇదే ఏడాది జులై 14న చంద్రయాన్ – 3 స్పేస్ క్రాఫ్ట్ ని ఎల్‌వీఎం3ఎం4 విజయవంతంగా తీసుకెళ్లింది. అయితే క్రయోజెనిక్ ఎగువ దశ అదుపుతప్పినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు.

అది 124 రోజుల తరువాత భూ వాతావరణానికి తిరిగి వచ్చినట్లు వెల్లడించారు. నేరుగా ఉత్తర పసిఫిక్ మహా సముద్రంలో పడుతుందని అంచనా వేశారు. ఈ రాకెట్ బాడీ చంద్రయాన్–3 వ్యోమ నౌకను జులై 14న కక్ష్యలోకి విజయవంతంగా ఇంజెక్ట్ చేసింది. ఎల్‌వీఎం3ఎం4 క్రయోజెనిక్ ఎగువ దశ పోస్ట్ మిషన్ ఆర్బిటల్ జీవితకాలం 25 ఏళ్లుగా నిర్దేశించారు.

ఐఏడీసీ మార్గదర్శకాలను అనుసరించి చంద్రయాన్–3 ప్రొపల్షన్, ల్యాండింగ్ మాడ్యూళ్లు రాకెట్ నుంచి విడిపోయిన తర్వాత దాని అవశేషాలు, ఇంధన వనరులు ప్రమాదవశాత్తు పేలుడుకు గురికాకుండా ప్రమాద తీవ్రతను తగ్గించడానికి క్రయోజెనిక్ ఎగువ దశను నిష్క్రియాత్మకం చేశారు. అంతర్జాతీయ మార్గదర్శకాలకు అనుగుణంగా రాకెట్ బాడీని నిష్క్రియం చేయడం ద్వారా భారత్ నిబద్ధత మరోసారి నిరూపితమైందని ఇస్రో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. చంద్రయాన్ 3 భారత్‌కి చెందిన మూడో మూన్ మిషన్. దీనిని జులై 14న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించారు.



# నేలపై కూర్చోపెట్టడంపై అసహనం వ్యక్తం చేసిన గిరిజనులు



**పుదుచ్చేరి :** సన్మాన కార్యక్రమంలో గిరిజనులకు అవమానం జరిగింది. బలవంతంగా నేలపై కూర్చోపెట్టడంపై వారు అసహనం వ్యక్తం చేశారు. కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ఈ సంఘటన జరిగింది. బుధవారం జనజాతీయ గౌరవ దినోత్సవాన్ని పురస్కరించుకుని గిరిజనులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ నిర్వహించిన ఈ కార్యక్రమానికి పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగసామి, లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

కాగా, కేవలం 300 మంది కూర్చొనే సామర్థ్యం ఉన్న ఆ హాల్ ప్రభుత్వ అధికారులతో నిండిపోయింది. దీంతో కార్యక్రమానికి ఆహ్వానించిన సుమారు 50 మంది గిరిజనులు కూర్చునేందుకు కుర్చీలు లేవు. ఈ నేపథ్యంలో వారంతా బలవంతంగా నేలపై కూర్చోవాల్సి వచ్చింది. దీంతో తమను అవమానించారంటూ కొందరు గిరిజనులు అసహనం వ్యక్తం చేయడంతో కార్యక్రమంలో గందరగోళం చెలరేగింది.

మరోవైపు ఈ విషయం తెలుసుకున్న లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, సీఎం రంగసామి దీనిపై స్పందించారు. గిరిజనులకు వెంటనే కుర్చీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. ఆ ఏర్పాటు చేయడంతో 15 నిమిషాల తర్వాత ఆ కార్యక్రమం కొనసాగింది. అనంతరం లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం ఈ సంఘటనపై అసంతృప్తి వ్యక్తం చేసింది. దీనిపై వివరణ ఇవ్వాలని సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసింది.

చైతన్యరథం

# బైడెన్, జిన్‌పింగ్ 4 గంటలపాటు భేటీ..



అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. నాలుగు గంటలపాటు సాగిన ఈ శిఖరాగ్ర సమావేశం రెండు దేశాలు ప్రత్యక్ష సంఘర్షణ దిశగా పయనిస్తున్నాయనే భయాందోళనలను రేకెత్తించిన ఉద్రిక్తతలతో గుర్తించబడిన ఏడాది పొడవునా నిశ్శబ్దాన్ని ఛేదించింది.

చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ 'నియంతే' అని తాను ఇప్పటికీ విశ్వసిస్తున్నానని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. రెండు దేశాల మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. వీరిద్దరూ తాజాగా ముఖాముఖీగా సమావేశమయ్యారు. ఈ భేటీ అయిన కొద్దిసేపటికే అగ్రరాజ్య అధినేత మరోసారి జిన్‌పింగ్‌ను 'నియంత'గా అభివర్ణించడం గమనార్హం. ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార మండలి శిఖరాగ్ర సదస్సు నిమిత్తం ఆరేళ్ల తర్వాత అమెరికాలో అడుగుపెట్టారు. చైనా అధ్యక్షుడు షీ జినింగ్. ఈ క్రమంలోనే బైడెన్‌తో ఆయన ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొన్నారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం ఉదయం వీరి భేటీ అయ్యారు. ఈ సమావేశం ముగిసిన కొద్దిసేపటికే బైడెన్ మీడియా కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్‌ను మీరు ఇంకా నియంతగానే భావిస్తున్నారా? అని విలేకరులు ప్రశ్నించారు. దీనికి బైడెన్ బదులిస్తూ.. "అవును. ఆయన నియంతే. ఆయన కమ్యూనిస్ట్ దేశాన్ని పాలిస్తున్నారు. ఆ ప్రభుత్వం మనకంటే భిన్నమైంది" అని వ్యాఖ్యానించారు. ఏదేమైనప్పటికీ.. తాము చర్చల్లో పురోగతి సాధించామని తెలిపారు.

అయితే, బైడెన్ వ్యాఖ్యలు బీజింగ్కు మరోసారి అసహనానికి గురి చేసేలా కన్పిస్తున్నాయి. ఈ ఏడాది జూన్లోనూ బైడెన్ ఇలాగే జిన్‌పింగ్‌ను 'నియంత'గా పేర్కొన్నారు. అప్పుడు అగ్రరాజ్య అధినేత తీరును చైనా తీవ్రంగా తప్పుబట్టింది. ఆయన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని మండిపడింది. ఇప్పుడు జిన్‌పింగ్‌తో భేటీ తర్వాత కూడా బైడెన్ మరోసారి ఇలా మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది. ఇరు దేశాల సంబంధాలను మెరుగుపర్చుకునేలా నేతలిద్దరి మధ్య ఫలప్రదమైన చర్చలు జరిగాయని వైట్ హౌస్ ప్రకటించింది. ఆ కాసేపటికే బైడెన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

**నాలుగు గంటల పాటు సుదీర్ఘ భేటీ...**

శాన్ ఫ్రాన్సిస్కో శివారులోని వుడ్‌సైడ్‌లో గల ఫిలోలి మాన్షన్ ఎస్టేట్ బైడెన్, జిన్‌పింగ్ భేటీ జరిగింది. దాదాపు నాలుగు గంటలకు పైగా వీరిద్దరూ సమావేశమయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు కృత్రిమ మేధ, పర్యావరణ మార్పులు, ఇరాన్, మధ్యప్రాచ్యం, ఉక్రెయిన్, తైవాన్, ఇండో-పసిఫిక్, ఆర్థిక పరమైన అంశాలపై ఇరు దేశాధినేతలు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఆ తర్వాత కలిసి లంచ్ చేసి, మాన్షన్ గార్డెన్లో కొంతసేపు నడిచారు.

అమెరికాలో అక్రమంగా డ్రగ్స్ వ్యాపారం నిర్వహిస్తున్న చైనా కంపెనీలపై చర్యలు తీసుకునేందుకు ఈ భేటీలో జిన్పింగ్ అంగీకరించినట్లు సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. దీంతో పాటు అమెరికా, చైనా మధ్య సైనిక స్థాయి చర్చల పునరుద్ధరణకు దేశాధినేతలు అంగీకరించినట్లు తెలుస్తోంది. తైవాన్ అంశంపైనా ఫలప్రదమైన చర్చ జరిగినట్లు అధికారిక వర్గాల సమాచారం. రెండు దేశాల సంబంధాలు దెబ్బతినకుండా ఉండేలా చర్యలు చేపట్టేందుకు బైడెన్, జిన్ పింగ్ అంగీకరించినట్లు సదరు వర్గాలు తెలిపాయి.

## ఇజ్రాయెల్ రాయబార కార్యాలయంలోకి దూసుకెళ్లిన కారు



జపాన్‌లోని టోక్యోలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయంలోకి కారు దూసుకెళ్లింది. ఈ ఘటన గురువారం ఉదయం 11 గంటల సమయంలో ఎంబసీ గేటుకు 60 మీటర్ల దూరంలో జరిగింది. ఒక పోలీసు అధికారి గాయపడ్డారు. పోలీసులు కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వాహనంలో ఇతర ప్రయాణికులెవరూ లేరు. గురువారం తెల్లవారుజామున ఎంబసీ సమీపంలోని బారికేడ్లను దాటి కారు దూసుకెళ్లింది. కారు ఎంబసీ రోడ్డు కూడలిలో ఏర్పాటు చేసిన తాత్కాలిక బారికేడ్‌ను ఛేదించుకుని ముందుకు సాగి పేవ్‌మెంట్ కంచెలోకి దూసుకెళ్లింది. ఇక్కడ కాపలాగా ఉన్న 20 ఏళ్ల పోలీసు అధికారికి గాయాలయ్యాయి.

## జింబాబ్వేలో ఘోర రోడ్డు ప్రమాదం

**- 22 మంది దుర్మరణం**

జింబాబ్వేలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 22 మంది మరణించగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బులవాయోను నగరం దక్షిణాఫ్రికా సరిహద్దులో ప్రాంతంలో ఉన్న బీట్ బ్రిడ్జ్‌పై కలిపే మార్గంలో మంగళవారం అర్ధరాత్రి ట్రక్కును మినీబస్ టాక్సీ ఢీకొనడంతో 22 మంది మృతి, ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చేరినట్లు పోలీసు అధికార ప్రతినిధి పాల్ న్యాతి ఒక ప్రకటనలో తెలిపారు. జింబాబ్వే హైవేలపై భారీ ట్రాఫిక్ ప్రమాదం జరగడం ఇదే మొదటిసారి కాదు. జింబాబ్వే నివేదికల ప్రకారం, మాస్వింగో-బీట్ బ్రిడ్జ్ రోడ్ వాహనం మరొక ట్రక్కును ఘోరమైన ఢీకొనడంతో ఆరుగురు వ్యక్తులు మరణించిన ఒక రోజు తర్వాత ఇది జరిగింది. ఆ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ విషాద సంఘటనలు జింబాబ్వేలో రహదారి భద్రతా చర్యలను పెంచాల్సిన తక్షణ అవసరాన్ని మరోసారి హైలైట్ చేశాయి. ఈ దుర్ఘటనల పర్యవసానాలతో దేశం అతలాకుతలమైనందున, భవిష్యత్తులో ఇటువంటి తీవ్రమైన హాని నివారించడానికి -డ్రైవర్లు రహదారి భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని, వేగ పరిమితులను ఖచ్చితంగా పాటించాలని డిమాండ్ పెరుగుతోంది.

## విమానం నుంచి తప్పించుకున్న గుర్రం..

జంతువులను తరలించే ఓ విమానంలో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. బోను నుంచి ఓ గుర్రం తప్పించుకోవడంతో ఆ విమానంలో గందరగోళ వాతావరణం నెలకొంది. ఎయిర్ అట్లాంటా ఐస్లాండిక్‌కు చెందిన బోయింగ్ విమానంలో చోటు చేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఇటీవల న్యూయార్క్‌లోని జేఎఫ్‌కే నుంచి బెల్జియంకు బోయింగ్ 747 విమానం బయలుదేరింది. దానిలోని ఒక గుర్రాన్ని కూడా రవాణా చేస్తున్నారు. టేకాఫ్ అయిన 30 నిమిషాల తర్వాత బోను నుంచి గుర్రం తప్పించుకుని అందులోనే తిరిగినట్లు స్థానిక మీడియా కథనాలు ప్రచురించింది. గుర్రం ఒక్కసారిగా బయటకు దూకడంతో సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు.

# గాజా ఆసుపత్రిని ముట్టడించిన ఇజ్రాయిల్ సైన్యం



ఇజ్రాయెల్ సైనికులు అల్-షిఫా ఆసుపత్రిని ముట్టడించారు, గాజాలో అతిపెద్ద ఆసుపత్రిని బుధవారం ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్) తన అధీనంలోకి తెచ్చుకుంది. వారం రోజులుగా ఈ ఆస్పత్రి సమీపంలో హమాస-ఐడీఎఫ్ మధ్య భీకర పోరు జరగ్గా క్రమంగా ఇజ్రాయెల్ సేనలు ఆస్పత్రి సమీపానికి చేరుకున్నాయి. బుధవారం తెల్లవారుజామున ఒక్కసారిగా ఆస్పత్రిలోకి చొచ్చుకుని వెళ్లాయి.

విశాలమైన వైద్య సముదాయం రహస్య సైనిక కమాండ్ సెంటర్‌గా రెట్టింపు అవుతుందని ఇజ్రాయెల్ చేసిన వాదనకు మద్దతుగా సాక్ష్యం కోసం దాని కారిడార్లు మరియు గదులను శోధించారు. రోజులో, వారు ఆయుధాల కోసం వేటాడారు, ఆసుపత్రిలో ఉన్న ఇజ్రాయెల్ అధికారులు, పాలస్తీనియన్ల ప్రకారం వారు లోపల కనుగొన్న వారిని విచారించారు. ఆసుపత్రిలో 36 మంది నవజాత శిశువులు సహా 2,300 మంది రోగులు, వైద్య సిబ్బంది, నిర్వాసితులు ఉన్నారు. వేర్వేరు బృందాలు రోగులు, నిర్వాసితుల సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని, వారిని విచారిస్తున్నాయి.

బుధవారం సాయంత్రానికి ఆస్పత్రి కింద ఉన్న టన్నెల్, బేస్‌మెంట్‌లోకి ఐడీఎఫ్ దళాలు ప్రవేశించాయి. గత నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులు జరిపినప్పుడు పట్టుకెళ్లిన తమ సైనికుల ఆయుధాలు, ఇతర సామగ్రి.. ఉగ్రవాదుల ఆయుధాల డంప్ అక్కడ లభించినట్లు ఐడీఎఫ్ ఓ ప్రకటనలో తెలిపింది. ఆస్పత్రిలోకి ప్రవేశించే సమయంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు హమాస్ ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు పేర్కొంది. అయితే.. హమాస్ బందీలుగా తీసుకెళ్లిన ఇజ్రాయెల్ పౌరుల జాడ మాత్రం ఆస్పత్రిలో ఎక్కడా లభించలేదంటూ ఇజ్రాయెల్ ఆర్మీ రేడియో వెల్లడించింది.

మరోవైపు ఈజిప్ట్ నుంచి రఫా సరిహద్దు మీదుగా వచ్చిన ఇంధనం ట్యాంక్ ఆస్పత్రిని చేరిందని, దీంతో జనరేటర్లను పునరుద్ధరించామని ఐరాస వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు ఆస్పత్రిలో తలదాచుకుంటున్న నిర్వాసితులను ఒక్కొక్కరిగా బయటకు పంపేందుకు ఎలక్ట్రానిక్ గేట్లను ఏర్పాటు చేశామని, వారిని దక్షిణానికి తరలిస్తామని ఐడీఎఫ్ చెప్పింది.

అమెరికా కూడా అల్-షిఫాలో హమాస్ సొరంగాలున్నట్లు తెలిపింది. కాగా, ఇజ్రాయెల్ అధీనంలో ఉన్న అల్-షిఫా ఆస్పత్రిలోని రోగులు, నెలలు నిండని శిశువులు, వైద్యుల గురించేనని గాజా ఆరోగ్య శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఆస్పత్రిపై ఇజ్రాయెల్ దాడి చేస్తుందని మంగళవారం సాయంత్రమే తమకు 'రెడ్ క్రెసెంట్' నుంచి సమాచారం అందిందని వివరించారు. గాజా పార్లమెంట్ భవనాన్ని ఐడీఎఫ్ దళాలు బుధవారం కూల్చివేసినట్లు 'అల్-హుర్రా' న్యూస్ చానల్ ఆ దృశ్యాలను ప్రసారం చేసింది. ఇంధనం నిండుకోవ డంతో టెలికాం సేవలను అందజేయ లేమంటూ సెల్‌ఫోన్ సంస్థలు పాల్టెల్, జవ్వాల్ బుధవారం తమ వినియోగ దారులకు సందేశాలను పంపించారు.

### గాజా ఆసుపత్రి ఘటనపై స్పందించిన నెతన్యాహు



ఇజ్రాయెల్ సైన్యం గాజాలోని అతి పెద్ద ఆసుపత్రి అల్ షిఫాను బుధవారం తెల్లవారు జామున స్వాధీనం చేసుకుంది. ఈ విషయమై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాట్లాడుతూ గాజాలో ఆక్రమించని ప్రదేశం లేదని అన్నారు. అన్ని చోట్ల సైన్యాన్ని పంపేందుకు ప్రయత్నిస్తామని నెతన్యాహు చెప్పారు. ఇక్కడికి వెళ్లవద్దని ఎక్కడికి చెబుతారు. ఇంతకుముందు, అక్టోబర్ 7న హమాస్ దాడి తరువాత, ఇజ్రా యెల్ ప్రధాని ఇప్పుడు హమాస్‌కు దాచడానికి స్థలం ఉండదని అన్నారు. ఈ ప్రకటన తరువాత, ఇజ్రాయెల్ సైన్యం పాలస్తీనా పౌరులు భారీ నష్టాలను చవిచూసిన ప్రతి ప్రదేశంలో చర్య తీసుకుంది. అల్ షిఫాపై ఆపరేషన్ సమయంలో, పాలస్తీనా పౌరులతో పాటు 2300 మంది రోగులు, సిబ్బంది అక్కడ ఉన్నారని అన్నారు.

# చైనా బొగ్గు గనుల సంస్థలో భారీ అగ్నిప్రమాదం

**26 మంది మృతి**



చైనా బొగ్గు గనుల సంస్థలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 26 మంది మృతి చెందగా 51 మంది తీవ్రంగా గాయపడ్డారు. చైనాలోని షాంగ్జీ ప్రావిన్స్‌లోని యొంగ్జు కోల్ ఇండస్ట్రీ కార్యాలయ భవనంలో ఆకస్మాత్తుగా పెద్ద అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రముఖ బొగ్గు ఉత్పత్తి కేంద్రం నడిబొడ్డున ఉన్న నాలుగు అంతస్తుల భవనంలో ఉదయం 6:50 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. రాష్ట్ర బ్రాడ్‌కాస్టర్ CCTV ద్వారా ప్రాథమిక నివేదికల ప్రకారం మొదట 11 మంది మృత్యువాత చెందారని ప్రకటించారు. అయితే తరువాత మరణాల సంఖ్య 26కి పెరిగిందని అధికారులు నివేదించారు. మరో 51 మంది గాయాల్లాతో ఆసుపత్రి తరలించారు. 63 మందిని ఖాళీ చేయించారు. అయితే ఈ ఘోర అగ్నిప్రమాదానికి గల కారణాలపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. రెస్క్యూ, అత్యవసర సేవలు ఘటనా స్థలంలో ఉన్నాయని జిల్లా అధికారులు పేర్కొన్నారు. 26 మంది మరణించినట్లు ధృవీకరించినట్లు రాష్ట్ర వార్తా సంస్థ జిన్హువా నివేదించింది. ఇప్పటి వరకు మొత్తం 63 మందిని ఖాళీ చేయించారు. వీరిలో 51 మందిని చికిత్స కోసం లులియాంగ్ ఫస్ట్ పీపుల్స్ హాస్పిటల్‌కి పంపబడ్డారు. అయితే చనిపోయిన 25 మంది ఆ గణాంకాలలో ఉన్నారా అనేది అస్పష్టంగా ఉంది.



జిన్‌పింగ్: అమెరికా పర్యటనలో ఉన్న చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, ఇలాంటి సంఘటనలు జరగకుండా మరిన్ని భద్రతా చర్యలు ఉండేలా చూడాలని అధికారులను కోరినట్లు ప్రభుత్వ రంగ వార్తా సంస్థ నివేదించింది.